హాయిలే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 219 పేజీలు: 12 వెల: 6.50

అమెరికాకు మిత్రుడైనా భారత్‌కు శత్రువే: ఖర్గే

నేపాల్‌లో తీవ్ర హింస.. 20 మంది మృతి

9

# సమృద్ధిగా యూరియా

## రాష్ట్రంలో 80 వేల మె.ట నిల్వలు

**కేంద్రమంత్రి జెపి నడ్డాతో ఫోన్‌లో మాట్లాడిన సిఎం చంద్రబాబు**

**కాకినాడ పోర్టుకు వచ్చిన నౌకలో ఏడు ర్యాక్‌లు కేటాయింపు**

రబీ సీజన్‌కు సైతం ప్లాన్ చేయాలన్న ముఖ్యమంత్రి

తురకపాలెం ఆరోగ్యపరిస్థితిపై కూడా సిఎం సమీక్ష



సోమవారం ఎరువుల సరఫరాపై అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లోనూ ఎరువులు సమృద్ధిగా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. పంపిణీలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని అధికారులకు సీఎం సూచనలు జారీ చేశారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులు, కాఫీ పంటలకు సోకిన తెగులు తదితర అంశాలపై సుదీర్ఘంగా మూడు గంటలపాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు ఎక్కడా యూరియా సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. మరో పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని అన్నారు. ఆర్టీజీఎస్ నుంచి అధికారులతో సమీక్ష నిర్వహిస్తూనే రాష్ట్రానికి మరింత ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఇవాళ కాకినాడ తీరానికి చేరుకున్న నౌకలోని 7ర్యాక్‌ల యూరియాను ఏపీకి కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి తక్షణమే రాష్ట్రానికి ఆ యూరియాను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రానికి అదనంగా మరో 50 వేల మెట్రిక్ టన్నుల కేటాయించినట్లైంది. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటి నుంచే యూరియా సరఫరా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు ఎరువుల పంపిణీకి సంబంధించి భరోసా ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులు, కౌలు రైతులు ఎరువులు దొరకవనే ఆందోళనతో ఒకేసారి కొనుగోలు చేయకుండా.. నిల్వచేసి పెట్టుకోకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. అలాగే అనవసరపు కొనుగోళ్లపైనా దృష్టి పెట్టాలని సీఎం పేర్కొన్నారు. నిత్యావసర సరకుల జాబితాలో ఉన్న ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా నియంత్రించాలని సీఎం స్పష్టం చేశారు. కొందరు కావాలనే రాజకీయ దురుద్దేశాలతో చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని >>2



# గెలుపెవరిది?

## ఉపరాష్ట్రపతి ఎన్నిక నేడే

ఎన్డీయే అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్

ఇండియా కూటమి నుంచి జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి

**ఉదయం 10 గంటలకు పోలింగ్.. సా.6 గంటలకు ఫలితం**

**తొలి ఓటు వేయనున్న ప్రధాని మోడీ.. బిఆర్ఎస్, బిజెడీ ఎన్నికకు దూరం**

ఓటింగ్ ఏజెంట్లుగా రామ్మోహన్, రిజిజు, షిండే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 8:** బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓటింగ్ ఏజెంట్లను నియమించింది. వీరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు >>2

| బలాబలాలు | |
|---|---|
| మొత్తం ఎంపిలు | 781 |
| లోక్‌సభలో | 542 |
| రాజ్యసభలో | 239 |
| మెజార్టీ మార్కు | 391 |
| ఎన్డీయే బలం | 422 |
| ఇండియా కూటమి | 311 |
| ఇతరులు | 45 |

మూడోసారి టిటిడి కొత్త ఇఒగా

# అనిల్‌కుమార్

రెండురోజుల్లో బాధ్యతలు



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐఎఎస్ అధికారి ,ప్రిన్సిపల్ కార్యదర్శి హోదాలో అనిల్ కుమార్‌సింఘాల్ ముచ్చటగా మూడోసారి తిరుమల తిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఇఒ)గా నియమితులయ్యారు. ఆయన పరిపాలనలో ఎంతో అనుభవం కలిగిన అధికారిగా..పైకి తోటి అధికారులను, ఉద్యోగులను నవ్వుతూ పలకరించినా ముక్కుసూటి తనంతో వ్యవహరించడంలో >>2



# పలువురు ఐఎఎస్‌ల బదలీ

**జిఏడి ముఖ్య కార్యదర్శిగా శ్యామలరావు**

రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఆ మేరకు టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలోనూ అనిల్ టిటిడి ఈవోగా పనిచేశారు. ప్రస్తుత ఈవో శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును వైద్య,ఆరోగ్యశాఖ నుంచి బదిలీ చేసారు, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బదిలీ అయ్యారు. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బదిలీలపై ఎపి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ ప్రక్రియను స్వయంగా సిఎం చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం >>2

# ఉల్లి రైతులను ఆదుకోండి

మద్దతు ధర కల్పించాలి

**అన్నదాతలను ఓదార్చిన కాంగ్రెస్ చీఫ్ షర్మిల**



సోమవారం కర్నూలు మార్కెట్ యార్డులో రైతులతో షర్మిల

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 8. ప్రభాతవార్త:** ఉల్లి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల డిసిసి అధ్యక్షులు, కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎ ఐ సి సి మెంబర్ జే లక్ష్మీ నరసింహ యాదవ్ మరియు కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష గారి ఆధ్వర్యంలో ఉల్లి రైతుల పరామర్శ కార్యక్రమంలో షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతుల కష్టాలు తెలుసుకునేందుకు కర్నూల్ మార్కెట్ యార్డుకు రావడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి తెలియజేశారు. ఉల్లి రైతులు పండించిన ధరకు అమ్ముతున్న ధరకు పొంతనలేదని ఉల్లి రైతులు కన్నీరు పెట్టుకునే స్థితిలో ఉన్నారని ఉల్లి పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారని ఇబ్బందులు పడుతున్నారని వారిని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని ఉల్లి పండించడానికి ఎకరానికి ఎనభై వేల నుండి లక్ష ఇరవై వేల వరకు పెట్టుబడీ అవుతుందని రైతులు చెబుతున్నారని కానీ క్వింటాలుకు 600 రూపాయల కంటే రావడం లేదని గత సంవత్సరం క్వింటాలకు 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు ఉల్లి అమ్ముడుపోయిందని ఈసారి డిమాండ్ లేక ఉల్లి కొనడం కూడా కరువైందని దళారులు మంచి గ్రేడ్ అయితే కేవలం 600కు కొంటున్నారని రెండో రకం అయితే రెండు వందలు మూడు వందలు కొంటున్నారని పండించిన పంటలో పెట్టుబడులు కనీసం సగం కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారని మొన్న ఇద్దరు రైతులు ఆత్మహత్య యత్నం చేసుకోబోతే వైసీపీ కార్యకర్తలు అంటూ ముద్రవేసి వారిపై కేసులు పెట్టారని రైతులకు, పండించిన పంటలకు కూడా పార్టీలు ఉంటాయా అని ఇప్పుడే అర్థమైందని షర్మిలమ్మ గారు ప్రశ్నించారు.

ఏ ఒక్క రైతుకు 1200 మద్దతు ధర ఇవ్వలేదని ఉల్లి రైతులపై దృష్టి పెట్టి డిఫరెంట్ అమోంటు వేయాలని, ఉల్లికి కనీస మద్దతు ధర 2400 రూపాయలు కల్పించాలని షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ఖాతాలో క్వింటాలుకు 1200 రైతుల ఖాతాలలో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షర్మిలా రెడ్డి గారు తెలియజేశారు. ముందుగా పిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి గారు నేరుగా కర్నూలు మార్కెట్ యార్డ్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చి ఉల్లి రైతులు ఉల్లి రైతుల వద్దకు వెళ్లి ముఖాముఖిగా వారితో మాట్లాడి కుటుంబ ప్రభుత్వంతో మాట్లాడి మీకు తప్పకుండా మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేస్తామని రైతులకు భరోసా కల్పించారు.




అమెరికా వీసా షాక్

ఇక అపాయింట్‌మెంట్

# స్వదేశంలోనే

**పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా హెచ్‌వన్‌బి వీసా రద్దు**

**వర్సిటీల నుంచి వారిని స్వదేశాలకు పంపించేసే యోచన.. భారత్ విద్యార్థులు బెంబేలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** అమెరికా వీసాల కోసం ఎదురు చూస్తున్న ఇండియన్లకు ట్రంప్ యంత్రాంగం మరో షాక్ ఇచ్చింది. వీసాలపై అమెరికా కొత్త రూల్ తెచ్చింది. ఇక నుంచి ఎవరైనా సరే నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా ఇంటర్వ్యూకి తమ సొంత దేశం లేదా చట్టబద్ధంగా నివాసం ఉంటున్న దేశంలోనే అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈనిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా >>2

సృష్టి అక్రమాల కేసు:

మరో ముగ్గురు ప్రభుత్వ

# డాక్టర్ల సస్పెన్షన్

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా నడుస్తూ సంతాన సాఫల్య సేవల్లో అక్రమాలకు సంబందించిన సృష్టికేసులో ప్రభుత్వ వైద్య కళాశాలలు / బోధనాసుపత్రులకు చెందిన ముగ్గురు వైద్యులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంలో ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం లో ఏనస్థిషియా విభాగాధిపతి డా. వాసుపల్లి రవి, గైనకాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి. ఉషాదేవి మరియు శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో పిడియాట్రిక్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. విద్యుల్లతలపై గత నెలలో ఆరోపణలు వచ్చాయి. వీరు ముగ్గురిపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సరోగమి చట్టం మరియు జువినైల్ జస్టిస్ చట్టం లోని పలు సెక్షన్ల క్రింద వీరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు గత నెల 28న హైదరాబాద్ పోలీసులు అధికారికంగా తెలిపారు. ఈ నేపథ్యంలో... ఈ ముగ్గురు వైద్యులపై నమోదైన ఆరోపణల తీవ్రత దృష్ట్యా వారిని పోలీసులు అరెస్ట్ చేసిన తేది నుంచి సస్పెండ్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశాలిచ్చారు. వీరిని విధుల్లో కొనసాగిస్తే వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సన్నగిల్లుతుందని, కేసుల విచారణకు ఆటంకం కలిగించే అవకాశమున్నందున వారిని సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ ముగ్గురు వైద్యులు సృష్టి అక్రమాల కేసులో అరెస్ట్ అయినట్లు గత నెల 9న వార్తలొచ్చాయని, వారిపై చర్యలు తీసుకొనటానికి ఆలస్యం ఎందుకయిందని మంత్రి వాకబు చేశారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రొఫెసర్

ప్రొఫెసర్‌పై కత్తులతో

# విద్యార్థి దాడి

నూజివీడు ట్రిపుల్ ఐటిలో దారుణం

**నూజివీడు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** నూజివీడు ట్రిపుల్ ఐటీ లో ప్రొఫెసర్ పై విద్యార్థి 2 కత్తులతో దాడి చేసిన సంఘటన సోమవారం విస్మయం కలిగించింది. త్రిబుల్ ఐటీ లో ఈ విద్యా సంవత్సరంలో విజయనగరం జిల్లా వడ్డీ పేట గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు వినయ్ పురుషోత్తం ఎంటెక్ సివిల్ ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి (అటెండెన్స్) హాజరు శాతం తక్కువగా ఉండటంతో గోపాలరాజు అనే ప్రొఫెసర్ పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. >>2

# రేపు 'అనంత'లో 'సూపర్ సిక్స్'

**విజయోత్సవాలకు భారీ ఏర్పాట్లు**

**సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ రాక**

**దారులకు ఇరువైపులా పోటాపోటీగా ఫ్లెక్సీలు**




సోమవారం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, అధికారులు

**అనంతపురం, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో):** జిల్లా కేంద్రమైన అనంతపురంలో రాష్ట్రస్థాయిలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం నుంచి 3.5 లక్షల మందితో భారీ ఎత్తున నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణకు కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలను మంత్రులు అప్పగించారు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ వాహనాలు నిలపాలి, జనాన్ని ఎక్కడ తీసుకురావాలి అన్నది కూడా పక్కా ప్లాన్ తో ఎమ్మెల్యేలకు మంత్రులు, ఇతర పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యులు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ తో పాటు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి, నారాయణ , సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు,తదితరులు అనంతపురంలోని తిష్ట వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు తోడు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని ముందుకెళ్తున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితర జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు , ఇతర నాయకులు మంత్రులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్ తదితర వివిధ విభాగాల జిల్లా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ ఎగువ భాగంలో అయ్యప్ప గుడి సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు భారీ ఎత్తున రేయి పగళ్ళు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు పలువురు అధికారులు కూడా అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున స్టేజ్ నిర్మాణం తోపాటు జనం కోసం బారికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వివిధ జిల్లాల నుంచి పోలీసు అధికారులు కూడా చేరుకున్నారు. మంగళవారం నాటికి రక్షణ వలయంలోకి సభా ప్రాంగణం చేరుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో అనంతపురం నగరంలో ప్రధాన రహదారులు అటు ఇటు ఫ్లెక్సీలు నిండిపోయాయి. టిడిపి, జనసేన నేతలు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తదితర నాయకులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు కట్టారు. సభ కు అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 5లక్షల మంది జనం తరలించే విధంగా ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా గ్రామస్థాయి నుంచి బూతులు వారిగా వాహనాల ఏర్పాట్లు భోజన వసతి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ఈస్ట్ ఇండియా కంపెనీలో

# మళ్లీ మంటలు

రంగంలోకి నౌకాదళ సిబ్బంది



**గాజువాక,సెప్టెంబర్ 8,ప్రభాత వార్త:** ఈస్టిండియా పెట్రోలియం కంపెనీ లో ఆదివారం మధ్యాహ్నం పిడుగుపడి మంటలు ఏర్పడిన ట్యాంకర్ పై భాగంలో తాజాగా మరోసారి మంటలు చెలరేగాయి. ఇథనాల్ ట్యాంకర్ పైభాగంలో పెద్ద ఎత్తున మంటలు అలముకున్నాయి. పక్కనే ఉన్న ట్యాంక్లకు మంటలు అంటుకునే అవకాశం ఉన్న తరుణంలో పోర్ట్ అధికారులు ఇండియన్ నేవీ సహకారం కోరారు. నేవీ హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం భారీవర్షం కురవగా 7,500 టన్నుల సామర్థం గల పెట్రోల్ ట్యాంక్పై పిడుగు పడింది. దీంతో పైకప్పు పడిపోయి మంటలు చెలరేగాయి. అధికారులు 10 అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. తాజాగా మరోసారి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. దింతో హెలికాప్టర్ సహాయంతో. మంటలను అదుపు చేసే హోమ్ కేమికల్ పౌడర్ ను బస్తాలతో జల్లుతున్నారు. ప్రజలు ఎవరు బయపడవలసిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.



గుజరాత్‌లోని ఖేడాలో సోమవారం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన రసిక్‌పురా గ్రామం

## పవన్ కల్యాణ్ పై విచారణ వాయిదా

**విజయవాడ, సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దాఖలైన పిటీషన్పై విచారణ ఈ నెల 15కు వాయిదా పడింది. డీసీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ షూటింగ్లో పాల్గొనడంపై మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.హరిహరవీర మల్లుఖి సినిమా ప్రమోషన్లో ప్రభుత్వ నిధులు, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని పిటిషన్లో పేర్కొన్నారు. దీనిపై ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం విచారణ వాయిదా వేసింది. పవన్ కల్యాణ్ తన చిత్రం విడుదల సందర్భంగా రాష్ట్రంలో ప్రాంతాల వారిగా. ఫ్రీ,పోస్టు రిలీజ్ ఈవెంట్లు నిర్వహించారు.ఆయన సినిమా టిక్కెట్లు ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.వీటిని మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ తన పిటిషన్‌లో తప్పుపట్టారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్ల హాల్టింగ్‌లు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న హాల్టింగులు/స్టాపింగ్‌లను ప్రయాణికుల సౌకర్యార్థం కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాల మధ్య తిరిగే 55రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయోగాత్మకంగా అనేక రైల్వే స్టేషన్లలో హాల్టింగులు/ స్టాపింగ్‌లను కల్పించింది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచకొని వీటిని తదుపరి ఆదేశాలు జారీ చేసేందుకు యథాతథంగా కొనసాగించాలని ఈ మేరకు నిర్ణయించినట్లు రైల్వే వర్గాల సమాచారం.

## పలువురు ఐఏఎస్‌ల బదలీ

>> సీఎస్, డీజీపీ, సీఎంవో అధికారు లతో సుదీర్ఘంగా చర్చించిన ఆయన.. ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలపై సమీక్ష నిర్వహించారు. రైట్ పర్సన్, రైట్ ప్లేస్ అనే కాన్సెప్ట్‌తోనే ఈ బదిలీలు జరగనున్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. జేసీల నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీల వరకు ఈ మార్పులు జరిపే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అంతేకాక, ఎస్పీల నుంచి డీఐజీ, ఐజీ వరకు కీలక పోస్టుల్లో కొత్త అధికారులను తీసుకుంటున్నట్లు సమా చారం. అయితే.. సోమవారం పలువురు ముఖ్య కార్యదర్శుల బదిలీ లపై ఉత్తర్వులు వెలువడ్డాయి. సమూల మార్పుల ద్వారా పాలనలో వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నట్లు తెలు స్తుంది. గత 15 నెలల కాలంలో అధికారుల పనితీరుపై క్లారిటీ రావడంతో ఈసారి బదిలీలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. కాగా, బాగా పనిచేసిన అధికారులను ప్రోత్సహించేలా, ఆశించిన స్థాయిలో పనితీరు కనబరచనివారిని మార్చేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అవకాశంఉంది. తన ఆలోచనలకు, పాలనా వేగానికి అనుగు ణంగా అధికారుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.ఇక బదిలీల క్రమంలో రెవెన్యూ,ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్‌కుమార్ మీనా, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ, పర్యావరణ కార్యదర్శిగా కాంతి లాల్ దండేను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి గా అనంతరామ్,కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరబ్ గౌర్, ఆంధ్రప్రదేశ్‌భవన్ రెసిడెంట్ కమీషనర్‌గా ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలు, కార్మిక శాఖ కమీషనర్ శేషగిరిబాబు, రెవెన్యూ(ఎండోమెంట్) కార్య దర్శిగా హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.

## ప్రొఫెసర్‌పై కత్తులతో విద్యార్థి దాడి

>>సదరు విద్యార్థి పరీక్ష రాసేందుకు అనుమతించాలని పట్టు బట్టటంతో ప్రొఫెసర్ గోపాలరాజు హెచ్వోడి అనుమతి తీసుకోవాలని , హెచ్వోడి ఒప్పుకుంటే తాము అనుమతిస్తామని ఆయన విద్యార్థికి సూచించారు. హెచ్ ఓ డి దగ్గరకు వెళ్లి మరలా తరగతి గదికి వచ్చిన విద్యార్థి తమను పరీక్ష రాసేందుకు హెచ్వోడి ఒప్పుకున్నారని విద్యార్థి చెప్పాడు. ప్రొఫెసర్ హెచ్‌ఒడి కి ఫోన్ చేసి సమాచారం తెలుసుకు న్నారు. సదరు విద్యార్థిని పరీక్షకు అనుమతించమని తాము చెప్పలేదని ఆయనకు వివరించారు. దీంతో ప్రొఫెసర్ గోపాలరాజు పరీక్ష రాసేం దుకు ఎటు వంటి పరిస్థితిలో అనుమతించేది లేదని మరోసారి గట్టిగా చెప్పారు. ఆ విద్యార్థి ఒక పథకం ప్రకారం ముందుగా తెచ్చుకున్న రెండు కత్తులను తీసి ప్రొఫెసర్ గోపాలరాజును విచక్షణ రహితంగా పొడిచేందుకు ప్రయత్నించాడు. తరగతి గదిలో ఉన్న సహ విద్యార్థులు చుట్టుపక్కల ఉన్న ప్రొఫెసర్లు అందరూ రావడంతో అప్పటికే మెడ , భుజాల, చేతి పై పొడిచిన విద్యార్థి భయంతో హాస్టల్ గదిలోనికి పారిపోయాడు. అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది , సహ విద్యార్థులు అతను పారిపోకుండా పట్టుకున్నారు. ట్రిబుల్ ఐటీ లోనే అవుట్ పోలీస్ స్టేషన్ ఉండటంతో పోలీస్ సిబ్బంది వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన స్వల్పంగా గాయపడిన ప్రొఫెసర్ గోపాల్ రాజును నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రొఫెసర్ కు ప్రాణాపాయ పరిస్థితి ఏమిలేదని గాయాలైనట్లు వైద్యులు పేర్కొన్నారు.

## అపాయింట్‌మెంట్ స్వదేశంలోనే

>> ప్రభుత్వం తేల్చి చెప్పేసింది. సాధారణంగా వ్యాపారం, పర్యటకం కోసం బీ1, బీ2 వీసాలకు చాలామంది దరఖాస్తు చేసుకుంటారు.తాజా నిబంధన కారణంగా భారతీయులైన వ్యాపారులు, పర్యటకులకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. వీళ్ల బీ1 వ్యాపార, బీ2టూరిస్ట్ వీసాలను స్వల్ప వ్యవధిలో పొందడం సాధ్యం కాకపోవచ్చు. గతంలో ఈ వీసా అపాయింట్‌మెంట్లను విదేశాల్లో బుక్ చేసుకొనే అవకాశం ఉండేది. ఇప్పుడు అది వీలుపడదు. కోవిడ్19 సమయంలో వ్యాపార, పర్యాటక వీసాల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడింది.. తాజా నిబంధనలతో మళ్లీ అలాంటి పరిస్థితే తలెత్తవచ్చు. నాన్ ఇమిగ్రెంట్ వీసాలను వ్యాపార, పర్యాటక, విద్య, తాత్కాలిక ఉద్యోగాలు, అమెరికా (యుఎస్ఎ) పౌరులతో వివాహం వంటి వాటికి సాధారణంగా ఇస్తుంటారు. సరికొత్త నిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా (యుఎస్ఎ) విదేశాంగశాఖ శనివారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు వారి స్వదేశాల్లో వీసా అపాయింట్‌మెంట్లను షెడ్యూల్ చేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం భారత్‌లో హైదరాబాద్, ముంబయిల్లోని అమెరికా కాన్సులేట్స్‌లో బీ 1, బీ 2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది. ఢిల్లీలో అయితే నాలుగు నెలలు, కోల్‌కతాలో ఐదు నెలలు, చెన్నైలో 9 నెలల సమయం తీసుకొంటోంది. సాధారణంగా భారతీయులు ఈ వీసాల ఇంటర్వ్యూల కోసం జర్మనీ, సింగపూర్, బ్యాంకాక్‌కు వెళుతుంటారని ట్రావెల్ ఏజెన్సీలు చెబుతున్నాయి. రెండేళ్ల కిందట ఫ్రాంక్‌ఫర్ట్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయుల కోసం ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు కూడా నిర్వహించే ఏర్పాట్లు చేసింది.

## టిటిడి కొత్త ఇఒగా అనిల్‌కుమార్

>> ఆయనకు ఆయనేసాటి అనే నానుడి ఉంది. గతంలోనూ తెలుగుదేశం ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో 2017 మే 6వతేదీ నుండి 2020 అక్టోబర్ 4వరకు టిటిడిలో పూర్తిస్థాయి ఇఒగా కొనసాగారు. అంతేగాక ఆయన హయాంలోనే టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ పుట్టాసుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో టిటిడి ఆలయాల్లో పనిచేసే అర్చకుల పదవీవిరమణ వయస్సును అమలుచేయడంలో సవాళ్ళు ఎదురైనా, ప్రతిఘటనలు వచ్చినా చట్టం అమలుచేసి అర్చకులను ఇంటికి సాగనంపిన సంచలన నిర్ణయం సింఘాల్‌దే. ఇప్పుడు మళ్ళీ ఆయన టిటిడి ఇఒగా అన్యమత ఉద్యోగులను 300మంది వరకు గుర్తించిన వారిని విఆర్ఎస్‌పై బయటకు పంపడం ఆ తరువాత ఇతర ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం వంటి కీలక నిర్ణయం అమలుచేసే దిశగా కఠినంగా వ్యవహరించేలా సర్కార్,టిటిడి బోర్డు పూర్తిస్వేచ్ఛ ఇవ్వనుంది. అంతేగాక టిటిడిలో ముఖ్యంగా తిరుమలలో వివిధ విభాగాల్లో ఆలయంలో ఉద్యోగులు విధులు నిర్వహించే సమయంలో నేమ్‌బ్యాడ్జి దరించాలనే ఆదేశాలు అమలుచేసేదిశగా ఉత్తర్వులు రానున్నాయి. వీటన్నిటినీ సమర్ధవంతంగా, నిక్కచ్చిగా అమలుచేసే అదికారిగా సింఘాల్‌కు పేరుంది. గతంలోనే ఇఒగా సింఘాల్ సమర్ధవంతంగా అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారి భక్తులకు సేవలందించడంలో సఫలీకృతులయ్యారు. టిటిడి ఇఒ పోస్టునుండి బదిలీ అయిన సింఘాల్ విజయవాడలో రాష్ట్రవైద్య ఆరోగ్యకుటుంబసంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా, గవర్నర్ కార్యదర్శిగా, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. 2023లో డిసెంబర్ 22నుండి జనవరి 2వతేదీ వరకు 12రోజులు పాటు ఇన్‌ఛార్జి ఇఒగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇవన్నీ సింఘాల్‌కు కలసి రావడంతో ప్రస్తుత పరిస్థితుల్లో టిటిడి ఇఒగా ఎంతో అనుభవం ఉన్న,పరిపాలన దక్షత కలిగిన అనిల్‌కుమార్‌సింఘాల్‌ను చంద్రబాబు నాయుడు రెండవసారి పూర్తిస్థాయి ఇఒగా నియమించడం వెనుక కీలక సంస్కరణలు చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. సోమవారం జరిగిన 11మంది ఐఎఎస్‌ల బదిలీల్లో వెయిటింగ్‌లో ఉన్న సింఘాల్‌కు టిటిడి ఇఒగా బ్రహ్మోత్సవాల వేళ దేవునిసేవకు పునరంకితం కావడం పూర్వజన్మసుకృతమే.

### వారం - వర్జ్యం

09-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
విదియ సా.6.28
ఉత్తరభాద్ర సా.6.06
వర్జ్యం : తె.5.06-5.32
దు.ఉ.8.24-9.13, 2)రా.11.12-12.01
శుభసమయం:ఉ.11.00-11.30
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** కాలానుగుణంగా ప్రవర్తించడమే విజయానికి మార్గమని గుర్తించండి.

**వృషభం:** వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్య విషయంలో మెలుకువ పాటించండి.

**మిథునం:** కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కర్కాటకం :** కొన్ని అవకాశాలు లభిస్తాయి. పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:**దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**కన్య :** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం

**తుల :** బంధువులతో వ్యక్తిగత విషయాలపై సంప్రదిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:**ఓర్పునేర్పుతో ముందుకు సాగుతారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** అధికార హోదా కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:**ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. స్థిరాస్తి వివాదాల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సమృద్ధిగా యూరియా

>>సూచించారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జరుగుతున్న ఈ తరహా ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. అధిక మోతాదులో ఎరువుల వినియోగంపై రైతులను చైతన్య పరిచేలా కార్యక్రమాలను, ప్రచారాన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించిన రైతులకు ప్రోత్సాహకంగా సబ్సీడీని రైతుల ఖాతాల్లోకి జమ చేసే పథకంపైనా దృష్టి పెట్టి విస్తృత ప్రచారం చేయాలన్నారు.

**ఉల్లి కొనుగోళ్లు నిల్వలపై దృష్టి పెట్టండి**

కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్ల మద్దతు ధరపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఉల్లి క్వింటాలుకు రూ.1200 ధర తగ్గకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరైనా ఆ ధరకంటే తక్కువకు అమ్ముకుంటే ఆ మేరకు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఉల్లి పంట ఉత్పత్తి అంచనాల మేరకు నిల్వ చేసేందుకు గోదాములు, కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లతో పాటు మార్కెట్ కు కూడా తరలించాలని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో పురుగు మందు డబ్బాతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ ఘటనలో డ్రామా ఆడిన వారిపై విచారణ చేస్తున్నామని అధికారులు తెలిపారు. పంటను కనీస మార్కెట్ తేకుండానే పురుగుమందు తాగినట్టుగా డ్రామా చేసిన వ్యవహారంపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు అరకులో కాఫీ పంటకు సోకిన కాయతొలుచు పురుగు తెగులుపైనా తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే తెగులు సోకిన 60 ఎకరాల్లో పంట తొలగించామని మరో 20 ఎకరాల్లో తొలగింపు ప్రక్రియ జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అలాగే తురకపాలెం గ్రామంలో తలెత్తిన ఆరోగ్య పరిస్థితిపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వ్యాధికి మూలం ఎక్కడుందన్న అంశాన్ని గుర్తించాలని ఆదేశించారు. దీన్ని కేస్ స్టడీగా తీసుకుని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**పౌర సేవల్లో సంతృప్త స్థాయికే ప్రాధాన్యత**

ప్రభుత్వ విభాగాలు అందించే వివిధ పౌరసేవల్లో సంతృప్త స్థాయిపై ఇక ప్రతీవారం సమీక్షిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్, ఆర్టీసీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఇలా వేర్వేరు శాఖల్లో అందిస్తున్న సేవలపై ఇంకా సంతృప్త స్థాయి పెరగాలని సీఎం పేర్కొన్నారు. ప్రజల నుంచి వ్యక్తం అయ్యే అభిప్రాయాలను డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు. కొన్ని చోట్ల రాజకీయ కారణాల వల్ల కూడా ప్రజల సంతృప్త స్థాయిపై ప్రభావం చూపుతోందని సీఎం అన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ప్రజలకు అందించే పౌరసేవల్ని మరింతగా మెరుగుపర్చుకోవాలని సూచించారు. అలాగే కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు ఏమేరకు రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగేందుకు ఉపకరిస్తున్నాయన్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ నుంచి నిర్వహించిన సమీక్షకు సీఎస్ కే.విజయానంద్ సహా వ్యవసాయ శాఖ, వైద్యారోగ్యశాఖ, మార్కెటింగ్, ఐటీ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**యూరియా సరఫరాపై అధికారులతో టెలికాన్ఫరెన్సు**

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి యూరియా సరఫరా, లభ్యతపై రైతులకు నమ్మకాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో మరోమారు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రంలో యూరియా లభ్యత సమృద్ధిగానే ఉందని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగిస్తే భూసారం కూడా దెబ్బతింటుందన్న అంశాన్ని రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కొందరు రైతులు రబీ కోసం కూడా ఇప్పుడే కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రబీ పంట కోసం ముందస్తుగానే ఎరువులను సిద్ధం చేస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు. కొందరు రాజకీయ ముసుగులో క్రిమినల్స్ తరహాలో ఆలోచిస్తూ ఎరువులు లభ్యత ఉండదన్న అభద్రతా భావాన్ని కల్పిస్తున్నారని దీన్ని నియంత్రించాలన్నారు.

ఎక్కడా రైతుల్లో ఆందోళన లేకుండా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. సీజన్ లో సాగునీరు ముందుగానే ఇవ్వటం వల్ల పంటల సాగుకూడా ఎక్కువ చేశారని.. వాణిజ్య పంటలైన ఉల్లి, మామిడి, మ్యాంగో, టమాటో, చీని కాయల ఉత్పత్తి ఎక్కువ వచ్చే అవకాశం ఉందని .. దీనికి స్వల్ప, మధ్య, ధీర్ఘ కాలిక ప్రణాళికలు ఉండాలని సూచించారు. మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా సహా విష జ్వరాలు సోకకుండా చర్యలు చేపట్టాలని సీఎం జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేశారు. ఆర్టీజీఎస్ సమీక్షతో పాటు టెలికాన్ఫరెన్సు ద్వారా దాదాపు 5 గంటల పాటు సీఎం యూరియా సహా వివిధ అంశాలపై సమీక్షించారు. టెలికాన్ఫరెన్సు ద్వారా నిర్వహించిన సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.



పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సోమవారం ప్రతిపక్ష పార్టీ ఎంపీల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా, ఎస్పీ అధినేత అఖిలేష్ , ఎన్‌సిపి (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తదితరులు

## మెట్రో ప్రాజెక్ట్ టెండర్ డెడ్‌లైన్ పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ ఎస్వీ రామకృష్ణారెడ్డి కీలక ప్రకటన చేశారు. విజయవాడ,విశాఖపట్నంలో చేపట్టబోయే మెట్రో రైలు ప్రాజెక్ట్ టెండర్లకు గడువు పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక విజయవాడ మెట్రో రైల్ టెండర్ల గడువు అక్టోబరు 14వ తేదీ వరకు పొడిగించగా, వైజాగ్ మెట్రోరైల్ టెండర్ల గడువు అక్టోబరు 7వ తేదీ వరకు పొడిగించబడింది అన్నారు. అయితే, టెండర్ల ప్రీ'బిడ్ మీటింగ్‌లో కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతులను పరిశీలించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.అయితే విశాఖపట్నంలో మెట్రోరైల్ ఫేజ్ 1 క్రింద 46.23 కి.మీ తొలి దశ నిర్మాణానికి టెండర్లు పిలవగా విజయవాడలో మెట్రో రైల్ ఫేజ్-1 కింద 38 కిలోమీటర్ల మేర నిర్మాణానికి కూడ టెండర్లు పిలిచినట్లు తెలుసో ్తంది. ఈ నిర్ణయంతో ప్రాజెక్ట్ వేగవంతమైన అభివృద్ధికి మేలు చేస్తుందని, గడువు పొడిగింపుల ద్వారా కాంట్రాక్టర్లకు సమయం సమకూర్చే అవకాశం లభిస్తుందని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎస్వీ రామకృష్ణారెడ్డి తెలిపారు. విజయవాడ, విశాఖపట్నంలలో మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ పనులను 3 సంత్సరాలలో పూర్తి చేయనున్నారు. మొదటి దశ మెట్రో రైల్ ప్రాజెక్టు పనులకు 2 నగరాల్లో కలిపి మొత్తం 21,616 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. మెట్రో రైల్ ప్రాజెక్టు తొలిదశ పనులకు అయ్యే వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 20 , కేంద్ర ప్రభుత్వం 20 నిధులు కేటాయించనుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విశాఖ నగరపాలక సంస్థ, సీఆర్డీఏ నుంచి సమకూర్చనుంచి. మిగిలిన 60 నిధులను అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణంగా తీసుకోనున్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న మెట్రో రైల్ ప్రాజెక్టులకంటే అధునాతనంగా, వినూత్న మోడళ్లలో విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టుల్లో రైలు పై భాగంలో ఎలక్ట్రిక్ లైన్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్ లో నిర్మించే ప్రాజెక్టుల్లో మాత్రం ఓవర్ హెడ్ లైన్లు లేకుండానే నిర్మిస్తున్నారు.

## విశాఖ అభివృద్ధికి రూ.553 కోట్లతో నూతన ప్రాజెక్ట్

### సిఎం చంద్రబాబు సమక్షంలో జివిఎంసి, ఐఎఫ్‌సి మధ్య కుదిరిన ఒప్పందం

**విజయవాడ, సెప్టెంబర్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (ఐసీది) నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ (బిజులీది) రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్‌సీజీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్-2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవిఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్ లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం - నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కావు, పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

# గెలుపెవరిది?

>> మరో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. మరి కొద్ది గంటల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజు జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు నెలకొంది. ఉభయసభల్లోని ఎంపీలు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని 64, 68 అధికరణలోని నిబంధనల కింద ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నోటిఫై చేసింది. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరగనుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక ముందే పలు పార్టీలు తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నాయి. తెలంగాణ నుంచి బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. తాజాగా మరో పార్టీ కూడా బిఆర్ఎస్ బాటలోనే తమ నిర్ణయాన్ని తెలిపింది. ఒడిశాలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిజూ జనతాదళ్ ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో తమ పార్టీ ఎంపిలు దూరంగా ఉంటారని తెలిపింది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాజ్యసభ ఎంపి సస్మిత్ పాత్రా వెల్లడించారు.పార్టీ ఎంపిలు, రాజకీయ వ్యవహారాల కమిటీలతో సంప్రదింపుల అనంతరం మాజీ సిఎం,బిజెడి అధినేత నవీన్ పట్నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రకటించారు.ఎన్డీఎ,ఇండియా కూటములకు తమ పార్టీ సమాన దూరం కొనసాగించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తమ దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి, 4.5 కోట్ల ప్రజల అభ్యున్నతి పైనే అని పాత్ర తెలిపారు. బిజెడికి రాజ్యసభలో ఏడుగురు ఎంపిలు ఉన్నారు.ఇప్పటికే ఈ ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్టు భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. రాష్ట్రంలో యూరియా కొరతపై తమ ఆందోళనను తెలియజేసేందుకు, రైతులకు మద్దతుగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలిపారు. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. రైతుల పక్షాన తమ గళాన్ని వినిపించేందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండూ రైతాంగాన్ని వేధిస్తున్నాయని ఆరోపించారు. యూరియా సమస్యపై తాము 20 రోజుల ముందే హెచ్చరించినా, రెండు ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రాలేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల తరఫున నిరసన తెలిపేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని వివరించారు. "మేము ఎన్డీఏకు గానీ,ఇండియా కూటమికి గానీ జవాబుదారీ కాదు. కేవలం తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీ" అని ఆయన అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల బహిష్కరణను ఒక వేదికగా ఉపయోగించుకుని, తెలంగాణ రైతుల బాధలను దేశం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. తమ పోరాటం కేవలం రైతుల సంక్షేమం కోసమేనని కేటీఆర్ తేల్చిచెప్పారు. బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కెఆర్ సురేశ్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఇద్దరు అభ్యర్థుల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, వారు తమ రంగాల్లో నిష్ణాతులని పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక అభ్యర్థి తమ రాష్ట్రానికి చెందినవారే అయినప్పటికీ, రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.పార్లమెంటు ఉభయ సభలకు చెందిన మొత్తం 781 మంది ఎంపీలు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో లోక్‌సభ నుంచి 542 మంది, రాజ్యసభ నుంచి 239 మంది సభ్యులు ఉన్నారు. అభ్యర్థి గెలుపొందాలంటే కనీసం 391 ఓట్లు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుత బలాబలాలను పరిశీలిస్తే, ఎన్డీఏ కూటమికి మొత్తం 425 మంది సభ్యుల మద్దతు ఉంది. 11మంది సభ్యులున్న వైసీపీ పార్టీ ఎన్‌డీఏకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించడంతో మెజార్టీ పెరిగింది. దీంతో వారి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు, ఇండియా కూటమికి 311 మంది సభ్యుల బలం ఉండగా, మరో 45 మంది ఇతరులు ఉన్నారు. తాను ఏ పార్టీకి చెందినవాడిని కాదని, పార్టీలకు అతీతంగా విజ్ఞతతో ఓటు వేయాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పటికే ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ జరిగి ఏమైనా సమీకరణాలు మారతాయా అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయినప్పటికీ, సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. పార్లమెంట్ భవనంలో రహస్య ఓటింగ్ విధానంలో జరిగే పోలింగ్‌లో ఉభయ సభల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశము కూడా ఉంటుంది. దీంతో అధికార ఎన్‌డీఏ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. శిరోమణి అకాలీదళ్, మిజోరం పీపుల్స్ మూమెంట్ లాంటి పార్టీలకు ఒక్కో సభ్యుడు మాత్రమే ఉన్నారు. విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు పది మంది ఎంపీలు ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించినప్పటికీ, ఎంపీ స్వాతి మాలివాల్‌కు ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో, ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎవరివైపు మొగ్గు చూపుతారనే విషయంపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ఎన్నిక ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఎన్‌డీఏ, ఇండియా కూటమిలు తమ ఎంపీలతో వేర్వేలు సమావేశాలు నిర్వహించాయి. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో తమ ఎంపీలతో భేటీ నిర్వహించి ఈ ఎన్నికలో ఓటు వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను సభ్యులకు ఇండియా కూటమి వివరించింది. సమావేశం అనంతరం వారికి మాక్ పోల్ నిర్వహించారు. తమ కూటమి బలంగా ఉందని ప్రతిపక్షాలు పూర్తిగా ఐక్యంగా ఉన్నాయని విపక్ష ఎంపీలు అన్నారు. మోజార్టీ మార్జిన్ తక్కువగా ఉందని, అందువల్ల తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పుడు ఓటింగ్ జరిగే అవకాశం లేకుండా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. వంద శాతం ఈ ఎన్నికల్లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేసిన ఆయన, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరూ దేశం పట్ల మాత్రమే ఆసక్తి చూపుతున్నారని వ్యాఖ్యానించారు.

9-9Pg3exHMNWJQEL GO_9-9Pg3exHMNWJQEL.qxd 9/8/2025 11:59 PM Page 1





# ఇఒ శ్యామలరావు బదిలీ

## సిఎం ఆదేశాలకనుగుణంగా 15 నెలలు సంస్కరణల పాలన
## అన్నదానం, లడ్డూల నాణ్యత పెంపుపై ప్రత్యేక ఫోకస్

**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఇఒ) జె.శ్యామలరావు బదిలీ అయ్యారు. సీనియర్ ఐఎఎస్ అధికారిగా ఉన్న అనుభవంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఏడాది జూన్ 16న రాష్ట్రఉన్నతవిద్యాశాఖ కార్యదర్శి స్థానం నుండి టిటిడి ఇఒగా శ్యామలరావును నియమించారు. గత ఏడాది టిటిడిలో ఉన్న అస్తవ్యస్థ పాలన, గాడితప్పిన అనేక పథకాలను చక్కబెట్టేందుకు శ్యామలరావుకు బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు ఆదేశాలకనుగుణంగా శ్యామలరావు గత 15నెలల పాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ముఖ్యంగా సామాన్యభక్తులు అన్నప్రసాదాలపై తీవ్ర అసంతృప్తి చెందేవారు. అంతేగాక రుచిగా శుచిగా లేవనే ఫిర్యాదులు అందాయి. ఏడుకొండల స్వామి లడ్డూప్రసాదాల నాణ్యత సరిగా లేదని, నెయ్యివాసన,రుచి లేకపోయిందని, కుంకుమపువ్వు, యాలకులు,నెయ్యిమిశ్రమం కూడా వాడటంలేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు భక్తుల నుండి వెల్లువెత్తాయి. అప్పట్లోనే గత ఐదేళ్ళ వైసిపి పాలనలో టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అప్పటి అధికారులు కల్తీ చేసిన నెయ్యిని వినియోగించి లడ్డూలు తయారుచేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సమగ్రంగా అటు పోటు కార్మికులను ఇటు వైష్ణవబ్రాహ్మణులతో సమన్వయంగా సమావేశం నిర్వహించి పలు అంశాలపై దర్యాప్తు చేపట్టారు. ఏకంగా కల్తీనెయ్యివాడారనే బాగోతంపై లోతుగా దర్యాప్తుచేయించి ఆధారాలను వెలికితీశారు. ఇంకా టిటిడిలో పలు సంస్కరణలు చేపట్టారు. టిటిడిలో అన్యమత ఉద్యోగులకు విఆర్ఎస్, ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ వ్యవహారం, ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జ్‌లు అమలువంటివి చైర్మన్ నాయుడుతో విభేదించారు. అయితే దురదృష్టవశాత్తు టిటిడి పాలనపై పూర్తిగా పట్టు సాధించలేకపోయిన శ్యామలరావు నేతృత్వంలో ఈ ఏడాది జనవరిలో వైకుంఠద్వారదర్శనాలకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో టోకెన్ల జారీ ఘటనలో అవగాహన లేక, క్రిందిస్థాయి అధికారుల అత్యుత్సాహంతో ప్రమాదం తప్పిదం జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లోనే ఈ ఘటనపై టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడుకు, ఇఒ శ్యామలరావుకు మధ్య సమన్వయం లేకపోయింది. అధికారుల తప్పిదం వల్లనే ఈ దారుణం జరిగిందని, తనకు మాటవరుసకైనా ఇఒ విషయాలు చెప్పలేదనేది సిఎం చంద్రబాబు తిరుపతి పర్యటనలో ఆయన ఎదుటే మాట మాట చేసుకున్నారు. దీన్ని అప్పట్లోనే సిఎం తీవ్రంగా తీసుకున్నా చేసేది ఏమీ లేక శ్యామలరావును కొనసాగించారు. అయితే టిటిడిలో తిరుమలలో ఇఒగా శ్యామలరావు అటు చైర్మన్‌తో విభేధిస్తున్నాడనేది ప్రధానమైన ఆరోపణ. ఈ నేపథ్యంలో తాజాగా 11మంది ఐఎఎస్‌ల బదిలీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు జిఎడిలో ప్రభుత్వ పొలిటికల్ ప్రిన్సిపల్ కార్యదర్శిగా నియమించారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ముందు ఇఒ బదిలీ మాత్రం సంచలనమే. సహజంగా రాష్ట్రప్రభుత్వ పరిపాలనలో ప్రధాన కార్యదర్శి హోదాకంటే ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో కార్యనిర్వహణాధికారి(ఇఒ)గా పనిచేసే భాగ్యం జీవితంలో అధికారికి అయినా మరచిపోలేని అనుభూతి. అలాంటిది ఏడుకొండలవెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఇఒ బదిలీ జరగడం మాత్రం ఆయన జీర్ణించుకోలేని పరిస్థితి. దేవునికి దగ్గరుండి సేవచేసుకునే భాగ్యం కలిగించుకోవడం నిజంగా అదృష్టమే. అలాంటిది సరిగ్గా ఉత్సవాలకు ముందే ఆయన బదిలీ అనివార్యమైంది. గత ఏడాది జూన్ 16న ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు తనదైనశైలిలో దేవుని చెంత ప్రతి భక్తుడిలో సంతోషం చూసేలా పనిచేస్తానని, సామాన్య భక్తుడికి ఇబ్బంది లేకుండా సౌకర్యాలుకల్పిస్తానని, సిఎం విజన్ 2047కు తగ్గట్లు తిరుమలలో పాలన చేస్తానని చెప్పిన శ్యామలరావు అందుకు అవసరమైన కీలక చర్యలు తీసుకోవడంలో ఆయన సాహసం చేయలేకపోయారనేది ఉద్యోగవర్గాల్లో గుప్పుమంటోంది.

## హాకీ జట్టుకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన 2025 ఆసియా కప్‌లో ఛాంపియన్ నిలిచిన భారత పురుషుల హాకీ జట్టుకు ఏపీ సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టు చేశారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ దక్షిణ కొరియాపై 4-1 తేడాతో విజయం సాధించి ఎనిమిది సంవత్సరాల తర్వాత భారత జట్టు టైటిల్‌ను తిరిగి పొందిందని పేర్కొన్నారు. ఈ విజయం భారత క్రీడలో గర్వం చదగ్గ మైలురాయి అని తెలిపారు. యువ ఆటగాళ్ల ధైర్యం, పట్టుదలను కొనియాడారు. మన ఆటగాళ్ళు భారతదేశ గొప్ప హాకీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం కొనసాగిస్తారని, ప్రపంచ వేదికపై మరిన్ని చిరస్మరణీయ ప్రదర్శనలను ఇవ్వాలని కోరారు. అదేవిధంగా భారత హాకీ జట్టు ఆసియా కప్2025లో చారిత్రక విజయం సాధించడం పట్ల జట్టు సభ్యులకు హృదయపూర్వక అభినందనలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో జట్టు సభ్యులు ముందుకు సాగాలని కోరారు. ఎనిమిదేళ్ల తర్వాత టైటిల్ సాధించి జాతిని గర్వపడేలా చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా హసీం బేగ్

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీం బేగ్‌ను నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ మైనార్టీగా ఉన్న ప్రతి ఒక్కరికీ విద్య,ఉపాధి, ఆర్థికంగా ఎదగడానికి సమాన అవకాశాలు అందించడమే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలను అమలు చేస్తోందని,వీటి ద్వారా మైనార్టీ ప్రజలు స్వయం ఉపాధి పొందేందుకు,వ్యాపారం ప్రారంభించేందుకు, విద్యాభివృద్ధికి,పర్యటనలకు సహాయం అందిస్తోందన్నారు. వ్యాపారం ప్రారంభించాల నుకునే మైనార్టీలకు బ్యాంకు లోన్‌పై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని,ఇది వారి స్వయం ఉపాధిని పెంచడంలో ఉపయోగపడుతుందన్నారు. విద్యలో



మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీం బేగ్

ముందడుగు వేయాలనుకునే విద్యార్థు లకు స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీఎంబర్స్‌మెంట్, కోచింగ్ సదుపాయాలను ఈపథకాల ద్వారా అందిస్తారన్నారు. పవిత్ర స్థలాలకు వెళ్ళే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, వారి ధార్మిక ప్రయాణానికి తోడ్పడుతుందని,ఇటీవల హజ్ యాత్రకు వెళ్ళిన వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించిందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణలు అందించి,ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, మైనార్టీలు చిన్న,సూక్ష్మ వ్యాపారాలను ప్రారంభించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తక్కువ వడ్డీకి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలందిస్తామన్నారు. మైనార్టీ సమాజానికి ప్రభుత్వంఅందిస్తున్న సహాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో,వ్యాపారంలో ముందడుగు వేసి సమాజ అభివృద్ధికి తోడ్పడదామని పిలుపునిచ్చారు. తనను డైరెక్టర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర,కొనకళ్ళ నారాయణ రావులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఎస్ ఉద్యోగులకు సర్కారు మొదటి విడత డీఏ బకాయిలను విడుదల చేసింది. డీఏ ఎరియర్స్ ఏపీ సెక్రటేరియట్ సీపీఎస్ ఉద్యోగులకు జమ అవుతున్నాయి. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులందరికీ 90 బకాయిలు నగదుగా చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు ఆరు విడతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకున్నారు ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ.40వేలు నుంచి రూ.70వేల వరకు సోమవారం అకౌంట్లకు జమచేసింది. మిగిలిన వారికి 6విడతల్లో ఒక్కో ఉద్యోగికి రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదలపట్ల ఏపీసచివాలయ సీపీఎస్ ఉద్యోగులసంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తంచేశారు. ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

## వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణకు పోరాటం

### ఉమ్మడి చిత్తూరు జిల్లాప్రతినిధుల సమావేశం

**ప్రభాతవార్త ప్రతినిధి,పుంగనూరు సెప్టెంబరు 8:** ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకి, బోయ కులస్తులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించేంత వరకు పోరాటాలు కొనసాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు కనుమ కుంట సుకుమార్ బాబు స్పష్టం చేశారు. కమ ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన బోయ వాల్మీకి సంఘం కృతజ్ఞతలు సమావేశం ఆదివారం పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుకుమార్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలుగా పరిగణిసామని మాట చెప్పి తప్పినందువల్ల ఆ పార్టీకి





బుద్ధి చెప్పామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మాట ఇచ్చిందన్నారు. అయితే, రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యల వల్ల కూటమి ప్రభుత్వానికి గడువు కేటాయించామన్నారు. దేశంలో వాల్మీకులను గిరిజనులుగా పరిగణించిన తొలి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రముఖ స్థానం ఉందన్నారు. గతంలో రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించారని, ఆ తరువాత రిజర్వేషన్ తొలగించారన్నారు. రెండు దశాబ్దాలు గా వాల్మీకుల రిజర్వేషన్లపై పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వాల్మీకి సంఘ నాయకులు కుప్పం సురేష్, అద్దాల నాగరాజు, న్యాయవాది ఎల్. భాస్కర్‌లు మాట్లాడుతూ సమాజంలో అణగారిపోయిన వృత్తుల కుటుంబాలలో వాల్మీకుల దయనీయ పరిస్థితిపై భారత మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసిందని వివరించారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, వి కోట జయ చంద్ర, రెంటకుంట్ల నరసింహులు, బొమ్మనపల్లి మునిస్వామి, కొలిమి శ్రీనివాసులు, టైలర్ శ్రీనివాసులు, పెద్ద పంజాని గంగప్ప, ఏ. కొత్తకోట చిన్న, కే. రెడ్డప్ప, సోమల శంకరప్ప, శ్రీనివాసులు, వెంకటస్వామి, వెంకటేష్ నేటిగుట్లపల్లి శ్రీనివాసులు, ఈడిగపల్లి నరేష్, బ్యాంకు రాజశేఖర్, రిటైర్డ్ టీచర్ రెడ్డప్పలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎక్యూసిసి అనుబంధ కార్యక్రమాలకు కమిటీలు

**విజయవాడ.సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఎక్యూసిసి) అనుబంధ కార్యక్రమాలకు అపెక్స్ కమిటీ, నిపుణుల కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నై ఐఐటి డైరెక్టర్ వి.కామకోటి ఛైర్మన్‌గా 13 మంది ఈ రంగంలోని నిపుణులతో అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా ఐటిఇ అండ్ సి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ వ్యవహరిం చనున్నారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ ఛైర్మన్‌గా మరో 12 మందితో నిపుణుల కమిటీని నియమించారు. ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా ఐటిఇ అండ్ సి శాఖ ప్రత్యేక కార్యదర్శి బి సుందర్ వ్యవహరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరోవైపు గ్లోబల్ కాపాబిలిసి సెంటర్ (జిసిసి) సలహా మండలిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆదివారం మరో జిఒను ఐటిఇ అండ్ సికార్యదర్శి కాటంనేని భాస్కర్ విడుదల చేశారు. ఈసలహా మండలి ప్రతి మూడు నెలలకో సారి సమావేశమై జిసిసి విధానాల అమలుపై సమీక్షించడంతోపాటు,తన సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన మరో 10 మందితో ఈ సలహా మండలిని నియమించారు.

## చంద్రగ్రహణం తర్వాత తెరుచుకున్న ఆలయాలు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రగ్రహణం తర్వాత ఏపీ.టీజీల్లోని వివిధ ఆలయాలు తెరుచుకున్నాయి. తిరుమలలో ఆలయ శుద్ధి,పుణ్యాహవచనం తర్వాత వేకువజామున 2.40 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు తెరిచారు. సుప్రభాత సేవను అర్చకులు ఏకాంతంగా నిర్వహించారు. తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వ దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. 18 కంపార్ట్‌మెంట్‌లలో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయంలో చంద్రగ్రహణం సంప్రోక్షణ పూజలు చేశారు. ఉదయం 5 గంటలకు మల్లన్న ఆలయ ద్వారాలను అధికారులు తెరిచారు. ఆలయ శుద్ధి తర్వాత అర్చకులు ప్రాత :కాల పూజలు నిర్వహించారు. ఉదయం 7.30 గంటల నుంచి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనాలు ప్రారంభమయ్యాయి. సింహాచలం దేవస్థానం శ్రీవరాహ లక్ష్మీనర్సింహ స్వామికి చంద్రగ్రహణం అనంతరం సంప్రోక్షణ పూర్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచి భక్తులు దర్శనాలకు అనుమతినిచ్చారు. విశాఖ బురుజు పేట శ్రీకనక మహాలక్ష్మి ఆలయంలో సంప్రోక్షణ పూర్తి చేసి ఉదయం 9 గంటల నుంచి దర్శనాలకు అనుమతి నిచ్చారు. ఇక తెలంగ3ణాలో బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాల్లో కవాటోద్ఘాటనం గణపతి పూజ నిర్వహించారు. వేకువజామున నుంచి మహా సంప్రోక్షణ,ఆలయ శుద్ధి కార్యక్రమం చేశారు. అనంతరం సుప్రభాతం,విశేష అభిషక్రం,మహా నివేదన నీరాజనం,మహా మంత్రపుష్ప నిర్వహించారు. ఆలయంలో యథావిధిగా తిరిగి అక్షరాభ్యాసాలు,ఆర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని అధికారులు తెరిచారు. తెల్లవారు జామున 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి అర్చకులు సంప్రోక్షణ చేశారు. నిత్య కైంకర్యాలు నిర్వహించి యథావిధిగా స్వామివారి దర్శనానికి భక్తులకు అనుమతినిచ్చారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉదయం 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. సంప్రోక్షణ,పూజల తర్వాత అమ్మవారి దర్శనానికి వీలు కల్పించారు. చంద్రగ్రహణం ముగిసినందున భద్రాద్రి రామాలయం తలుపులు తెరుచుకున్నాయి. తెల్లవారుజామున 3 గంటలకు రామాలయం తలుపులు తెరుచుకున్నాయి. సుప్రభాత సేవ తర్వాత గోదావరి జలాలతో ఆలయాన్ని అర్చకులు శుద్ధి చేశారు. అనంతరం ప్రధానాలయంలో సీతారామ మూర్తులకు అభిషేకం చేశారు. స్వామివారి మహానివేదన తర్వాత ఉదయం 7.30 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి నిచ్చారు. ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో చంద్రగ్రహణం తర్వాత ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.

చంద్రగ్రహణం కారణంగా ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయాన్ని మూసి వేశారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకుస్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపారు.

## రాష్ట్రంలో గణనీయంగా తగ్గిన ప్రసూతి మరణాల రేటు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే మాతృ మరణాల రేటు తక్కువగా నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలిచింది. కేంద్ర జనగణన విభాగం శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం ద్వారా విడుదల చేసిన 2021 -2023కి సంబంధించిన ప్రత్యేక బులిటెన్ ప్రకారం, ఆంధ్రప్రదేశ్, కేరళల్లో ఎంఎంఆర్ రేటు 30గా నమోదు అయింది.

ఇది దేశంలోనే అత్యల్పం. ఇది గమనించినప్పుడు రాష్ట్రంలో మాతృ మరణాలు గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గాయి. ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పోషణ్ అభియాన్, ఎనీమియా ముక్త్ భారత్ సురక్షిత్ మాతృత్వ ఆశ్వాసన్ జననీ సురక్ష యోజన జననీ శిశు సంరక్షణ కార్యక్రమం మాతృ మరణాల సర్వైలెన్స్ రివ్యూ సేఫ్ డెలివరీ క్యాలెండర్ వంటి కార్యక్రమాలను ఏపీలో ఆరోగ్యశాఖ అమలు చేసింది. ఈ చర్యల వల్ల రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు బలోపేతం అయ్యాయి. వైద్యసిబ్బందికి శిక్షణ, గ్రామీణ స్థాయిలో అవగాహన, ఎమర్జెన్సీ రిఫరల్ సర్వీసులు కూడా మరణాల తగ్గుదలకు తోడ్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ మాతృ మరణాల రేటులో కేరళతో సమానంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణం. అయితే, ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటే రేటు మరింత తగ్గే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు ఈ ఫలితానికి కారణమయ్యాయి. గర్భిణులకు నాణ్యమైన, నగదు రహిత ఆరోగ్య సేవలు అందించడం వల్ల మాతాశిశు మరణాల రేటు తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో మాతృ మరణాల రేటు క్రమంగా తగ్గుతూ వస్తోంది.

2018-20లో 45, 2019-21లో 47, 2021 -23లో 30 ఈ తగ్గుదల రాష్ట్ర ఆరోగ్య రంగంలో తీసుకున్న చర్యలకు నిదర్శనం. ప్రసూతి సమయంలో తల్లి మరణించే అవకాశం కూడా రాష్ట్రాలవారీగా లెక్కించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళల్లో 0.05 శాతం మాత్రమే ఉంది. తెలంగాణలో 0.11శాతం, కర్ణాటకలో 0.12 శాతం. ఛత్తీస్‌గఢ్‌లో 0.37 శాతం. ఒడిశాలో 0.31 శాతంగా మహారాష్ట్రలో 0.06 శాతం గా ఉంది. ప్రతి వెయ్యి జననాలకు ప్రసూతి మరణాల రేటు కూడా రాష్ట్రాల వారీగా విశ్లేషించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రసూతి మరణాల రేటు 2గా నమోదయింది. కేరళలో ఇది 1 మాత్రమే. తెలంగాణలో 3, కర్ణాటకలో 3, తమిళనాడులో 2, ఒడిశాలో 9, ఛత్తీస్ గఢ్‌లో 10, మహారాష్ట్రలో 2గా ఉంది.

## కృష్ణాజిల్లాలో గుండెపోటుతో బాలిక మృతి

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** జ్వరంతో ఆస్పత్రిలో చేరిన ఓ బాలిక కార్డియాక్ అరెస్ట్‌తో మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే పామర్రు మండలం పెదమద్దాలికి చెందిన గుమ్మడి లావణ్య ఎనిమిదో తరగతి చదువుతోంది. జ్వరంతో బాధపడుతూ ఈ నెల 5న ఆస్పత్రిలో చేరింది. చికిత్స పొందుతున్న బాలిక సోమవారం గుండెపోటుకు గురై మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలిక మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# తిరుమల సమాచారం



## భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు

### గరుడసేవరోజు అదనపు క్యూలైన్లపై తిరుపతి ఎస్పీ తనిఖీలు

**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో 23వతేదీ నుండి మొదలుకానున్న ఏడు కొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా సాఫీగా ప్రవేశాలకు క్యూలైన్లు ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధానమైన గరుడసేవరోజు రాత్రి తిరుమలలో అదనపు క్యూలైన్లు ఏర్పాటు, భద్రత సిబ్బంది విధులు, ఏ గేట్‌ద్వారా ఏఏ క్యూలైన్లలోకి తీసుకునే విధంగా సూచనలు చేయాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తొందరగా భక్తులకు సేవలందించేలా బందోబస్తు సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలో తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, ఎస్ఐలతో కలసి తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వరాహస్వామి విశ్రాంతి గృహాలు ప్రాంతం, పాపవినాశనం మార్గం, శ్రీవారిసేవా సదన్‌లు, కృష్ణతేజ కూడలి వద్ద గేట్లను తనిఖీ చేశారు.

ఇక్కడ భక్తులను అనుమతించే విష యం, తిరిగి బయటకు పంపడం వంటివి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆలయ మాఢవీదుల్లోకి భక్తులను అనుమతించే సమయంలో తోపులాట లేకుండా చూడాల న్నారు. 24వతేదీ సిఎం చంద్రబాబు స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకువచ్చే సమయంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, గ్యాలరీల్లోకిని భక్తులకు సేవలందించాలన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు

### గ్యాలరీల్లో సకల సదుపాయాలు: అదనపు ఇఒ



**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామికి మరో ఇరవై రోజుల్లో ఆరంభంకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో మాఢ వీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు జరుగు తోందని,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఉదయం,రాత్రి వాహనసేవల సమయంలో గ్యాలరీల్లో, మాఢవీధుల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్ని విధాలా సదుపాయాలు ఉంటాయన్నారు. వైద్యసేవలు, మరుగుదొడ్లు, తాగునీరు. అన్నప్రసాదాలు, కాఫీ, పాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆలయ మాఢవీధుల్లో, ఆలయుం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో రంగవల్లులు తీర్చిదిద్దడం, బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, వంటి పనులు పూర్తిదశకు చేరుకున్నాయి. మాఢవీధుల్లో భక్తులకు అసౌ కర్యం లేకుండా మరింత ఏర్పాట్లుపై సూచనలు చేశారు. వాహనసేవలు జరిగే సమయంలో భక్తులు గ్యాలరీల్లోకి సులభంగా చేరుకునేలా, తిరిగి వెలుపలకు వెళ్ళేలా సూచికబోర్డులు ఏర్పాటుచేపట్టారు. భక్తుల రద్దీ నియంత్రణ, క్రమ బద్ధీకరణ ఎక్కడా హడావిడి లేకుండా సాఫీగా జరగాలని సూచించారు.

## శ్రీవారి దర్శనం ఆనందదాయకం: ప్రముఖులు

**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని, అంతా ఆనందదాయకమని పలువురు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో కార్పొరేట్ ప్రతినిధి నీరారాడియా, చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ ధీరజ్‌సేథ్‌లు కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సంప్రోక్షణతో యధావిధిగా గోవిందుని దర్శనాలు పునఃప్రారంభం



**తిరుమల,సెప్టెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణచంద్రగ్రహణం ముగియడంతో సోమవారం వేకువజామున 3గంటలకు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయ తలుపులు తెరచి అర్చకులు శుద్ధి,సంప్రోక్షణచేశారు. వేకువజామున సుప్రభాతం, తోమాల,అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించిన ఆలయ అధికారులు, అర్చకులు అనంతరం ఉదయం 7గంటలకు వైకుంఠమ్ క్యూలైన్లలోని భక్తులను ఆలయంలోనికి అనుమతించారు. యదావిధిగా ఉదయం నుండి స్వామివారి దర్శనానికి సామాన్యభక్తులకు అవకాశం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం 3.30గంటలకు మూతబడిన శ్రీవారి ఆలయంసోమవారం వేకువజామున 3గంటలకు తిరిగి తెరచుకుంది. పుణ్యాహవచనం,ఆలయ సంప్రోక్షణతో భక్తులకు దర్శనం కలిగింది. అన్నప్రసాద భవనం, లడ్డూవితరణ శాలను తెరిచి సేవలందించారు. సోమవారం సాయంత్రం వరకు 35వేలమంది భక్తులకు మహాలఘులో స్వామివారి దర్శనం చేయించారు. తిరుమలలో భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది.

## బ్రహ్మోత్సవ వైభవంకోసం ఏర్పాట్లు ముమ్మరం

**తిరుమల,సెప్టెంబరు 8 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులను కలియుగవైకుంఠంగా తీర్చిదిద్దే అలంకరణలు జోరుగా సాగుతున్నాయి. సరిగ్గా మరో 14రోజుల్లో తిరుమలలో మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం పరిసరాలు సిద్ధమవుతున్నాయి. ఆలయ మాఢ వీధుల్లో ఇప్పటికే గ్యాలరీలు ఏర్పాట్లు జరిగాయి. ఆలయానికి ఎదురుగా వాహనమండపం వద్ద, ఆలయం ముందు రంగురంగుల రంగవల్లులను రంగులతో తీర్చిదిద్దుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత వేడుకగా సాగే బ్రహ్మరథాన్ని మరమ్మతులు చేస్తున్నారు. సాక్షాత్తు భగవంతుడ్ని తమ భుజాలపై మోసే వాహనమోతదారులకు అవసరమైన తండ్లను సిద్ధంచేస్తున్నారు. చిన్నచిన్న మరమ్మతులతో వాటిని తీర్చిదిద్దుతున్నారు. తిరుమల ఆలయానికి ముఖ్యద్వారమైన రాంభగీచా అతిధిగృహాల ప్రాంతంలో సప్తలోకాలకు ప్రతీకగా విద్యుద్దీప తోరణాలను



ఏర్పాటుచేశారు. స్వర్ణరథమండపం భవనంపై సంకీర్తనాచార్యుల ప్రతిమల విద్యుద్దీపాల కటౌట్లు ఎంతో ఆకట్టుకునేలా చక్కగా తీర్చిదిద్దారు. ఇక తిరుమలేశుని ఆల యంపైభాగాన శంఖుచక్రనామాలకు ఇరువైపులా గజరాజులు స్వాగతం పలికే తీర్చిదిద్దిన విద్యు ద్దీపాలు మరింత ఆకట్టుకోనున్నాయి. ఇప్పటికే తిరుమలలో పూర్తిగా కలియుగ వైకుంఠంలో ఉన్నామనే అనుభూతి కలిగేలా ఏర్పాట్లుతో మార్చేశారు. తొమ్మిదిరోజులు దేవుని పండుగకు మాఢవీధులను సర్వాంగసుం దరంగా తీర్చిదిద్దారు.

ACHARYA N.G RANGA AGRICULTURAL UNIVERSITY
Administrative Office, Lam, Guntur-522034: Andhra Pradesh
PG DIPLOMA ADMISSIONS 2025-26
Notification No 001209/PG/A1/2025 Dated: 04.09.2025
Applications are invited for admission into the following PG Diploma Programmes for the Academic Year 2025-26
* Agri-inputs and Biologicals
* Post-Harvest Technology, Food Safety and Quality
Completed applications with enclosures and proof of online payment must reach The Registrar, ANGRAU, Administrative Office, Lam, Guntur-522034, Andhra Pradesh, on or before 03-10-2025 by 4:00 PM.
For application form, brochure, and updates, visit: www.angrau.ac.in
DIPR.No.4406 PP/CL/Advt/1/1/2022-23, Date: 08.09.2025 Sd/- REGISTRAR

వార్త

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది,
ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే
చూస్తాడు నిరాశావాది.

- షేక్‌స్పియర్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటకంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకపెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ,ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధాలున్నాయి.పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ విస్తరిస్తున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రభుత్వరంగంలో నడుస్తున్న వసతిగృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నది. తినే ఆహారంలో వాడే వస్తువులు కల్తీ ఉండడంతో వాంతులు, విరేచనాలతో ఆస్పత్రులపాలవుతున్నారు. ఇందుకు బాధ్యులంటూ చిరు ఉద్యోగులపై ఏదో నామమాత్రపు చర్యలు తీసుకొని ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్నారు. రానురాను ఇది పెరిగిపోతుండడంతో అస్వస్థతపాలయ్యే విద్యార్థులసంఖ్య పెరిగిపోతున్నది. వాస్తవంగా కల్తీని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాల రూపేణా తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతున్నది. కల్తీ భారత్‌లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా ఆహార కల్తీ పెరిగిపోతున్నది. కొందరు దళారులు, వ్యాపారులు లాభాల కోసం పప్పుదినుసులు, మసాలాలు వంటి నిత్యావసర సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. హోటళ్లలో కల్తీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చినా అమలు విషయంలో పట్టించుకునేవారే లేరు. అది ఎన్నో ప్రమాదాలను ఉద్దేశిస్తున్నది. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికారిక సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎ) అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఎ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ ఈ అనుమతులు తీసుకోవడం లేదు.అలాగే ఎన్నో చట్టాలు కూడా అమలుకునోచుకోవడంలేదు. 1947 వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యవసర సరుకుల నియంత్రణ చట్టం, 1992 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం లాంటివెన్నో అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా 1954నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడ, అక్కడ అని కాదు. దేశవ్యాప్తంగా కల్తీ విజృంభించిపోతున్నది. ఈ కల్తీ ద్వారా రకరకాల రుగ్మతలకు గురవుతున్నారు.ముఖ్యంగా గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. కల్తీ కాటుకు యేటా ప్రపంచ వ్యాప్తంగా డెబ్భైలక్షల మంది వరకు రకరకాల వ్యాధుల బారినపడుతున్నారు. అందులో పది లక్షల వరకు మరణిస్తున్నట్లు అనధికార అంచనాలు. అన్నిటికంటే బాధాకరంగా ఇలా మరణిసునతన్నవారిలో ముప్పైశాతానికి మందికి ఐదేళ్లలోపల ఉన్న బాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ ఇటీవల బాగా పెరిగిపోయింది. డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాలతో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు.చక్కెర, ఉప్పు, గంజిపొడి,బియ్యం పిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పరాక్సడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీపాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీ పాలను తాగితే అజీర్తి సమస్యతలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్యనిపుణులే హెచ్చరిస్తున్నారు. రసాయనంతో కూడిన పాలను తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశముందని డాక్టర్లే చెబుతున్నారు. ఈ పాలల్లో చిక్కదనం రవాలని ఇటీవల కాలంలో ప్రోటీన్‌శాతాన్ని పెంచేదుకు ప్రమాదకరమైన రసాయనికాలు వాడుతున్నారు. ఇక క్రిమిసంహార మందులు పిచికారీ చేసినమేతను యధాతథంగా పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో గాలికుంటు లాంటి వ్యాధులు పశువులకు సోకినప్పుడు పాలు పితికకూడదు. అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పండంటూ గతంలో సుప్రీంకోర్టు నిలదీసింది.ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి చేయాలి.

# పర్యావరణ విధ్వంసంతో ప్రపంచానికే ప్రమాదం!

**అడవులను పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందని చెబుతూ కాంపెన్సేటరీ ఎఫారిస్టేషన్‌లో భాగంగా సదరు అడవుల స్థానంలో మామూలు భూముల్లో మళ్లీ ప్లాంటేషన్ చేబట్టడం ద్వారా అడవుల సంరక్షణ, పునరుద్ధరణతో పాటు దానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం తమ విధానంగా ప్రభుత్వం ప్రకటించిందే తప్ప ఆ వైపు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడం లేదు. పారిశ్రామిక రంగంతో పాటు ప్రజలు సైతం తమ ఉత్పత్తి విధానాలను, జీవన శైలిని పర్యావరణహితంగా మార్చుకుంటూ గ్లోబల్ వార్మింగ్‌ని నియంత్రించే అటవీరక్షణకు,తద్వారా పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై ఈ భూగోళాన్నిమాన వాళితో పాటు సకల జీవ కోటి సుస్థిర మనుగడకు ఊపిరులూదుతారో లేదా మళ్లీ మళ్లీ ప్రకృతిని విధ్వంసం పాలు చేస్తూ దాని ప్రకోపానికి బలై సమిధలుగా మారిపోతారో రాబోయే కాలమే తేల్చిచెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

ఈ సకల చరాచర ప్రపంచసృష్టి జరిగి అందులో భాగంగా ఏర్పడిన పంచ భూతాలలో ఒకటైన భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన అడవులు భూగోళానికి ఊపిరితిత్తులుగా వ్యవహరించేవి. ఆ దట్టమైన అడవులే ఆరోగ్యకరమైన పర్యావరణసృష్టితో భూమిపై మానవ మనుగడతో పాటు కోట్ల సంఖ్యలో వున్న వివిధ వృక్ష, జంతు జీవ జాతుల ఆకలితో పాటు అవసరాలను తీరుస్తూ వాటి మనుగడతో పాటు సుస్థిర భవిష్యత్‌కు ప్రాణం పోస్తున్న వైనం బహిరంగ రహస్యమే. నాగరికత పేరుతో మానవాళి సృష్టిస్తున్న అనేక రకాల కాలుష్యాలను ఆహారంగా స్వీకరిస్తూ ప్రాణవాయువైన ఆక్సిజన్ ఉత్పత్తితో మానవ మనుగడకు ఊపిరులూదేవి. మరోవైపు దట్టమైన అడవుల రూపంలో గ్రీన్ కవర్ ఓజోన్ పొరను కాపాడే దుర్భేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తూ సూర్యుడి అతినీల లోహిత కిరణాల బారి నుండి మానవాళిని కాపాడేవి. తద్వార భూతాపం పెరగకుండా వుండి మంచు పర్వతాలను కరిగించేది కాదు. పరిపూర్ణ పర్యావరణ సంతులనంతో అకాల వర్షాలూ, అతి భారీ వర్షాలకు ఆస్కారమే లేకుండా ఋతుక్రమాన్ని అనుసరించి వానలు కురిసేవి. అదే క్రమంలో సహజ సిద్ధమైన అటవీ రక్షకులుగా జీవనాన్ని కొనసాగించే మూలవాసులు రకరకాల పళ్లూ, ఫలాలూ,తేనె, ఇప్పపువ్వుతో పాటు బంక, జిగురు లాంటి ఇతర అనేక రకాలైన కలపేతర ఫలసాయంతో తమ దైనందిన అవసరాలను తీర్చుకునే క్రమంలో అడవిని, దానితో పాటు అడవి మృగాలను సైతం కంటికి రెప్పలా కాపాడేవారు. మరోవైపు అడవికి రారాజుగా జీవించే పులి, చిరుత పులి తదితర మాంసాహార జంతువులు తమలో జనించే ఆకలిని తీర్చు కోవడం కోసం పెద్ద సంఖ్యలో శాఖాహార జంతువులను వేటాడుతూ ఆహారపు గొలుసును సజీవంగా వుంచడమే కాకుండా శాఖాహార జంతువుల బారి నుండి అడవులను కాపాడేవి. అదే విధంగా పులుల ఉనికి ఎంతో విలువైన కలప తదితర అటవీ సంపదను స్మగ్లర్ల బారి నుండి కాపాడడానికి దోహదం చేసేదనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. నాగరికత పరిణామ క్రమంలో ఆ అడవి మధ్యలో ఖాళీ ప్రదేశాలు ఏర్పడినప్పుడు ఆ అడవులకు ఏమాత్రం నష్టం కలిగించకుండా పోడు సేద్యం ద్వారా జొన్నలనో, రాగులనో, నువ్వులనో, ఉలవలనో లేదా కూరగాయలనో పండించడం ద్వారా తమ కుటుంబాల అవసరాలను తీర్చుకునేవారు. ఔషధ మొక్కల ద్వారా సమాజంలో అనేక రకాల అనారోగ్యాలతో బాధపడే వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేవారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న జనాభా, ఆధునిక నాగరికత, పట్టణీకరణపై మోజు, గృహోపకరణాల కోసం కలప వినియోగం పెరుగుతోంది.అటవీ చట్టాలలో లొసుగులు,పోడు సేద్యం నెపంతో గిరిజనేతరులచే విచ్చల విడిగా అడవుల నరికివేత, ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ వేదికల ఒత్తిళ్లు వున్నా ప్రభుత్వాలకు పర్యావరణ పరిరక్షణ స్పృహ లోపిస్తుండడం బాధాకరం. అటవీభూముల్లో నిక్షిప్తమై వున్న బొగ్గు, బంగారం, రాగి, బాక్సైట్, మాంగనీస్, ఇనుము లాంటి అత్యంత విలువైన ఖనిజాలను త్రవ్వి తీయడం ద్వారా అనూహ్యమైన ఆర్థికాభివృద్ధిని సాధిస్తామనే ప్రభుత్వాల అనాలోచిత వైఖరి పర్యావరణ విధ్వంసానికి ప్రేరణగా మారుతోంది. ఆ ఖనిజాల తవ్వకాల కోసం అత్యంత ఆధునిక భారీ యంత్రాల లభ్యతతో పాటు, వాటిని చేరవేయడానికే కాదు, వాటితో పాటు పెద్ద సంఖ్యలో కూలీలను,సాంకేతిక నిపుణులను చేర్చడానికి అవసరమైన రోడ్డు,రైలు రవాణా సదుపాయాల కల్పన, విద్యుచ్ఛక్తి లైన్లను ఏర్పాటు చేయడం లాంటి పనుల కోసం అడవులను విచక్షణా రహితంగా నరికివేస్తున్న వైనం నిస్సం



దేహంగా పర్యావరణ ప్రేమికులకు ఆందోళన కలిగిస్తోంది. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిరతతో కూడిన అభివృద్ధి లక్ష్యాలలో ఒకటి కన్నా ఎక్కువ లక్ష్యాలు వివిధ రకాల కాలుష్యాల బారి నుండి ఈ భూగోళాన్ని కాపాడుతూ దానిని సురక్షితంగా వుంచుతూ తద్వారా దానిపై ఆధారపడి జీవించే మానవాళితో పాటు సకల జీవకోటి మనుగడ సాధ్యమౌతుందని తెలిసినా అమెరికాతో పాటు దక్షిణ యూరోప్‌లోని స్పెయిన్, పోర్చుగల్,ఫ్రాన్స్ లాంటి అనేక ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను ప్రదర్శించని నేపథ్యంలో భూతాపం అంచనాలకు మించి పెరుగుతోందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. గతంలో పర్యావరణ పరిరక్షణ కోసం రూపొందించిన చట్టాలను అమలుపరచడంలో అప్పుడప్పుడు ఎంతో కొంత ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కనపడేది. కాని ప్రస్తుతం సదరు చట్టాలను సవరించడం ద్వారా అవసరమైన లొసుగులను సృష్టించి విచ్చలవిడి పర్యావరణ విధ్వంసానికి తెరదీస్తుండడం దురదృష్టకరమేననే పర్యావరణ శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.పారిశ్రామిక అభివృద్ధి కోసం సత్వర అభివృద్ధి నమూనా పేరుతో ప్రభుత్వాలు రిజర్వ్ అడవులను సైతం వదిలిపెట్టకుండా ఊచకోతకు పూనుకుంటున్న వైనంపట్ల సాక్షాత్తూ మన దేశ సర్వోన్నత న్యాయస్థానం మానవాళితో పాటు సకల జీవజాతుల మనుగడకు ఊపిరులూదుతున్న అడవులను పూర్తిగా నిర్మూలిస్తారా?అంటూ ప్రభుత్వాలను నిలదీయడం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని చెప్పక తప్పదు.నిజానికి ఓ వైపు ప్రపంచ గమనాన్ని మారుస్తున్న పారిశ్రామికీకరణ, ఆటోమొబైల్ పరిశ్రమ విస్తృతితో కోట్లాది వాహనాలు విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్, శీతలీకరణ యంత్రాలు విడుదల చేస్తున్న క్లోరోఫ్లోరో విషవాయువులు,శిలాజ ఇంధన వనరుల వినియోగం పెచ్చు మీరుతుండడం, అడవులను దహించి వేస్తున్న కార్చిచ్చుల ఉధృతి తోడుగా గ్రీన్‌హౌస్ వాయువులు పర్యావరణానికి హానికలిగిస్తున్న పాలనా విధానాలు, ప్రజల జీవన శైలి ఫలితంగా ఓజోన్ పొరకురంధ్రం పడడం ద్వారా 2000 సంవత్సరంలో 0.69 డిగ్రీ సెల్సియస్‌గా వున్న భూతాపం ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ నేటికది 1.3 సెల్సియస్‌కి చేరుకోవడం ద్వారా ప్రపంచ సగటుయైన 1.55కి చేరువలోకి వెళ్ళడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఓ వైపు ప్యారిస్ ఒప్పందం మేరకు 2030 వరకు ఐక్యరాజ్య సమితి నిర్దేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీ సెల్సియస్ మేరకే నియంత్రిస్తామని ఊదర గొడుతున్న ప్రభుత్వాలే గత పదేళ్ల కాలంలో సదరు పర్యావరణానికి గుండెకాయ లాంటి దట్టమైన అడవులను నరికివేయడానికి ఉత్తర్వులనిస్తున్న వైనంతో ఈ శతాబ్దాంతానికి భూతాపం మూడు రెట్లు పెరిగే ప్రమాద ముందనే పర్యావరణ శాస్త్రవేత్తల అంచనా ఆందోళన కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో ఇటీవల సాక్షాత్తూ భారత పార్లమెంట్‌లో ఓ విపక్ష పార్లమెంట్ సభ్యుడు పర్యావరణ పరిరక్షణపై అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ,అటవీశాఖ మంత్రి వర్యులు ఇచ్చిన జవాబులో భాగంగా 2014 నుండి 2024వరకు దేశవ్యాప్తంగా తమ ప్రభుత్వం చేపట్టిననూతన అభివృద్ధి నమూనలో భాగంగా అటవేతర కార్యక్రమాల నిర్వహణ కోసం 1.7 లక్షల హెక్టార్ల అటవీ భూములను అనగా క్లియర్ చేయగా అందులో గనులు, క్వారీల కోసం 401 చ.కి.మీ.,హైడల్,ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం 401 చ.కి.మీ విస్తీర్ణతలో వున్న అడవులను పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించ డం జరిగిందని చెబుతూ కాంపెన్సేటరీ ఎఫారిస్టేషన్‌లో భాగంగా సదరు అడవుల స్థానంలో మామూలు భూముల్లో మళ్లీ ప్లాంటేషన్ చేబట్టడం ద్వారా అడవుల సంరక్షణ, పున రుద్ధరణతో పాటు దానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం తమ విధానంగా ప్రభుత్వం ప్రకటించిందే తప్ప ఆవైపు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడంలేదు. గ్లోబల్ వార్మింగ్‌కు సింహభాగం తామే కారకంగా మారు తున్న అమెరికా, చైనా, రష్యా తదితర అభివృద్ధి చెందిన దేశాలు దాని మూలంగా పెద్ద మొత్తంలో నష్టపోతున్న అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన దేశాలకు నష్ట పూర్తిని సమకూర్చడంలో తోడ్పాటు నందించాల్సిందే. పారిశ్రామిక రంగంతోపాటు ప్రజలుసైతం తమ ఉత్పత్తి విధానాలను, జీవన శైలిని పర్యావరణహితంగా మార్చుకుం టూ గ్లోబల్ వార్మింగ్‌ని నియంత్రించే అటవీ రక్షణకు,తద్వారా పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై ఈ భూగోళాన్నిమాన వాళితో పాటు సకల జీవ కోటి సుస్థిర మనుగడకు ఊపిరి లూదుతారో లేదా మళ్లీ మళ్లీ ప్రకృతిని విధ్వంసం పాలు చేస్తూ దాని ప్రకోపానికి బలై సమిధలుగా మారిపోతారో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది. ●



కీర్తి కాంక్ష లేకుండా చేసేదేదో చక్కగా చేయడమే విజయానికి మూలం.

హరివంశ రాయ్ బచన్



గడిచిపోయిన కష్టాలను జ్ఞప్తికి తెచ్చుకో..అనుభవిస్తున్న సుఖాల తీయదనం పెరుగుతుంది.

సిసి కోల్టన్

# సుంకాలెన్ని ఉన్నా ఆర్థిక వ్యవస్థ మెరుగే!

ఇస్కా రాజేష్ బాబు

భారత ఆర్థిక వ్యవస్థ తన బలాన్ని మరోసారి రుజువు చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మధ్య, భారతదేశం 2025-26 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన జీడీపీ వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 7.8 శాతం ఆర్థిక వృద్ధి రేటును సాధించింది. ఇది నిజంగా గొప్ప విషయం. గత సంవత్సరం ఇదే సమయంలో 6.5 శాతం ఉన్న వృద్ధి రేటుతో పోలిస్తే ఈసారి అంచనాలు మించిపోయామని చెప్పవచ్చు. ఈ గణాంకాలను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ విడుదల చేసింది. ప్రపంచ ఆర్థిక సవాళ్ల నడుమ ఈ వృద్ధి నమోదు కావడం విశేషం. మొత్తానికి మన భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ సత్తా చాటింది. వృద్ధి రేటు అనలిస్టులు,రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా అంచనా వేసిన 6.5 శాతం కంటే ఎక్కువగా ఉంది. దీని ద్వారా ఇండియా ఆర్థిక వ్యవస్థలో పట్టు పెంచుకుందన్న విషయం స్పష్టమవుతుంది. సేవల రంగం, మానుఫాక్చరింగ్ రంగం బలంగా పనిచేయడం వృద్ధికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. రియల్ జీడీపీ అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత వచ్చే నిజమైన ఆర్థిక వృద్ధి. ఇది రూ.47.89 లక్షల కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 44.42 లక్షల కోట్లు ఉండేది. అదే సమయంలో నామమాత్రపు జీడీపీ (ద్రవ్యోల్బణంతో కలిపిన మొత్తం విలువ) రూ.86.05లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంలో రూ. 79.08 లక్షల కోట్లుగా ఉంది. వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని సాధించింది. ఇది గతేడాది ఇదే కాలంలో 1.5శాతం మాత్రమే ఉంది. గత వృద్ధితో పోలిస్తే ఇది చాలా గొప్ప అభివృద్ధి అని చెప్పవచ్చు. మంచి పంటల దిగుబడి, వర్షాల ప్రభావం, గ్రామీణ ఆదాయం పెరగడం వల్ల వ్యవసాయ వృద్ధి పెరిగినట్లు తెలుస్తోంది. మాన్యుఫాక్చరింగ్ రంగం



కూడా బాగానే పనిచేసింది. 7.7శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం త్రైమాసికంలో 7.6 శాతం ఉండేది. ఈ మార్పు తక్కువైనా, స్టేబుల్ ప్రొడక్షన్‌కి ఇది సంకేతంగా చెప్పుకోవచ్చు. సేవల రంగం ముఖ్యంగా ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి విభాగాలు ఈ త్రైమాసిక వృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరగడం, టెక్నాలజీ సేవలు విస్తరించడం వల్ల ఈ రంగం చురుగ్గా కొనసాగుతోంది. ఇండియా ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. చైనా ఈ కాలంలో కేవలం 5.2 శాతం మాత్రమే వృద్ధి సాధించింది. ఇదే సమయంలో ఇండియా 7.8 శాతం వృద్ధితో ముందుంది. ప్రైవేట్ తుది వినియోగం 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.0వృద్ధి రేటును సాధించింది, గత సంవత్సరంలో ఇదే 8.3 శాతంగా ఉంది. వివిధ రంగాల వృద్ధిని పరిశీలిస్తే, వ్యవసాయం,అనుబంధ రంగాల వృద్ధి రేటు 3.7 శాతంగా ఉంది. తయారీ రంగం వృద్ధి రేటు 7.6 శాతం నుండి 7.7శాతంకి పెరిగింది. వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ సేవల వృద్ధి 5.4 శాతం నుండి 8.6 శాతంకి వేగవంతమైంది. ఆర్థిక రంగం,రియల్ ఎస్టేట్ వృద్ధి రేటు 6.6 శాతం నుండి 9.5శాతానికి పెరిగి, ఈ రంగాలలో శక్తివంతమైన వృద్ధి సూచిస్తోంది. మైనింగ్ రంగం గత సంవత్సరం 6.6 శాతం వృద్ధిరేటుతో పోలిస్తే ఇప్పుడు 3.1 శాతానికి తగ్గింది. విద్యుత్, గ్యాస్, ఇతర యుటిలిటీ సేవల వృద్ధి కూడా 10.2శాతం నుండి 0.5 శాతానికి తగ్గింది. ఇది ఈ రంగాల్లో కొంత నిష్పత్తి తగ్గింపును చూపిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో, ఐఎంఎఫ్ నివేదిక ప్రకా రం రాబోయే సంవత్సరాల్లో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీని దాటుకుని, మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారగలదని భావిస్తోంది. అమెరికా యుఎస్ సుంకాలు ఉన్నప్పటికీ 2028 నాటికి పర్చేసింగ్ పవర్ పారిటీ పరంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ యుఎస్‌ను కూడా అధిగమించగలదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న డిజిటల్ మోసాలు

**ఇటీవలి** కాలంలో దేశవ్యాప్తంగా 'డిజిటల్ అరెస్ట్" మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పోలీసు అధికారుల పేర్లు, ప్రభుత్వ విభాగాల గుర్తింపులు వక్రీకరించి, సాధారణ ప్రజలను మభ్యపెట్టి, ఆన్‌లైన్‌లో బెదిరింపులు, దొంగ దర్యాప్తులు చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. వీడియో కాల్స్‌లో యూనిఫాం ధరించిన వ్యక్తుల వాయిస్ మోడలింగ్ ఉపయోగించి ప్రజలను భయపెట్టడం, మీపై కేసు నమోదైంది అంటూ డబ్బు వసూలు చేయడం వంటి సంఘటనలు సామాన్యప్రజల ఆందోళనకు దారితీస్తున్నాయి. ఇలాంటి మోసాలకు ప్రజలు మోసపోవడానికి ప్రధానకారణం డిజిటల్ పరిజ్ఞానంలోపం,అలాగే పోలీసు లేదా ప్రభుత్వం పేరు వినగానే కలిగే భయం. కాబట్టి ప్రజలుఅప్రమత్తంగా ఉండడం అత్యంత అవసరం. పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ఆన్‌లైన్ ద్వారా అరెస్టు చేయదని స్పష్టంగా గుర్తుంచుకోవాలి. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా సందేశం వస్తే వెంటనే హెల్ప్‌లైన్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

**రాష్ట్రంలో** రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్లు మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము.ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు.

- కె.సురేష్‌కుమార్, ఆరేపల్లి, భూపాలపల్లిజిల్లా

## అగ్ర రాజ్యంగా ఎదగాలి

**అతిపెద్ద** ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా అగ్రరాజ్యంగా ఎదగాలి. భారత దేశం అవినీతి, ఆధిపత్యం,అక్రమాలను విడనాడి ప్రజా ప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజా ప్రతినిధులు తమ నియోజక వర్గాల్లో సమస్యలను అధిగమించి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అగ్రరాజ్యంగా ఎదుగుతుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

## గ్రామీణ వైద్యులకు శిక్షణ అవసరం

**గ్రామీణ** ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ఎంపి పిఎంపీల గ్రామీణ వైద్యులకు తెలంగాణ ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తించాలి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసి తరగతులు సైతం ప్రారంభించారు. కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయింది. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీల సమస్యల పరిష్కారానికి సిద్ధం కావడం హర్షదాయకం.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా

## రసాయనం వద్దు సేంద్రియం ముద్దు

**కృత్రిమ** రసాయనాలను ఉపయోగించకుండా వ్యవసాయం వేల సంవత్సరాలుగా జరిగింది. కృత్రిమ ఎరువులు మొదట 19వ శతాబ్దం మధ్యలో అభివృద్ధి చేయబడ్డాయి. ఈ ప్రారంభ ఎరువులు చౌకగా,శక్తివంతంగా పెద్దమొత్తంలో రవాణా చేయడానికి సులభంగా ఉండేవి. 1940లలో రసాయన పురుగుమందులలో ఇలాంటి పురోగతులు సంభవించాయి , దీని వలన ఆ దశాబ్దం 'పురుగుమందుల యుగం'గా పిలువబడింది.ఈ కొత్త వ్యవసాయ పద్ధతులు, స్వల్పకాలంలో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, నేల సంపీడనం, కోత, మొత్తం నేల సంతానోత్పత్తిలో క్షీణత వంటి తీవ్రమైన దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఉన్నాయి. అలాగే ఆహార సరఫరాలోకి విష రసాయనాలు ప్రవేశించడం గురించి ఆరోగ్య ఆందోళనలు కూడా ఉన్నాయి.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## భారత్‌పై అమెరికా కసి

**గాజా** మారణహోమం కొన్ని ఏళ్లుగా సాగుతుంది. అది ఫలితం లేని యుద్ధం కాక మరేమిటి? ఇందులో నేలరాలిన పౌరుల మేధస్సు ఎంత గొప్పగా ప్రపంచానికి ఉపయోగపడుతుందో ఈ ప్రపంచం మరిచిపోతోంది. అసలు ఉద్దేశం ఏమిటి మిడిల్ ఈస్ట్ దేశాలపైన ఆధిపత్యం కదా ఇప్పుడు మిడిల్ ఈస్ట్ దేశాలపైన అమెరికా కన్నుపడింది. అందుకే ఇలా చేస్తుంది. అయితే తన మాట చెల్లుబాటు కావాలె అని చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలితం ఇస్తున్నట్టు లేదు. ఎందుకని అమెరికా వంటి రాజ్యాధినేత ఫోన్‌ను కనీసం భారత ప్రధానమంత్రి ఎత్తడం లేదు అని వార్తలు వస్తున్న నేపథ్యంలో రష్యా నుండి ఇంధనం దిగుమతి చేసుకోవడం అమెరికాకు రుచించడం లేదు.

- భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఐదవ షెడ్యూల్ హననం రాజ్యాంగ విరుద్ధం

గుమ్మడి లక్ష్మీనారాయణ

త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకున్న గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాల్లో సర్పంచ్ పదవులకు తమకూ పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. ఏజెన్సీలో 10 శాతం గిరిజనులు కూడా లేని కొన్ని గ్రామ పంచాయతీల పరిధిలో వందశాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15ద్వారా సవాల్ చేశారు. దీనికి అసంబద్ధమైన జీవో నెంబర్ 03 సుప్రీంకోర్టు తీర్పును కూడా జత చేశారు. దాన్ని రాష్ట్ర హైకోర్టు తిరస్కరించింది. దీని ద్వారా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ శాసన తీర్మాణాన్ని కోర్టులు జోక్యం చేసుకోవడం తగదు అనే విషయం స్పష్టం అయింది. 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి రిజర్వేషన్స్ కూడా రొటేషన్ పద్ధతిని అమలు చేయడం కూడా రాజ్యాంగ విరుద్ధమే. ఆదివాసీల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లు ప్రత్యేక పరిధిని, గిరిజన హక్కులను కలిగి ఉన్నాయి. అయితే స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాల గడచినా ఇక్కడ ఉన్న హక్కులను, చట్టాలను, జీవోలను పకడ్బందీగా అమలు చేసిన దాఖలాలు లేవు. అంటే పేరుకే రాజ్యాంగం గాని అమలు మాత్రం శూన్యం! తెలంగాణ ఏజెన్సీ ఏరియాలో ఏ ప్రభుత్వ శాఖ అయినా గాని పెసా,1/70చట్టానికిలోబడి పని చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ గిరిజన చట్టాలపై అవగాహన లేని అధికారులు, రాజకీయ నాయకుల వల్ల హక్కుల హననం జరుగుతోంది. గిరిజన రాజకీయ నాయకులు కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఓట్లే ప్రధాన అంశంగా పనిచేయడంతో ఐదో షెడ్యూల్ పరిధిలోని చట్టాలు జీవోలు చాలా కాలం నుండి వివక్షకు గురవుతున్నాయి. దీనిలోభాగం గానే అటు ప్రభుత్వాలు, ఇటు వలస వచ్చిన గిరిజనేతర, మైదాన గిరిజనులు సామాజిక అంతరాలకు తెరలేపుతూ ఆదిమ గిరిజనుల హక్కులను కాలరాస్తున్నటువంటి సంద ర్భాలు అత్యధికంగా కనపడుతున్నాం. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనుల పరిస్థితి పెనం మీద నుంచి



పొయిలో పడ్డ చందంగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గిరిజనులను ఒక ప్రత్యేక భూభాగంగా గుర్తించకుండా కొత్త జిల్లాల పేరుతో వారు చెట్టుకొకరు పుట్టుకొకరుగా విభజించబడ్డారు. ఐదవ షెడ్యూల్ భూభాగాన్ని పరిగణలోకి తీసుకోకుండా రాజ్యాంగ విలువలకు కట్టుబడకుండా అటు పోలవరం ముంపు, కవ్వాల టైగర్ జోన్, తుపాకుల గూడెం బ్యారేజ్, నల్లమల గనుల వేట వంటివి షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల లో ఏర్పాటు చేయడమే కాకుండా వారి భూభాగంలో పెసా కమిటీ ప్రాతినిధ్యం లేకుండా ఆదివాసీలను నిర్వాసితులను చేసిన సందర్భాలు అరుదు. పదేండ్ల పాలనలో నష్టపోయిన ఆదివాసులు ఈసారి ఎన్నికలలో ఐదవ షెడ్యూల్ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారు. కారణం ఇంద్రవెల్లి భారీ బహిరంగ సభతో వారి హక్కులకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన దరిమిలా ఆదివాసులు ఈప్రాంతాల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం జరిగింది. కానీ ఇచ్చిన మాటలు కార్యరూపం దాల్చకుండా పోరాటమే ఆదివాసులకు శరణ్యమవుతోంది. ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచిన మంత్రిపై ఆదివాసులు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసుల పెసా చట్టాన్ని 1/70 చట్టాన్ని అమలు చేయమని అడుగుతున్నారు. ఇప్పుడిప్పుడే ఏజెన్సీలో రోడ్లు, భవనాల సమస్యలు తీరుతున్నాయి. పోడు భూముల సమస్యలు కాస్త మెరు గుపడుతున్నాయి. కాని 'ధరణి' ఆదివాసీ భూముల్ని దగా చేసింది కాగా 'భూమాత' ధోరణి చూస్తే ధరణిని పోలి ఉంది. సాదా బైనామాలతో ఆదివాసీల భూములు వారి ప్రమేయం లేకుండా గిరిజనేతరుల పాలవ్వకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలి. ఐటిడిఏలలో విద్యాశాఖ ఇంజనీరింగ్ శాఖ లు తప్ప మిగతా శాఖలు పనిచేయడం లేదనేవదంతులు విన్పిస్తున్నాయి. ఐటిడిఏ వ్యవస్థక్రింద ఏమి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియాలంటే పాలక మండలి సమావేశాలు తరుచుగా జరగాలి. గిరిజన సలహా మండలి (టిఏసి) కమిటీ ఏర్పాటుచేసి దాని విధివిధానాలు రూపొందిస్తే ఆదివాసి ప్రజలకు న్యాయం జరుగుతుంది.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే జీవో 49ను రద్దు చేయాలి. ఆదివాసుల మీద అటవీశాఖ అధికారులవిచక్షణారహితమైన దాడులకు చరమగీతం పాడాలి. గిరిజన ప్రాంతాల్లో మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులను నిరోధించాలి. గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకు వందశాతం ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ 03ను పునరుద్ధరించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. ●

Main tab page 111_Main tab page 111.qxd 9/9/2025 12:19 AM Page 1



## బ్రహ్మయ్య హత్య కేసును చేదించిన పోలీసులు

**బేస్తవారిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



సెప్టెంబర్ 4వ తేదీన దారుణ హత్యకు గురైన కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన గాలి బ్రహ్మయ్య హత్య కేసును పోలీసులు చేదించారు... బేస్తవారిపేట మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి హత్య చేయబడిన వారి వివరాలు తెలిపారు... దర్గా గ్రామానికి చెందిన వెంకట సాయి తేజ మృతుడు గాలి బ్రహ్మయ్య ఇద్దరూ మంచి స్నేహితులుగా ఉండేవాళ్ళు ఈ మధ్యకాలంలో హత్య చేసిన వ్యక్తి రవి గ్రామంలో ఒక అమ్మాయిని ఇష్టపడి ఉన్నాడు రవి ఇష్టపడిన అమ్మాయికి మృతుడు బ్రహ్మయ్య తాను తాగుబోతు అని తిరుగుబోతు అని అవమానించే మాటలు అమ్మాయి దగ్గర చెప్పినందుకు కక్ష పెంచుకున్న రవి బ్రహ్మయను ఎలాగైనా అంతం మొందించాలని నిర్ణయించుకున్నాడు నిర్ణయించుకున్న రోజే రాళ్లలో ఒక కత్తిని దాచిపెట్టి బ్రహ్మయను అక్కడికి పిలిపించి ఇద్దరు మద్యం సేవించిన అనంతరం ప్రేమ ప్రస్తావన రావటంతో మరల ఇద్దరి మధ్యన గొడవ జరిగింది ఇదే అదునుగా చూసుకున్న రవి బ్రహ్మయ్యను అంతమొందించాలని వారి స్నేహితులైన ఇద్దరు మైనర్ వ్యక్తులను పథకం ప్రకారమే వీరు మద్యం సేవిస్తున్న ప్రదేశానికి కొద్దిగా దూరంలో ఉండగా గొడవ ఎక్కువ అవుతున్న క్రమంలో ఇద్దరు మైనర్లు వెళ్లి బ్రహ్మయ్యను రాయితో తల పైన కొట్టి కత్తితో గుండెల పైన ఆరుసార్లు పొడిచి చంపారు మృతదేహాన్ని అక్కడే ఉంచితే ఉదయాన్నే గ్రౌండ్ కు వాకింగ్కు వచ్చిన వాళ్ళు చూస్తారని పక్కన కొద్ది దూరంలో ఉన్న చెట్టు దగ్గరికి లాక్కొని వారి ద్విచక్ర వాహనంలో ఉన్నటువంటి పెట్రోల్ తీసి బ్రహ్మయ్య మృతదేహం పై పోసి నిప్పు పెట్టారు సాక్షాలను సినిమా స్టైల్ లో మాయం చేయాలని ప్రయత్నించారు బ్రహ్మయ్య మొబైల్ ఫోను నేరానికి ఉపయోగించిన వస్తువులు కూడా బయటకు రాకుండా కత్తిని ఫోను ను సమీపంలోని ఉప్పవాగులు పడేసినారు కంభం సీఐ బేస్తవారిపేట పి ఎస్ సిబ్బంది విచారణలో భాగంగా రవి అతనికి సహాయంగా వచ్చిన ఇద్దరు మైనర్ల ను జంగం బొట్ల కృష్ణాపురం రైల్వే గేటు వద్ద రవిని అదుపులోకి తీసుకున్నా అనంతరం పోలీసులు తమదైన శైలిలో దర్యాప్తు ప్రారంభించగా వాస్తవాలు తెలిపారు ఈ హత్య కేసును త్వరగా చేదించిన సీఐ మల్లికార్జున ఎస్ఐ రవీంద్రారెడ్డి ని పోలీస్ సిబ్బందిని మార్కాపురం డిఎస్పి నాగరాజు అభినందించారు ఈ కార్యక్రమంలో కంభం ఎస్సై నరసింహారావు సిఐ మల్లికార్జున బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

## మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్ పంపిణీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీలో బొమ్మరిల్లు అనాధ చిన్నారులకు స్కూల్ యూనిఫాం, నోట్ బుక్స్ పంపిణీ తో పాటు మాంసాహారంతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక సేవలో భాగంగా చిన్నారులకు భోజనంతో పాటు నోట్ బుక్స్ బట్టలు పంపిణీ చేశామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ విద్యార్థుల్లో మంచి సమాజం కోసం విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బొమ్మరిల్లులోని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని సెల్ ఫోన్‌లకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. పదిసార్లు చదవడం కన్నా ఒక సారి రాస్తే అది కలకాలం గుర్తుండి పోతుందని కాబట్టి విద్యార్థులు చదివిన ప్రతిదాన్ని రాసుకునే అలవాటు తో పాటు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని అన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ సభ్యులు తాటిపర్తి దివ్య బొమ్మరిల్లు నిర్వాహకులు కాశీం, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి మంగళం పాడిన కూటమి ప్రభుత్వం

**- నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు**

**మార్కాపురం, ప్రభాతవార్త**



రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు వైకాపా రైతు విభాగం ఆధ్వర్యంలో రైతు సంక్షేమాన్ని కోరుతూ యూరియా బ్లాక్ మార్కెట్ ఎరువుల కొరతను నిరసిస్తూ చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రైతులకు భరోసా కలిగిస్తూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది రైతులకు కలగకుండా సంబంధిత కేంద్రాల ద్వారా ఎరువులను పంపిణీ చేయడం రైతుల అవసరాలను తీర్చడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కేంద్రాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని యూరియా కొరతను సృష్టించి ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ కు తెరలేపారని విమర్శించారు. అనంతరం అన్నదాత పోరు కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం, చిర్లంచర్లబాలమురళీకృష్ణ, కుమ్మరి శ్రీనివాసరావు, బొగ్గరపు శేషగిరి, సయ్యద్ సర్దార్ పాల్గొన్నారు,

## క్యాష్ అవార్డ్స్ అందజేసిన ది సిటిజెన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

**ఒంగోలు, ప్రభాతవార్త**



పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో 95 మార్కులు వచ్చిన "ది సిటిజెన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ " సభ్యుల పిల్లలకు 10000/ కాష్ అవార్డు, ప్రశంసాపత్రం, సొసైటీ మేనేజర్ కరిచేటి ఆంజనేయులు చేతుల మీదుగా ఈ సంవత్సరం ముగ్గురు విద్యార్థులకి ఇవ్వటం జరిగింది. మెరిట్టియస్ అవార్డ్స్ అందుకొన్న స్టూడెంట్స్ రావేళ్ల జాహ్నవి, పేర్ని మోక్షజ్ఞ, చిమ్మిరి సాయి సౌమిత్ వారి తల్లితండ్రులును సొసైటీ స్టాఫ్ అభినందనలు తెలియచేశారు.

## ఉపాధ్యాయులకు రోటరీ క్లబ్ సత్కారం


**చీమకుర్తి, ప్రభాతవార్త**



చీమకుర్తిలోని డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు ఇండోర్ స్టేడియం రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులు తొగటి శ్రీను, పారెళ్ళ శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మండలంలోని ఉపాధ్యాయులకు ఉత్తమ సేవా పురస్కారములు అందించారు. నల్లూరి వెంకటేశ్వరరావు, మద్దాలి విశ్వ భారతి, జనరాజు పల్లి యాకోబు, అంబటి వీరారెడ్డి, ఉప్పుటూరి బ్రహ్మయ్య, వాకా వెంకటేశ్వర్రెడ్డి, మానేపల్లి నాగ కుమార శర్మ సత్కారం అందుకున్నారు. చీమకుర్తి నగర పంచాయతీ కమిషనర్ వై. రామకృష్ణయ్య శార్వా కప్పి, మెమెంటోలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఎం నాగ కుమార శర్మ టీచర్ లోని ప్రతి అక్షరం యొక్క అర్థాన్ని తెలియజేస్తూ గురువులకు ఆదర్శ పురుషుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని కొనియాడారు. పి శ్రీనివాసమూర్తి, మాజీ అధ్యక్షులు పోకూరి రామకృష్ణారెడ్డి, గొల్లపూడి వెంకట్రావు, కడవ రామకృష్ణ, గుండా చిన్న వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శులు. డిస్ట్రిక్ట్ కమిటీ పీస్ రీజినల్ చైర్మన్ ముప్పూరి చలమయ్య, అంబటి వీరారెడ్డి, ఎడ్లపల్లి సురేష్, అడుసుమల్లి శ్రీనివాసరావు, మార్తుల తిరుపతిరెడ్డి, సభ్యులు నాగళ్ళసత్యం, పిల్లి ఆదినారాయణ రెడ్డి మరియు చీమకుర్తి సునీల్ కుమార్ రెడ్డి, హాజరయ్యార. అధ్యక్షులు తొగటి శ్రీను మాట్లాడుతూ సత్కారాన్ని , ఆతిథ్యాన్ని, స్వీకరించిన గురుతుల్యులు అందరికీ రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## ఈశ్వరమ్మ పీఠానికి విరాళం

**చీమకుర్తి, ప్రభాతవార్త**



బ్రహ్మంగారిమఠం లో శ్రీ ఈశ్వరి మహాదేవి మందిర పునర్నిర్మాణం కోసం చీమకుర్తి భక్తులు విరాళాన్ని అందించారు. చీమకుర్తి మండలం నుండి సేకరించిన విరాళములు 1,55,431/రూపాయలు బ్రహ్మంగారిమఠం వెళ్లి ఆదివారం పీఠాధిపతులు శ్రీ వీర కుమార స్వామికి అందజేశారు. ఈ కార్యక్రామానికి విరాళాలుసేకరించి అందించిన వారు గోనుగుంట సురేష్ బాబు, గోనుగుంట చంద్రశేఖర్, సానల మల్లికార్జున, చెల్లూరి దుర్గాప్రసాద్, కందుకూరు సుధాకర్, యద్దనపూడి వీర బ్రహ్మచారి,నూతలపాటి వేదాంతి,నూతలపాటి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్(పట్టణ) అమలును మూల్యాంకనం చేయడం, పలు అంశాలపై గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు,



## వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను గాలికొదిలేసింది

- మార్కాపురంలో మెడికల్ కాలేజ్ 18.8 శాతం పనులు చేసి 80 శాతం పూర్తిచేసామని వైసీపీ చెప్పుకోవడం సిగ్గుచేటు
- మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం.. వెలుగొండ పూర్తి చేస్తాం మంత్రి డోలా స్వామి

**మార్కాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



నాడు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేసిందని,అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో పూర్తి చేస్తామని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మార్కాపురం రాయవరంలో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేసిందని, అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకుంది. మెడిసిన్ విద్యను ప్రభుత్వం ప్రవేటు పరం చేస్తుందంటూ దీనిపై వైసీపీ ప్రజల్లో తప్పుడు ప్రచారాలు చేస్తోంది. మార్కాపురంలో మెడికల్ కాలేజ్ పనులు 18.8 శాతం మాత్రమే పూర్తయ్యాయి. కానీ 80 శాతం పూర్తి చేసే ముందు వైసిపి అబద్ధాలు చెప్పుకోవడం సిగ్గుచేటు. గత వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క భవనం కూడా పూర్తి చేయలేదు. మార్కాపురం మెడికల్ కాలేజ్ పూర్తిచేసి 2026 - 2027 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభిస్తాం. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, అరకు మెడికల్ కాలేజీలను మొదట విడతగా పూర్తి చేస్తాం. రాష్ట్రంలో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు మెడిసిన్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం కల్పించింది ఎన్డీఏ ప్రభుత్వమే. వెలుగొండ పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారు. మేము ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం, వెలిగొండ పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఉత్తమ ఫలితాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రూ.లక్ష బహుమతి: ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి పరీక్షల్లో 580కి పైగా మార్కుల సంపాదించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లక్ష రూపాయలు తన వ్యక్తిగత బహుమతిగా అందజేస్తానని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రకటించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఎస్‌టియు మార్కాపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య అధ్యక్షత వహించారూ, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా వ్యవస్థలో జరిగిన అభివృద్ధి అంశాలను వివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ప్రతి నియోజకవర్గంలో విద్యాశాఖ పై స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ కనిపరిచి పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారని తెలిపారు, ఈ సంవత్సరం ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు కూడా తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేయడమైనది నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువు కట్ట పనుల కింద ఐదు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మార్కాపురం నుండి తర్లుపాడువరకు డబల్ రోడ్లు శాంక్షన్ చేసినారని నియోజకవర్గస్థాయిలో ఏ సమస్యల ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఎం సుధాకర్ మరియు జిల్లాస్థాయిలో అవార్డు పొందిన పాడి శ్రీరామ్ శెట్టి, వి కొండయ్య, దొడ్డ పావని, ఆర్ నాగేశ్వరరావు నాయక్, బోదాల సురేష్ లను ఆదర్శంగా తీసుకొని అందరూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలనేదే నా ఆకాంక్ష అని అభినందనలు తెలిపారు. జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ జీవితాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు అనుసరించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందే నాసరయ్య, బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు పాల్గొని ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయుడు ఆదర్శవంతంగా జీవించాలని అన్నారు, అనంతరం కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత ముతోజు సుధాకర్ జిల్లా అవార్డు గ్రహీతలు పాడి శ్రీరామ్ శెట్టి వి కొండయ్య దొడ్డ పావని ఆర్ నాగేశ్వరావు నాయక్, బోదాల సురేష్‌లతో పాటు ప్రత్యేక అవార్డులు పొందిన గొట్టం కృష్ణారెడ్డి ఎస్కే రఫీ పి సతీష్ కుమార్ మరియు 40 మంది తర్లుపాడు,మార్కాపురం మండల స్థాయిలో అవార్డు పొందిన వారికి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శ్రీ వైద్య నిపుణులు పద్మజ, పెద్దారవీడు మండల విద్యాధికారులు పి శ్రీనివాసులు వి సి హెచ్ సుబ్రహ్మణ్యం ఏఐటిసి నాయకులు ఖాసిం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతిరెడ్డి జి వెంకటేశ్వర్లు శ్యాం సుభాకర రావు పిచ్చిరావు ఆనందబాబు వై శ్రీనివాసరావు కే ప్రవీణ్ కుమార్ ఎస్ టి యు నాయకులు ఎస్.కె మోలాలి ఎస్ కే యూసర్ షరీఫ్ టీ వి రమణ కసిటి జగన్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకునే వారేరి..?

- నిబంధనలు వర్తించవా..!
- వలస కూలీలకు భద్రత కరువు
- మామూళ్లదే అగ్రస్థానం
- గ్రానైట్ గనులు ఆంధ్రప్రదేశ్‌లో.. సేఫ్టీ కార్యాలయం తెలంగాణాలో



**బల్లికురవ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

గ్రానైట్ గనులలో భద్రత వారోత్సవాల సమయంలో హాజరు కోసం వచ్చే మైన్స్ సేఫ్టీ అధికారులు గత రెండేళ్లుగా పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగిన గ్రానైట్ గనుల వైపు కన్నెత్తి కూడా చూడరు. ఆనవాయితీ ప్రకారం ప్రమాదం జరిగిన తర్వాత మృతుల సంఖ్యను బట్టి తమ వంతు తాయిళాల కోసం ప్రమాద స్థలాలను సందర్శిస్తుంటారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా, సినిమా క్లైమాక్స్‌లో పోలీసులు రంగ ప్రవేశం చేసినట్లుగా సేఫ్టీ అధికారులు, తీరిక చేసుకుని వచ్చి మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తుంటారు. పత్రికల వారు సైతం తమ ఫొటోలు తీయకూడదు అంటూ, తామేదో దేవలోకం నుండి దిగివచ్చినట్లుగా



హడావిడి చేస్తుంటారు. వారికి తగ్గట్లుగా క్వారీల యాజమాన్యాల ప్రతినిధులు హంగామా, భజనను రక్తి కత్తిస్తుంటారు. గ్రానైట్ గనులలో ప్రమాదాలు జరగకుండా క్వారీ ఈ కార్యకలాపాలు నిర్వహించాల్సిన సిబ్బంది స్థానంలో బినామీలు ఉంటారు. బల్లికురవ, గురుజేపల్లి, గ్రానైట్ గనులలో సెకండ్ క్లాస్ మేనేజర్ల స్థానంలో బినామీలు పెత్తనం చెలాయిస్తుంటారు. స్థానిక నేతల అండతో చెలరేగిపోదామనుకుంటారు. మైన్స్ మేనేజర్లు కానీ మైన్స్ సేఫ్టీ యంత్రాంగం కానీ పనులు జరిగే సమయాలలో క్వారీలలో కనిపించరు. బల్లికువ, చీమకుర్తి, గురిజేపల్లి గనులలో ఒకరిద్దరు చనిపోతే ఆ ప్రమాదాలు బయటి ప్రపంచానికి కనిపించవు. ఎందుకంటే వారంతా పరాయి రాష్ట్రం నుండి పొట్ట చేత పట్టుకుని వచ్చిన వలస కార్మికులే. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి అమాయకుల ఉసురుతీస్తుంది. అడుగడుగునా నిబంధనలకు నీళ్లు వదులుతూ అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా గనులలో పనులు కొనసాగుతున్న కారణంగా కనీస నిబంధనలు మచ్చుకైనా కనిపించవు. ఫలితంగా గనులలో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే ఉంది. భద్రత వారోత్సవాల సమయంలో సైతం ఈ మూడు ప్రాంతాల్లోని క్వారీ మేనేజర్లనే టీములుగా నియమిస్తూ వారే వచ్చి గనులను పరిశీలిస్తూ అంతా బాగుందంటూ కితాబు ఇస్తుంటారు. ఒక్క క్వారీలోనూ బెంచ్ కటింగ్ నిబంధనలు కంటికి కనిపించవు. ఈ నిబంధన ప్రకారం పై నుండి క్వారీని తొలిచే క్రమంలో ఒక్కో వరుసలో ఏడు మీటర్ల వెడల్పు వదిలి గని తవ్వుకోవాల్సి ఉంటుంది. అలా చేసిన పక్షంలో గ్రానైటును నష్టపోవాల్సి వస్తుందన్న భావనతో ఒక్క గనిలోనూ ఈ నిబంధన పాటించరు. ఇలాంటి నిబంధనలు పాటించని క్రమంలోనే గోడలు విరిగి పడుతుంటాయి. ఇలాంటి ప్రమాదాలు కార్మికుల పాలిట మృత్యు పాశాలుగా మారకుండా ఉండాలంటే నిత్యం మైన్స్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ కొనసాగాలి. నెల్లూరు నుండి హైదరాబాద్‌కు తరలించిన డీడీఎంఎస్ కార్యాలయం ఒంగోలు తరలిరావాలి. సెకండ్ క్లాస్ మేనేజర్ స్థానంలో బినామీలను నిరోధించాలి. క్వారీ మేనేజర్లకు వారి బాధ్యతను నెరవేర్చే స్వేచ్ఛనివ్వాలి. భద్రత వారోత్సవాల సమయంలో క్వారీల ప్రతినిధులు కాకుండా, అధికారుల పర్యవేక్షణలోనే తనిఖీలు జరగాలి. అప్పుడే అభాగ్యులైన వలస కూలీల దుర్మరణాలను నిలువరించడంలో కొంత మేర సానుకూలత ఏర్పడుతుంది.



## యూరియాను పూర్తిస్థాయిలో సబ్సిడీపై అందించాలి

- అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలి
- బ్లాక్‌మార్కెట్ చేసేవారిని శిక్షించాలి
- న్యానో యూరియాతో సంబంధం లేకుండా యూరియాను ప్రభుత్వమే సప్లై చేయాలి
- అధిక రేట్లని అరికట్టాలి
- ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్

**ఒంగోలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూరియా కొరతను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద యూరియా కృత్రిమ కొరతను నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. గత ఏడాది రాష్ట్రంలో 39.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువును రైతులు వినియోగించారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కేవలం 32 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరిపోతాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కొరత పడుతున్నాయి అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ హయాంలో రాష్ట్రానికి ఎరువులను పూర్తి స్థాయిలో రప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మరో పక్క ప్రైవేటు ఎరువుల వ్యాపారులు వచ్చిన స్టాకును దాచి, అధిక ధరలకు మార్కెట్లో అమ్ముతున్నారు అన్నారు. అసలే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, సాగు సాయం అందక, పెరిగిన ఎరువులు, విత్తనాల ధరలతో రైతులు ఈ పాటికే రాష్ట్ర వ్యాప్తంగా నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో పక్క న్యానో యూరియా కొనుగోలు చేస్తేనే, యూరియా ఇస్తామంటూ అధికారులు పేర్కొనడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందించాలని, అక్రమ కొరతసృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తుందన్నారు. రైతులకు యూరియాను అందించటంలో పూర్తి స్థాయిలో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, సీపీఐ నాయకులు నల్లూరి మురళి, ఎస్‌డి సర్దార్, ఎం.విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ముత్తన అంజయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, నూనె మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ



**మార్టూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో గుంటుపల్లి గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో ఐదవ తరగతి, నాల్గువ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రూ.1500 విలువ గల బుక్స్,స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్స్,ఎగ్జామినేషన్ పాడ్స్,పెన్స్ ఇవ్వడం జరిగింది. తదనంతరం స్కూల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు అందరికి స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, రోటేరియన్ చల్లగుండ శ్రీనివాసరావు, స్కూల్ హెడ్ మాస్టర్ కొవ్వూరి ఏడుకొండలు, స్కూల్ టీచర్ వెంకట రామాంజలి పాల్గొని విజయవంతం చేశారు.

## ఆర్టీసీ అద్దె బస్సులలో వాహన చోదకుల అతిపోకడలు



**బల్లికురవ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
అద్దంకి ఆర్టీసీ డిపో పరిధిలో నడిచే అద్దె బస్సుల డ్రైవర్లు కొందరు మహిళ ప్రయాణికుల సహనానికి పరీక్షలు పెడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అద్దంకి నుండి 1008 నెంబర్ గల ఆర్టీసీ అద్దె బస్సు అద్దంకి, నరసరావుపేట, ఒంగోలు మార్గంలో తిరుగుతూ ఉంటుంది. మహిళల ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన నాటి నుండి బస్సులలో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. అయితే ఈ అద్దె బస్సు చోదకుడు పెద్ద లవ్ సింబల్‌ను తీసుకువచ్చి బస్సు అద్దాల మధ్య భాగంలో వేలాడదీశాడు. పైగా దాని మీద ఐలవ్‌యు అంటూ ప్రేమ నినాదం కూడా రాశాడు. దీంతో బస్సు ఎక్కిన వెంటనే మహిళలు, ఉద్యోగులు, బస్సులో మాకు ఈ దరిద్రం ఏందంటూ ఆ గుర్తును చూసి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్‌కు ఎన్నిసార్లు చెప్పినా తన తీరు మార్చుకోలేదంటూ దూషణలకు దిగుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇలాంటి అతి పోకడ వాహన చోదకులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎర్రబాలెం గ్రామంను పట్టించుకోండీ...





**దొనకొండ,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**
దొనకొండ మేజర్ పంచాయతీ ఎర్రబాలెం గ్రామంలో డీప్ బోర్ దగ్గర బురద. పిచ్చి గడ్డి. అలాగే గ్రామంలో కొన్ని చోట్ల వీధి లైట్లు లేక చీకటి ఉన్నది. దోమలు ఎక్కువగా ఉన్నాయి. బ్లీచింగ్. ఫాగింగ్ చేయండి. పంచాయతీ వారు

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

### - తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు



**సంతమాగులూరు , సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
ప్రస్తుతం ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభం కావడంతో రైతులు యూరియా ఎరువుల కొరతతో అల్లాడిపోతున్నారని రైతులకు ఎరువుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకుల డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర నేతల పిలుపుమేరకు మండలంలో సిపిఐ నాయకులు తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ రవి బాబు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఖాదర్‌బాషా మాట్లాడుతూ రైతులు యూరియా ఎరువు మార్కెట్లో దొరక్క ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల బాధలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే యూరియాను విడుదల చేసి రైతులకు సకాలంలో అందించాలని కోరారు.ఇదే పరిస్థితి కొనసాగితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వికసిత్ భారత్ నిర్మాణంలో ఎన్.ఎస్.ఎస్. భాగస్వామ్యం కావాలి

### - ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి



**ఒంగోలు - ప్రభాతవార్త**
దేశ నిర్మాణంలోనూ, వికసిత్‌భారత్ 2047 ఏర్పాటులోనూ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కీలక భూమిక పోషించాలని ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు.ఆంధ్రకేసరి యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సోమవారం ఆయన రిజిస్ట్రార్‌తో కలిసి పరిశీలించిన అనంతరం ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ అభినందించారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యం కాపాడటంలో ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు,సోషల్ అవేర్నెస్ క్యాంపులు, జాతీయ సమైక్యత దినోత్సవాల తో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. ప్రస్తుతం ఏ.కే.యూ పరిధిలో 58 యూనిట్లు ఉన్నాయని, మరో 60 యూనిట్లు త్వరలో అందుబాటులోకి రానున్నాయని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్‌కుమార్ వి.సి,రిజిస్ట్రార్‌లకు వివరించారు.అంతే కాకుండా ఎన్. ఎస్. ఎస్.సర్టిఫికేట్లు విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాలలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఉపకులపతి ప్రొఫెసర్‌మూర్తి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి తదితరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి తోబాటు ఎన్.ఎస్.ఎస్. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగు మందులు లేని కూరగాయలు వినియోగించుకోవాలి



**పొన్నలూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**
పురుగుమందులు లేని,సేంద్రీయ ఎరువుల తోపండించిన కూరగాయలను వినియోగించు కోవాలని ఏవో రాము అన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ఏపీసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయం వద్ద కూరగాయల స్టాల్‌ను ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రాము, యూనిట్ ఇంచార్జ్ మందాకిని మాట్లాడుతూ ప్రజలకు పోషక విలువలను పెంచే మంచి ఆహారం అందించడమే లక్ష్యంగా వారికి అవగాహన కల్పించేందుకు ఇటువంటి స్టాల్ ను ఏర్పాటు చేశామన్నారు. రోగనిరోధక శక్తి పెంచే విధంగా పురుగు మందులేని సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు, ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో రాము,జ్యోత్స్న, ఏడుకొండలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 4 రోజుల్లో అకౌంట్లోకి డబ్బులు



**దొనకొండ,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**
ఎపి ఉపాధి హామీ శ్రామికుల వేతన బకాయిలు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1,668 కోట్లు విడుదల చేసింది. 4 రోజుల్లోగా శ్రామికుల ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ నిధులతో మే 15 - ఆగస్టు 15 వరకు చెల్లించాల్సిన బకాయిలు తీరిపోతాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగిలిన చెల్లింపుల కోసం దాదాపు రూ.140 కోట్లు అవసరంఅవుతాయని తెలిపారు.బకాయిల చెల్లించాలని కేంద్రానికి రాష్ట్ర అధికారులు లేఖలు రాయగా నిధులు విడుదల చేసింది.

## ఫ్లోరోసిస్ ప్రభావం, నియంత్రణపై అవగాహన కార్యక్రమం



**పొన్నలూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**
మండలంలోని విప్పగుంట,పెద వెంకన్న పాలెం, రావులకొల్లు,ఉప్పలదిన్నె గ్రామాల లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్లోరోసిస్ నివారణ మరియు నియంత్రణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారిడాక్టర్ అనిల్ కుమార్ ప్రారంభించి విద్యార్థులకు ఫ్లోరోసిస్ ప్రభావం, నియంత్రణ గురించి వివరించారు.ఈ నెల 15 వ తేదీ నుండి ఫ్లోరోసిస్ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని, మండలపరిధిలోని అన్నిగ్రామాల్లో ఈ సర్వే వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు .పి.వి. మల్లికార్జునరావు, ఎ.రవి కిరణ్ ,ఎ.శ్రీకాంత్,అనిల్ కుమార్, సి హెచ్ ఓ భాస్కర్‌రావు, సురేష్,శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సంతనూతలపాడులో సోమవారం నాడు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు జరిగాయి. మొదట సంతనూతలపాడు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని, ఈ సందర్భంగా నినాదాలు చేశారు. తదుపరి సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో వయోజన విద్య అభ్యున్నతిపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అక్షరాస్యత ఆవశ్యకతపై అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపీవో ప్రభాకర్ రెడ్డి, డిడి జగన్‌మోహన్‌రావు తమతమ ప్రసంగాల్లో వివరించారు. ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యులుగా ఎదగాలని తద్వారా కుటుంబం అన్ని విధాల అభివృద్ధి చెందునని ఎంపీడీఓ డీఎస్పీ ప్రసాద్ తన ప్రసంగంలో కోరారు. ప్రతి వీఓఏ పది మంది నిరక్షరాస్యులను గుర్తించి ఒక వాలంటరీ టీచర్‌ను ఎంపిక చేసి వారిని విద్యా వంతులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, ఎంఈఓ డి.వెంకారెడ్డి, మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్స్ జ్యోతి, సురేఖ, పోతురాజులు, వెలుగు సీసీలు రామాంజనేయులు, వి.శ్రీనివాసులు, చెంచులక్ష్మి, సీహెచ్ శ్రీనివాసులు, ఎంఎస్ అధ్యక్షురాలు పి.మేరమ్మ, మండలంలోని వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి నాగార్జున



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
తాడేపల్లిలో సోమవారం నాడు వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జునమర్యాదపూర్వకంగా కలిశారు.సంతనూతలపాడు నియోజక వర్గంలో వైసీపీ అభ్యున్నతిపై మాజీ మంత్రి నాగార్జున మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఈ సందర్భంగా సమీక్షించారు.

## లౌకిక శక్తులను ఏకం చేయడంలో ఏచూరి నిర్విరామ కృషి


### - సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
మత సామరస్యాన్ని కాపాడేందుకుగాను లౌకిక శక్తులను ఏకం చేయడంలో సీతారాం ఏచూరి నిర్విరామ కృషి చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలంలోని మంగమూరులో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో మాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు సీపీఎం నాయకులు బంకా పద్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఏచూరి చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాబు మాట్లాడుతూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఐక్యం చేయడంలో ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు. సుమారు ఐదు దశాబ్దాల కాలం పాటు తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన రాజ్యసభ సభ్యునిగా పని చేసిన కాలంలో సమస్యలను చర్చించడంలో చాలా కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ఇతర రాజకీయ పార్టీలతో సత్సంబంధాలను కొనసాగించారన్నారు. యునైటెడ్ ఫ్రంట్ కాలంలో కనీస ఉమ్మడి ప్రణాళిక తయారు చేయడంలోనూ చాలా కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. అనంతరం యూపీఏ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ చట్టం సాధించడంలో ఏచూరిది కీలక పాత్ర అని అన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీని ఎదిరించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో చాలా కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు షేక్ మస్తాన్, మంచికలపాటి శ్రీనివాసరావు, జంగం బాబురావు, షేక్ నాగూర్‌బి, షేక్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యపదజాలంతో దూషించిన ఎస్సై వెంకటేశ్వరనాయక్‌పై చర్యలు తీసుకోవాలి

### - సీపీఎం నాయకుల డిమాండ్




**సీఎస్‌పురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
ప్రజల సమస్యల గురించి చర్చించేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లిన ప్రజా సంఘాల కార్యకర్తలను అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడికి పాల్పడిన సీఎస్‌పురం పోలీసు స్టేషన్ ఎస్సై ఎం.వెంకటేశ్వర నాయక్ పై తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలోని రేగులచెలక గ్రామానికి చెందిన ఒక రైతు సమస్య గురించి మాట్లాడేందుకు ఆదివారం పోలీసుస్టేషన్‌కు వెళ్లిన సీపీఎంపార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లుపై ఎస్సై వెంకటేశ్వర నాయక్, కానిస్టేబుల్ చంద్రనాయక్‌లు అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసే వారి వద్ద నుంచి విగ్రహం ఏర్పాటు పర్మిషన్ కోసం అంటూ రూ.2వేలు, డీజే పర్మిషన్ కోసం అంటూ రూ.20వేలు లంచం తీసుకున్నారని, ఇందులో భాగంగా మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామానికి చెందిన ఉల్లిపాయల సుబ్బరాయుడు, కోటగిరి నాగేంద్రలను కూడా 20 వేలు లంచం డిమాండ్ చేయగా వారు ఇవ్వడానికి నిరాకరించినట్లు తెలిపారు. కానిస్టేబుల్ చంద్ర నాయక్ లంచం అడిగిన విషయంపై ఆ రోజు ఊసా వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ చంద్రనాయక్‌ను నిలదీశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎస్సై వెంకటేశ్వర నాయక్, కానిస్టేబుళ్ల కక్ష సాధింపుగా ఊసా వెంకటేశ్వర్లుపై ఈ దాడికి పాల్పడ్డట్టు ఆయన తెలిపారు. తాను వెళ్లిన పని గురించి వివరించే అవకాశం కూడా ఇవ్వకుండా అసభ్య పదజాలతో దూషిస్తూ చొక్కా పట్టుకుని లాగుతూ దాడికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. పోలీసు స్టేషన్‌లో జరుగుతున్న లంచగొండితనాన్ని ఊసా వెంకటేశ్వర్లు ప్రశ్నించచమే ఎస్సై కోపానికి కారణంగా ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువు చదివి ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా పేదల పక్షాన, పేదల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న ఒక సీపీఎం కార్యకర్తపై దాడికి పాల్పడిన ఎస్సైపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్‌లో సివిల్ పంచాయతీలు చేయడం, కోర్టు పరిధిలో ఉన్న విషయాలలో పంచాయతీలు చేస్తూ ఎస్సై వెంకటేశ్వరనాయక్,సిబ్బంది అక్రమాలకు పాల్పడు తున్నట్లు ఆయన ఆరోపించారు. ఆటో కార్మికులపై కూడా దౌర్జన్యం చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ ఉన్నతాధికారులు చెబుతుంటే ఇక్కడ పోలీసులు దౌర్జన్యం చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాదికారులు జోక్యం చేసుకుని,ఎస్సై వెంకటేశ్వర నాయక్ చేస్తున్న అక్రమాలు దౌర్జన్యాలప విచారణ జరిపించాలని, ఎస్సైని అతనికి సహకరిస్తున్న చంద్రనాయక్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామన్నారు.ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు,ఎస్.తిరుపతి రెడ్డి,ఎం.రత్నారెడ్డి,ఊసా రాజ్యలక్ష్మి,రత్నం పాల్గొన్నారు.

## ముగిసిన వరాహ లక్ష్మి నరసింహుని పవిత్రోత్సవాలు



**సింగరాయకొండ,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**
మండలంలోని దక్షిణ సింహాచలంగా పేరు గాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నాలుగు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి.ఉదయం రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వార్ల మూల విరాట్లును ప్రత్యేక పూల అలంకరణ చేశారు.స్వామివారి ఉత్సవమూర్తులుకు అభిషేకాలు, హోమాలు, స్నాపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి మహాపూర్ణాహుతి, యాత్రదానం, భింబవాహనం, నివేదన, అక్షితారోపణం, ఆశీర్వచనతో విశేషపూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు.అనంతరం భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి,సిఐ హజరత్తయ్య, అర్చకులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మీనరసింహాచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు, ఉదయగిరి సుదర్శనాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



## అన్నదాత పోరును జయప్రదం చేయాలి



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
యూరియా కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు అండగా తమ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చేపడుతున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్యలు కోరారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం రైతు పోరు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ రైతు పోరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి ఆర్డీఓ ఆఫీసులో అర్జీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అన్నదాత పోరు కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ గౌస్, మన్నేపల్లి పెద్దన్న, పులి రామిరెడ్డి, బోయిన లక్ష్మయ్య, బక్క జోసెఫ్ పాల్గొన్నారు.

### పొదిలి భవిత పాఠశాలలో జన్మదిన వేడుక జరుపుకున్న చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలోని భవిత పాఠశాలలో సోమవారం అఖిలగాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు తనపుట్టిన రోజు వేడుకలను విద్యార్థుల ఆధ్వర్యంలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా వెంకట కృష్ణారావు భవిత పాఠశాల విద్యార్థులకు స్వీట్లు,అరటి పండ్లు విద్యార్థులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ భవిత పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కలుగజేస్తానని భవిత పాఠశాలను విద్యార్థుల మధ్యలో తన పుట్టిన రోజును జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దాసరి గురుస్వామి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కె.సి గుప్తా జన్మదిన వేడుకలు





**అద్దంకి , సెప్టెంబరు 8 ప్రభాతవార్త**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కే సి గుప్తా జన్మదిన వేడుకల సందర్భంగా,వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి చేస్తున్నటు వంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పేద ఆర్యవైశ్య మహిళలకు ఒకనెలకు సరిపడా సరుకులు అందజేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థమై సిమెంట్ బల్లని, వుదత్తు సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ ఊటుకూరు ఉమా అన్నపూర్ణ, రీజనల్ సెక్రటరీ ఐతరాజా, జోన్ చైర్మన్ వూదత్తు వెంకట ఆదినారాయణ, చార్టెడ్ ప్రెసిడెంట్ గ్రంధి లక్ష్మీ నాగరాజు కుమారి, ప్రెసిడెంట్ కే లావణ్య, సెక్రెటరీ ఎల్ పద్మావతి, ట్రెజరర్ తాత శిరీష, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు చీరాలలో అన్నదాత పోరు

**అద్దంకి , సెప్టెంబరు 8 ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమి రెడ్డి మంగళవారం చీరాల ఆర్డీఓ ఆఫీసు వద్ద యూరియా కొరతపై జరిగే అన్నదాత పోరు కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రైతులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## తొమ్మిది పదుల పండుటాకు గోడు విన్న చీరాల ఆర్డీవో

### - ముదుసలి సమస్యల పరిష్కారానికై సత్వర చర్యలు గైకొనాలని

### ఫోన్ ద్వారా కొరిశపాడు తహశీల్దార్‌ను ఆదేశించిన ఆర్ డి ఓ



**అద్దంకి , సెప్టెంబరు 8, ప్రభాతవార్త**
తొమ్మిది పదులసంవత్సరాల పైగా జీవించి జీవిత చరమాంకంలో కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై తిండి లేక పలు అనారోగ్య సమస్యలతో మండలంలోని ఎర్రబాలెం గ్రామానికి చెందిన సముద్రాల జయమ్మ అనే పండు ముదుసలి అనేక బాధలు పడుతుంది. ఆమెకు ముగ్గురు కొడుకులు ఉండగా రెండో కుమారుడు విద్యుదాఘాతంతో కొన్ని సంవత్సరాల క్రితం మరణించాడు, మూడో కుమారుడు కూడా అనారోగ్యంతో మరణించాడు, తన వైద్యచికిత్సల ఖర్చులకు జీవనోపాధికి గత్యంతరం లేక తన కున్న నివేశన స్థలాన్ని ఆమె అమ్మ చూపింది ఆమెకు గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు పరిహారంగా ప్రభుత్వం వారు ఆ స్థలాన్ని కేటాయించారు ఆమె రెండవ కోడలు జయంతి ఆమె కుమారుడు ఆ స్థలాన్ని ఎవరూ కొనకుండా గ్రామస్తులను జయమ్మ ను బెదిరిస్తూ పలు ఇబ్బందులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె దిక్కు లేక సోమవారం నాడు తన సమస్యల పరిష్కారానికి చీరాల ఆర్డిఓ ను ఆశ్రయించింది వయోభారంతో తన కార్యాలయం మెట్లు ఎక్కలేకపోవడంతో ఆర్డీవో స్వయంగా తన సిబ్బందితో కార్యాలయం మెట్లు దిగి ఆమె సమస్యలను పూర్తిగా ఆలకించారు స్పందించి న ఆయన వెంటనే తన చరవాణితో కోరిశపాడు తాసిల్దారుని జయమ్మ సమస్యలను పరిష్కరించడానికి కుటుంబ సభ్యులతో చర్చించి సత్వరమే చర్యలు గైకొనాలని అవసరమైతే పోలీసు వారి సహకారం కూడా తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. తమ సుదీర్ఘ కాల సమస్యలను పరిష్కరించడానికి సహృదయంతో స్పందించిన ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు కి జయమ్మ, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి కళా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**దర్శి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న కళా ఉత్సవం 2025 జిల్లా స్థాయిలో డైట్ కాలేజీ మైనంపాడులో ఈ నెల 11,12వ తేదీల్లో నిర్వహించబడతాయి. దీనికి సంబంధించిన పోస్టర్‌ను దర్శి ఎంఈఓ-1 కాకర్ల రఘురామయ్య, ఎంఈఓ2 రమాదేవి, డైట్ కాలేజీ సీనియర్ లెక్చరర్ శివ ప్రసాద్‌రెడ్డిలు ఎమ్మార్సీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘురామయ్య మాట్లాడుతూ దర్శి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్లో చదివే 9,10వ తరగతి విద్యార్థులు, కేజీబీవీ, మోడల్ స్కూల్, వెల్ఫేర్ స్కూల్లో చదివే 9 నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఆరు రకాల కళారూపాలు, 12 రకాల ఉప కళా రూపాలలో తమకు ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. హైస్కూల్ హెచ్‌ఎంలు ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థుల డేటాలను గూగుల్ ఫామ్ నింపవలసిందిగా సూచించారు. ఒంగోలు డివిజన్‌కి ఈనెల 11వ తేదీన పోటీలు నిర్వహించబడ్డాయని డైట్ అధ్యాపకులు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## ఆరోగ్య సేవలు అందించడంలో ఏఎన్‌ఎంల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనది

### - డాక్టర్ ప్రవీణ్ కుమార్





**ముండ్లమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

గ్రామాలలో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఏఎన్‌ఎంల పాత్ర ఎంతో ప్రాధాన్యత చెందిందని డాక్టర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బదిలీపై వెళ్లిన ఏఎన్‌ఎంలు, నూతనంగా వచ్చిన ఏఎన్‌ఎంలకు సోమవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో బదిలీపై పల్నాడు జిల్లాకు వెళ్లిన హెల్త్ సూపర్‌వైజర్ సీహెచ్ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎంలు ప్రియదర్శిని, సుమతి, శారద, జానకి, పద్మాంజలి, సుధలను నూతనంగా మండలానికి వచ్చిన ఏఎన్‌ఎంలను డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మధు, శంకర్, సిబ్బంది శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన వారు ఆయా గ్రామాల్లో మంచి స్ఫూర్తితో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని, నూతనంగా బాధ్యతల చేపట్టిన ఏఎన్‌ఎంలు సేవలందించడంలో ముందుండాలని, మారెళ్ళ పీహెచ్‌సీకి కాన్పులు చేయడంలో సేవలందించడంలో ఎంతో ప్రముఖమైన పేరు ఉందని, ఆ పేరును నిలబెట్టేందుకు కృషి చేయాలని కోరారు. డాక్టర్ మధు, శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో సీహెచ్ఓ నాగేశ్వరరావు చేసిన సేవలు కృషి ఎంతో ప్రాముఖ్యమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.మధు శంకర్, సీహెచ్ డి.వెంకటరావు, డిప్యూటీ హెచ్ఈఓ కేఏరాజు, హెల్త్ సూపర్‌వైజర్ ఏ.అంజమ్మ, గ్రామాల్లోని సీహెచ్ఓలు, ఆశావర్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వేములపాడు గ్రామ పంచాయతీ నందు నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ పనులను సోమవారం ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు పరిశీలించి మురుగు నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బందితో ఆయిల్ బాల్స్ వేయించి, కాలువ పూడిక తీత పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కే.ప్రకాశ్‌బాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లె, పుట్లూరివారిపల్లె, చింతగుంట, కాట్రగుంట, ఓబులరెడ్డిపల్లి, నర్సాయపల్లె గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు ఇందూ ధర్మ ప్రచారం ఇంటింటా నిర్వహించారు. ప్రచార వాహనం ద్వారా ఈ కార్యక్రమం జరిగింది. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి. దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని, అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలన్నారు. ఊరేగింపు కార్యక్రమం చేయడం జరుగుతుందని పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు, చివరిగా చివరి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ, అధ్యక్షులు, సభ్యులు టి.ఏడుకొండలు, చెన్నకేశవులు, పి.బాల రంగయ్య, ఏ.కాశి లక్ష్మి, పి.వైష్ణవి, టి.ఆదిలక్ష్మి, బి.సీతమ్మలు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో ఉచిత వైద్య శిబిరం

### - 35 మందికి వైద్య పరీక్షలు

**కొనకనమిట్ల, సెప్టెంబర్8, ప్రభాతవార్త**

మండలంలోని నాయుడుపేట ఎస్సీ కాలనీలో గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 35 మందికి వైద్య పరీక్షలు చేశారు. జలుబు జ్వర పీడితులను గుర్తించి, వారి నుంచి రక్తనమూనాలు సేకరించారు. మందులు పంపిణీ చేశారు. ఎక్కువ మందికి జలుబు, దగ్గు, నొప్పులతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఇంటింటా తిరిగి సర్వే చేయడం జరిగిందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమతెరలు విధిగా వాడాలని వైద్య అధికారి బాలయ్య సూచనలు చేశారు. సైడు కాలువల్లో ఎబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ నారాయణరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎంలు జ్యోతి, కేతుర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ ఏడీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన

### కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి దంపతులు



**పామూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు సతీమణి మాజీ ఎంపీటీసీ సభ్యులు రమాదేవి సోమవారం ఒంగోలులోని ఏడీఎం క్యాంపు ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి చిరు కానుకను బహుకరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు వారిని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందించాలని అభివృద్ధిలో భాగంగా నిధులు మంజూరు చేయించి సహకరించాలని కోరారు. అదే విధంగా ఈనెల 12వ తేదీ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలని ఆహ్వానించారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలి



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దారా నాగార్జున అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో దాదాపు 600 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు వృత్తి చేసుకుని జీవిస్తున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇప్పటికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మీన మీసాలు లెక్కిస్తుందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందరికి సంక్షేమ పథకాల అమలు చేయాలని లేని పక్షంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు టి.ఆవులయ్య మాట్లాడుతూ మండలంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటం చేయడంతో హక్కులు సాధించుకుంటామని అన్నారు. అనంతరం తహసీల్దార్ షేక్ నాగూర్ మీరాకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోన నాగయ్య, గూడూరి కొండయ్య, గోన ఆంధ్రి, కోలా యేసు, గురునాథం, రాములు, ధారా బాలసౌరి, గూడూరి జాన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపీ పోస్టర్ ఆవిష్కరణ



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కనిగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు మండలఅధ్యక్షుడు యక్కంటి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు కనిగిరి పట్టణంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ క్యాక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మండల ఎస్సీ సెల్ నాయకులు గురు ప్రసాద్, నియోజకవర్గ బూత్ కమిటీ వింగ్ డాక్టర్ కస్తాల బాలాజీ, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభారాజు, మండల బీసీ సెల్ నాయకులు మద్ది తిరుపతయ్య, వేములపాడు పంచాయతీ కన్వీనర్ గుంటక రమణారెడ్డి, మహమ్మదాపురం సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసరెడ్డి, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, ఉమ్మనపల్లి సర్పంచ్ ప్రసన్న, చెన్నయ్య, వెలుగోటి నరేంద్రారెడ్డి, గాయంవారిపల్లి పంచాయతీ కన్వీనర్ ఎట్టెం కృష్ణా, నారాయణపల్లి కాశయ్య, మౌలాలి, కటినేని క్రిష్ణ, ఎస్కే కాశీం, రామిరెడ్డి, మిణుగ రాధా, మల్లెల వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కనిగిరిలో జరిగే అన్నదాత పోరుకు తరలిరండి - గాండ్లపర్తి



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

రైతన్నలకు అండగా నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కనిగిరిలో నేడు అనగా మంగళవారం దర్శి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాత పోరులో కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పార్టీ నేతలు, రైతులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కనిగిరి టౌన్ టీడీపీ అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్‌కి ఘన సన్మానం




**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో కనిగిరి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ ఫిరోజ్‌కు ఘన సన్మానం లభించింది. ఈ సందర్భంగా కనిగిరి పీఏసీఎస్ సింగిల్ విండో చైర్మన్ అద్దంకి రంగబాబు(బ్రదర్స్), షేక్ అహ్మద్, షేక్ మున్నీర్, షేక్ నాగూర్ తదితరులు ఫిరోజ్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. నూతన టౌన్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన ఫిరోజ్‌ను పలువురు పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో టీడీపీ టౌన్ స్థాయిలో మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పామూరు టీడీపీ టౌన్ అధ్యక్షులు అమీర్ జాన్‌కి

### ఘన సన్మానం చేసిన కోడిగుంపల నాయబ్ రసూల్




**పామూరు, సెప్టెంబ్ 8, ప్రభాతవార్త**

పామూరు స్థానిక మదర్సా నందు పామూరు టౌన్ అధ్యక్షులుగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు యంగ్ డైనమిక్ లీడర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో పామూరు టౌన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కోడిగుంపల నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో సయ్యద్ అమీర్ జాన్‌కి శాలువాతో సన్మానం చేశారు. నాయబ్ రసూల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో మరెన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గౌస్ భాషా, కావేరి రసూల్, మొబీనా మౌలాలి, సలాం, షేక్ కాజా మొహిద్దిన్, షేక్ రఫీ, షేక్ నాయబ్, షేక్ బాదుల్లా, షేక్ హాజీ మస్తాన్, అబ్దుల్ రషీద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బొల్లా నరసింహారావుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మహిళా నేతలు



**పామూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

పామూరు మండల నూతన టీడీపీ మండల అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో బొల్లా మాల్యాద్రి చౌదరి తనయుడు బొల్లా నరసింహారావుకు పామూరు పట్టణ టీడీపీ మహిళ నేతలు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రజియా బేగం, షేక్ షాహిర, లూనా జబీనా, షేక్ రసూల్ బి, పలువురు టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు.

## ఏఎన్‌ఎంలను ఇతర పనులకు వినియోగించొద్దు - ఎంపీడీఓ



**వేటపాలెం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

వేటపాలెం మండల అభివృద్ధి అధికారి రాజేష్ బాబుని బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు వేటపాలెం మండల ఎంపీడీఓ రాజేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలపరిధిలో గల 19 సచివాలయాలలో పని చేయుచున్న ఏఎన్‌ఎంలు అందరికి ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులను, ప్రతి నెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన సామాజిక పెన్షన్లు తప్ప మరి ఏ ఇతర కార్యక్రమాలకు వినియోగించవద్దని ఎంపీడీఓని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఎంపీడీఓ రాజేష్ స్పందించి ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, సామాజిక పెన్షన్ల పంపిణీ మాత్రమే చేయమని, మరి ఏ ఇతర కార్యక్రమాలలో పాల్గొనవద్దని ఎవరైనా పాల్గొనమని మీకు చెప్తే నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏపీజీఈఏ వైస్ ప్రెసిడెంట్ జే.సుధాకర్, ఏఎన్‌ఎంలు డి.సునీత, షేక్ కబీరా, బి.సుప్రజ, పి.అరుణ, ఎం.రాధా తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూకే వారిచే ప్రత్యేక అవార్డు పొందిన సెయింట్ఆన్స్




**వేటపాలెం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలకు జేఎన్టీయుకే కాకినాడ వారు ప్రత్యేక అవార్డు బహుకరించారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. జేఎన్టీయూకే కాకినాడ వారి 18వ యూనివర్సిటీ ఫార్మేషన్‌డే సందర్భంగా జేఎన్టీయు కే కాకినాడ పరిధిలో గల ఇంజనీరింగ్ కళాశాలలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో 100 శాతం ఎలిజిబుల్ బ్రాంచిలలో ఎన్‌బీఏ గుర్తింపు పొందిన సందర్భంగా సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలకు ప్రత్యేక అవార్డును బహుకరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు తెలిపారు. కాకినాడ పరిధిలో 3 కళాశాలలకు అవార్డును బహుకరించగా అందులో మొదటగా సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల వారికి ఈ అవార్డును బహుకరించారని తెలిపారు. సెప్టెంబర్ 6న జేఎన్టీయూకే కాకినాడ యూనివర్సిటీ ఫార్మేషన్ డే సందర్భంగా కాకినాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీపై వైస్ చాన్సలర్ సీఎస్ఆర్ కే.ప్రసాద్ ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంకు డాక్టర్ పి.సుబ్బారావు, డైరక్టర్ ఆర్ అండ్ డి, అక్రిడిటేషన్స్) కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు



**వేటపాలెం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

వేటపాలెం జడ్పీహైస్కూల్లో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభా పరీక్ష నిర్వహించబడింది. ప్రశ్నాపత్రాన్ని ప్రధానోపాధ్యాయులు దేవర కొండ సరోజినిఆవిష్కరించగా, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణు గోపాలరావు, వి.జయంతి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. పదవ తరగతి చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొనగా, పి.మధుమిత, జి.సాయిశ్రీ, కే.గౌతమి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వేణుగోపాలరావు బహుమతులను స్పాన్సర్ చేయగా, ముఖ్య అతిథిగా ఆహ్వానించబడిన రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కుర్రా రామారావు, హెచ్ఎం డి.సరోజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవీ సుబ్బారావు, కే.సోమశేఖర్, పి.పోతురాజు, ఎల్.అంజమ్మ, రాంబాబు, జే.దేవబిక్షం, ఎం.బ్రహ్మానందరెడ్డి, జే.శ్రావణి పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు ప్లేట్లు వితరణ



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు శ్రీఅమరా వెంకటసుబ్బారావు(తండ్రి బుజ్జి మాస్టారు) రూ.2500 విలువ కలిగిన మధ్యాహ్న భోజనంకు 25 ప్లేట్లు సామాజిక సేవ కార్యకర్త ద్వారా హైస్కూల్ ఇన్‌ఛార్జ్ పాధ్యాయుడు సున్నసు కృష్ణవేణి, కడవకుదురు శ్రీనివాసరావుకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులు అందించాలంటూ వినతి



**టంగుటూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తూ టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ కొండపి నియోజకవర్గ సహ కార్యదర్శి టంగుటూరి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నూకతోటి పేరయ్య, రైతు నాయకులు ఏవీఎస్ చౌదరి, గుంతోటి ప్రసాద్, మహిళా సంఘం నాయకురాలు టి.సుశీల, హేతువాద సంఘంనాయకులు ఎంకే బేగ్, ఏంరావు, కొండ్రు భాస్కర్, చలమయ్య, గిరిజన నాయకులు మానికల రమణమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## మార్కాపురం వద్దు.. తాళ్లూరు ముద్దు

### - కైపు వెంకటకృష్ణారెడ్డి



**దర్శి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాళ్లూరు మండల కేంద్రంలో స్థానిక హైస్కూల్ సెంటర్లో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాళ్లూరు చుట్టు పక్కల గ్రామాలు ఒంగోలుకి చాలా దగ్గరగా ఉంటాయి. అసలే రైతుల కుటుంబాలు వాళ్లు మార్కాపురం జిల్లాగా ఏర్పడితే సుమారు 90 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది. జిల్లాలో ఏ చిన్న చిట్కా పనులు ఉన్నా అంత దూరం వెళ్లి రావాలంటే సామాన్లు వల్ల ఏలా అవుతుంది. అసలే రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మరి కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు మీమీ గ్రామంలో సర్వే నిర్వహణ చేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని మరలా పునర్వలోచన చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సంతకాల సేకరణను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల అధ్యక్షులు కూకట్ల వీరబ్రహ్మం, జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలేటి మహేష్, సుబ్బారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి



**పామూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ వ్యాపారస్తులు కొందరు యూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించేందుకు చూస్తున్నారన్నారు. దీంతో పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులు పండించిన పంటకు యూరియా సరిపడా అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, రాగిపాటి సూరిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 9/9/2025 12:11 AM Page 1



# ఇంద్రభూపాల్‌రెడ్డికి సన్మానం



**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండల నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన కేలం ఇంద్రభూపాలరెడ్డిని సోమవారం కనిగిరి టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు కోటాసురేష్, టౌన్ అధ్యక్షులు ఫిరోజ్ భాయ్, కర్ణాటి భాస్కర్‌రెడ్డి, బచ్చురమేష్, కమ్మ వెంకటేశ్వర్లు, గోల్డ్ అహ్మద్, అంజి, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూపాల్‌రెడ్డి వెలిగండ్ల మండల టీడీపీ అధ్యక్షునిగా నియమితులవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలపడుతుందని, కార్యకర్తలు ఉత్సాహంగా పని చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేసే కృషిలో అందరూ ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. సన్మానం అందుకున్న ఇంద్రభూపాల్‌రెడ్డి మాట్లాడుతూతమపై నమ్మకాన్ని ఉంచి అధ్యక్షపదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి, కార్యకర్తల బలోపేతానికి కృషి చేస్తానని వెలిగండ్ల మండలంలో టీడీపీని మరింత శక్తివంతం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

## కనిగిరి టౌన్ టీడీపీ అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్‌కి అభినందనలు



**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో కనిగిరి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఫిరోజ్‌కు కనిగిరి టౌన్ 2వ వార్డు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు పచ్చవ చంద్రశేఖర్, చింతలపూడి తిరుపాలు, షేక్ కరీముల్లా, ఈదరరవి, పాలూరి సత్యం, చింతలపూడి వాసు, కొబ్బరిబోండాల సుబ్బారావు, గడివేముల నారాయణ, కోమటిగుంట్ల కేశవ, త్రోవగుంట ఫిరోజ్, చెరుకూరి కాశయ్య తదితరులు పాల్గొని ఫిరోజ్‌కి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిరోజ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో కనిగిరి టౌన్‌లో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ కార్యకర్తలకు కొత్త ఉత్సాహం కలుగుతుందని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని, కార్యకర్తలతో కలిసి టీడీపీ సిద్ధాంతాలను ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

## వెలిగండ్ల టీడీపీ అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం



**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులును సోమవారం కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు అధ్యక్షులు రీటా షేక్‌ఫయాజ్, 5వ వార్డు అధ్యక్షులు బి.రామ సుబ్బారెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జీ పాలూరి సత్యం, మార్కెట్ యార్డు డైరక్టర్ కూడలి రోశయ్య, వెలిగండ్ల మండల టీడీపీ నాయకులు కర్నాటి భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు అండగా స్నేహహస్తం ట్రస్టు

### - కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో భోజన వసతి



**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్టు సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ పరమార్ధంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రసుటన కన్వీనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవ సేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు ట్రస్టు చర్యను ప్రశంసిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని వ్యాఖ్యానించారు. ట్రస్టు సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం, విద్యారంగంలోనూ సాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలందించిన ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు స్నేహితులు మీరా మొహిద్దిన్, మోహన్ కుమార్, శ్రీను, గౌస్, కాశీం పీరా, ఈర్ల విజయరామరాజు దీంతోపాటుగా స్వీట్స్ అందించిన స్వీట్ షాప్ యజమాని నర్సారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కనిగిరి టౌన్ టీడీపీ అధ్యక్షుడిగా ఫిరోజ్‌కు జనసేన నేతల శుభాకాంక్షలు



**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో కనిగిరిటౌన్ తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఫిరోజ్‌కు జనసేన పార్టీనాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, నున్న శ్రీనివాస్‌నాయుడు, రాచపూడి వెంకటేశ్వర్లు, అంజినాయుడు, దొరస్వామి నాయుడు, బ్రహ్మారెడ్డి, సతీష్, భాషా, వంశీ తదితరులు పాల్గొని ఫిరోజ్‌ను అభినందించారు.

## కనిగిరి మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఏడీఎంను కోరిన వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు



**కనిగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలపర్తి రమాదేవి సోమవారం ఒంగోలులో మార్కెటింగ్ ఏడీఎంను మర్యాద పూర్వకంగా కలిసి కనిగిరి మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయించి సహకరించాలని కోరారు. అలాగే ఈనెల 12న జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## దర్శి మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని ఎమ్మార్వోకు వినతి



**దర్శి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
దర్శి మండల అభిప్రాయాలను ప్రభుత్వం సర్వే చేసి నిర్ణయ తీసుకోవాలి. త్వరలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో దర్శి పట్టణంలో సంతకాల సేకరణ నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని ఎక్కువగా రైతు కుటుంబాలు ఉండడం వలన జిల్లాకి చిన్న పని ఉన్న వెళ్లి రావాలి అంటే ఒక రోజు అంతా సమయం పడుతుంది. ఈ కార్యక్రమంలో నాతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, దర్శి పట్టణ అధ్యక్షుడు పొలేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రవణా నక్షత్ర వేడుకలు





**సంతనూతలపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం నాడు ఘనంగా శ్రవణా నక్షత్ర వేడుకలు జరిగాయి. ఆలయ అర్చకులు పరాంకుశం అజయ్‌బాబు చార్యులు పి.ప్రసాద్ చార్యులు ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఉభయ దాతలుగా ఎనికపాడుకు చెందిన అప్పల జగదీష్, గుమ్మలంపాడుకు చెందిన వెల్లంపల్లి నాగార్జున దంపతులు వ్యవహరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఈ వేడుకలను పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు



**ముండ్లమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని బసవపురం గ్రామంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సీఐ రవిబాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీల్లో బసవపురం గ్రామంలో కూడా మూడు షాపులను లక్ష్మీ ట్రేడర్స్, శ్రీలక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్, శ్రీ వెంకట సాయి తేజ ట్రేడర్స్ తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలు స్టాక్ రిజిస్టర్లు సరిగా లేనందున అదే విధంగా స్టాక్ బోర్డు రాయలేని కారణంగా యూరియా నియంత్రణ చట్టం 1985 క్లాస్ 28 1 డి ప్రకారం డీఏపీ 450 బస్తాలు మొత్తం 6.14 లక్షలు అదే విధంగా 20.20.0.13 ఎరువు 343 బస్తాలు 4.63లక్షలు విలువ గల ఎరువుల మొత్తం 10.77 లక్షల రూపాయల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏవో శివనాగ ప్రసాద్ మండల వ్యవసాయాధికారి తిరుమలరావు, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్‌లపై విద్యార్థులకు అవగాహన



**దర్శి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల దర్శిలో సైబర్ క్రైమ్అనే అంశంమీదకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నేషనల్‌సెక్యూరిటీ కౌన్సిలర్ కే.ప్రదీప్ కుమార్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ మీద అవగాహన కలిగించారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి చెప్తూ అలా మోసాలు జరగకుండా విద్యార్థులుగా ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు. విద్యార్థులతో ప్రాక్టికల్‌గా సైబర్ నేరగాళ్లు ఎలా మోసం చేస్తారు చూపించారు. సాధారణంగా సైబర్ నేరగాళ్లు మన మొబైల్‌కి లింకులు, ఓటీపీలు, ద్వారా హాకింగ్ చేసే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రభుదాస్, ఆంగ్ల అధ్యాపకుడు, డాక్టర్ ఏ.నగేష్, కంప్యూటర్ అధ్యాపకులు కే.రవీంద్ర, తెలుగుఅధ్యాపకులు గంధంవేణు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరును జయప్రదం చేయండి - కరణం వెంకటేష్



**చీరాల టౌన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల బ్లాక్ మార్కెట్ విక్రయాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతుల సమస్యలకు అండగా నేడు జరగనున్న అన్నదాత పోరు కార్యక్రమంను జయప్రదం చేయాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కరణం వెంకటేష బాబు అన్నారు. రామ కృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో సోమవారం చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ కరణం వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్‌బాబు మాట్లాడుతూ కార్యక్రమం ముందుగా చీరాల పట్టణంలోని ముక్కోణం పార్కు సెంటర్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభమై, అనంతరం ర్యాలీగా చీరాల ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి ఆర్డీఓకు వినతిపత్రం సమర్పిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సోదరులు, ఇతరులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేష్‌బాబు పిలుపునిచ్చారు.

## అన్నదాత పోరును జయప్రదం చేయండి - పోస్టర్ ఆవిష్కరణ



**సింగరాయకొండ, సెప్టెంబర్8, ప్రభాతవార్త**
రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళవారం నిర్వహించనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, కొండేపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆదిమూలపు సురేష్ రైతులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరుపోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీవో కార్యాలయాల వద్ద రైతులు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వారికి తగిన గిట్టుబాటు ధరతో పాటు నష్టపరిహారం కల్పించేందుకు పార్టీ కృషి చేస్తోందని వివరించారు. యూరియా కొరత రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, మాజీ వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మయ్య హత్య కేసును చేదించిన పోలీసులు



**బేస్తవారిపేట సెప్టెంబర్ 8. సెప్టెంబర్**
4వ తేదీన దారుణ హత్యకు గురైన కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన గాలి బ్రహ్మయ్య హత్య కేసును పోలీసులు చేదించారు... బేస్తవారిపేట మండలంలో స్థానిక పోలీస్‌స్టేషన్ నందు డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి హత్య చేయబడిన వారి వివరాలు తెలిపారు... దర్గా గ్రామానికి చెందిన వెంకట సాయి తేజ మృతుడు గాలి బ్రహ్మయ్య ఇద్దరూ మంచి స్నేహితులుగా ఉండేవాళ్ళు ఈ మధ్యకాలంలో హత్య చేసిన వ్యక్తి రవి గ్రామంలో ఒక అమ్మాయిని ఇష్టపడి ఉన్నాడు రవి ఇష్టపడిన అమ్మాయికి మృతుడు బ్రహ్మయ్య తాను తాగుబోతు అని తిరుగుబోతు అని అవమానించే మాటలు అమ్మాయి దగ్గర చెప్పినందుకు కక్ష పెంచుకున్న రవి బ్రహ్మయను ఎలాగైనా అంతం మొందించాలని నిర్ణయించుకున్నాడు నిర్ణయించుకున్న రోజే రాళ్లలో ఒక కత్తిని దాచిపెట్టి బ్రహ్మయను అక్కడికి పిలిపించి ఇద్దరు మద్యం సేవించిన అనంతరం ప్రేమ ప్రస్తావన రావటంతో మరల ఇద్దరి మధ్యన గొడవ జరిగింది ఇదే అదునుగా చూసుకున్న రవి బ్రహ్మయ్యను అంతమొందించాలని వారి స్నేహితులైన ఇద్దరు మైనర్ వ్యక్తులను పథకం ప్రకారమే వీరు మద్యం సేవిస్తున్న ప్రదేశానికి కొద్దిగా దూరంలో ఉండగా గొడవ ఎక్కువ అవుతున్న క్రమంలో ఇద్దరు మైనర్లు వెళ్లి బ్రహ్మయ్యను రాయితో తల పైన కొట్టి కత్తితో గుండెల పైన ఆరుసార్లు పొడిచి చంపారు మృతదేహాన్ని అక్కడే ఉంచితే ఉదయాన్నే గ్రౌండ్ కు వాకింగ్కు వచ్చిన వాళ్ళు చూస్తారని పక్కన కొద్ది దూరంలో ఉన్న చెట్టు దగ్గరికి లాక్కొని వారి ద్విచక్ర వాహనంలో ఉన్నటువంటి పెట్రోల్ తీసి బ్రహ్మయ్య మృతదేహం పై పోసి నిప్పు పెట్టారు సాక్ష్యాలను సినిమా స్టైల్ లో మాయం చేయాలని ప్రయత్నించారు బ్రహ్మయ్య మొబైల్ ఫోను నేరానికి ఉపయోగించిన వస్తువులు కూడా బయటకు రాకుండా కత్తిని ఫోను ను సమీపంలోని ఉప్పవాగులు పడేసినారు కంభం సీఐ బేస్తవారిపేట పి ఎస్ సిబ్బంది విచారణలో భాగంగా రవి అతనికి సహాయంగా వచ్చిన ఇద్దరు మైనర్ల ను జంగం బొట్ల కృష్ణాపురం రైల్వే గేటు వద్ద రవిని అదుపులోకి తీసుకున్నా అనంతరం పోలీసులు తమదైన శైలిలో దర్యాప్తు ప్రారంభించగా వాస్తవాలు తెలిపారు ఈ హత్య కేసును త్వరగా చేదించిన సీఐ మల్లికార్జున ఎస్ఐ రవీంద్రారెడ్డి ని పోలీస్ సిబ్బందిని మార్కాపురం డిఎస్పి నాగరాజు అభినందించారు ఈ కార్యక్రమంలో కంభం ఎస్సై నరసింహారావు సిఐ మల్లికార్జున బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి పాల్గొన్నారు

## రైతులకు ఎరువులు సబ్సిడీపై అందించాలి - సీపీఐ విజ్ఞప్తి



**దర్శి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
రాష్ట్రంలో యూరియా డీఏపీ కొరత లేకుండా చూడాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి కోరారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దర్శి ఎంఆర్‌ఓకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకొని రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. సచివాలయాల ద్వారా రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. కొత మంది దళారులు యూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు, సీపీఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో బెదిరించాడని వన్‌టౌన్‌లో ఫిర్యాదు

**చీరాల టౌన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
వ్యక్తితో వాదనకు దిగి కత్తితో బెదిరించి ఓ వ్యక్తి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన పట్టణంలోని కృష్ణ వైన్ షాపులో ఆదివారం రాత్రి జరిగింది. ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాల మేరకు గొర్రెముచ్చు శ్యామ్ అనే యువకుడు మద్యం సేవించేందుకు వైన్ షాపుకు వచ్చి అకారణంగా తనతో గొడవ పడ్డాడని అన్నారు. ఇదేంటని ప్రశ్నించినందుకు తోటి సిబ్బందితో కూడా వాదన చేస్తూ వెంటనే బయటకు వెళ్లి తన ద్విచక్ర వాహనంలో ఉన్న కత్తిని తీసుకుని వచ్చి పొడిచేస్తానని తనను బెదిరించాడన్నారు. విషయం గమనించిన తోటి సిబ్బంది వెంటనే అప్రమత్తమై అతని భారి నుండి కాపాడారన్నారు. కాగా బెదిరింపుకు పాల్పడిన వ్యక్తి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయారు. బాధితుడు సోమవారం జరిగిన విషయం గురించి ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా గతంలో కూడా సంఘం థియేటర్ వద్ద ఓ చిరు వ్యాపారిని ఇదే శైలిలో బెదిరించినట్లు పోలీసులకు తెలిపారు.

# షేక్ బాబుని పరామర్శించిన మేరుగ, చుండూరి



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామ వైఎస్సార్‌సీపీ అభిమాని షేక్ బాబు కొద్ది రోజులుగా అనారోగ్యంతోబాధపడుతున్నాడు. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడుమండలపార్టీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, రాష్ట్ర మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి కంచర్ల సుధాకర్‌రావు, జిల్లారైతు విభాగం అధ్యక్షులు మారెళ్ల బంగారుబాబు, రాష్ట్ర వికలాంగుల విభాగం సెక్రటరీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు పోలినేని కోటేశ్వరరావు, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, మండల ఉపాధ్యక్షులు కాటూరి ఆదయ్య, అమ్మనబ్రోలు సర్పంచ్ బత్తుల రవీనా, ఘట్టమనేని అశోక్, రజాక్ బేక్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ గురుకులం మంత్రి డోలా, ఎమ్మెల్యే కందులలు ఆకస్మిక తనిఖీ



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**
మండలంలోని వెలిగొండ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను సోమవారం రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొద్దిసేపు మంత్రి ముచ్చటించారు. వసతులు, మెనూ సక్రమంగా ఇస్తున్నారా లేదా అని విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. ఆవరణ ప్రాంతాన్ని తొలుత పరిశీలించారు. వీరితో పాటు యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాథ్, మార్కాపురం ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున, ప్రిన్సిపాల్ ఇబ్రహీం, అధ్యాపకులు ఉన్నారు.


**కొత్తపల్లి గ్రామపంచాయతి దర్శి మండలం, ప్రకాశం జిల్లా**
**టెండర్- కం- బహిరంగ వేలం ప్రకటన**

ఆర్.ఓ.సి నెం - 02/2025 తేది :08.09.2025

ప్రకాశం జిల్లా దర్శి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతి పరిధిలో గ్రామపంచాయతి చేపల చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకొనుటకుగాను 202526,202627 మరియు 202728 అనగా మూడు సంవత్సరములకు టెండర్‌కంబహిరంగ వేలం తేదీ 15.09.2025 న ఉదయం 10.00 గంటల నుండి మద్యాహ్నం 3.00 గంటల వరకు శ్రీయుత జిల్లా పంచాయతి అధికారి వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షంలో కొత్తపల్లి గ్రామ సచివాలయం వద్ద టెండర్‌కంబహిరంగ వేలం పద్దతి ద్వారా జరపబడును.

షరతులు:
1. కొత్తపల్లి గ్రామ సచివాలయం వద్ద అదే రోజు రూ 1000/లు చెల్లించి ఉదయం 10.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల లోపు టెండర్ ఫారం పొందవలెను.
2.పూర్తి చేసిన టెండర్ షెడ్యూలు ఫారం ఆదేరోజు మద్యాహ్నం 1.00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడును.
3.సీల్డు టెండర్ కం షెడ్యూలు ఫారం తో రూ 5,50,000/లు ఏదైన బ్యాంక్ నుండి పంచాయతి కార్యదర్శి ,గ్రామపంచాయతి, కొత్తపల్లి పేరు మీద డి.డి తీసి జతపరచవలెను
4.బహిరంగ వేలములో పాల్గొనేవారు దరావత్తు క్రింద రూ 5,50,000/లు ముందుగా చెల్లించి వేలములో పాల్గొనవలెను.
5.టెండరుకం వేలములో పాల్గొనువారు రూ. 6,00,000లకు సాల్వెన్సీ సర్టిఫికేటు సమర్పించవలెను.
6. ప్రభుత్వ మద్ధతు ధర రూ.20,70,000/ రాని యెడల టెండరు కం బహిరంగ వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు పంచాయితీకి పూర్తి అధికారము కలదు.
7.టెండరులోగాని లేదా బహిరంగ వేలములోగాని ఏది హెచ్చు మొత్తము అయినచో దానిని మాత్రమే స్వీకరించబడును.
8.పాటకు చెల్లించు ధరావత్తును చివరి సంవత్సరము కిస్తీలో జమచేసుకొనబడును.
9.టెండు కం బహిరంగవేలంపాటలో వచ్చిన హెచ్చు మొత్తమును మూడు సమాన కిస్తీలుగా విభజించి ఏ సంవత్సరము కిస్తీ ఆ సంవత్సరము జూలై నెల మొదటి వారంలో చెల్లించి చెరువులో చేపపిల్లలను వేసుకొనవలెను. అట్లు చెల్లించనిచో వారి టెండరు కం బహిరంగ వేలం పాటను రద్దుచేసి తిరిగి వేలం పాటను నిర్వహించబడును.మరల జరుగు వేలం పాటలో తక్కువ మొత్తమునకు వచ్చిన ఎడల నష్టమును మొదటి పాటదారుని నుండి వసూలు చేయబడును.
10. రైతుల ప్రయోజనమునకు ఎటువంటి నష్టము కలిగించరాదు.
11. టెండరు కం బహిరంగ వేలంపాట జరిగిన 15 రోజులలో మొదటి సంవత్సరము కిస్తీ చెల్లించి పంచాయితీ వారికి స్టాంప్ మరియురిజిస్ట్రేషన్ చట్టము ప్రకారం పంచాయితీ వారికి రిజిష్టర్ చేయవలెను.
12.ప్రకృతి వైపరీత్యముల వలనకానీ మరియు ఏ ఇతర కారణముల వలనగానీ చెరువులోని చేపలకు నష్టము కలిగినచో ఆ నష్టమునకు పంచాయితీ వారికి ఎటువంటి బాధ్యత లేదు. అన్నియు పాటదారుడే భరించనవెను.
13.ప్రకృతి వైపరీత్యముల వలన నష్టము వాటిల్లినచో వేలం కాలపరిమితి పొడిగించుటకుగాని సదరు మొత్తం వేలంపాట కిస్తీ రద్దుపరుచుటగాని వీలుపడదు.
14. వేలం యొక్క కాలపరిమితి 202526,202627 మరియు 202728 అనగా 3 సంవత్సరములు అనగా తేది 30.07.2025 నుండి 30.07.2028వరకు అనగా మూడు సంవత్సరములకు మాత్రమే.
15.ప్రకృతి వైపరీత్యముల వలన జరిగిన నష్టములకు గ్రామ పంచాయితీ ఎలాంటి నష్టపరిహారం చెల్లించదు.
16.కిస్తీని పూర్తిగా పంచాయితీ షరతులమేరకు చెల్లించి పంచాయితీ కార్యదర్శిగారి లిఖితపూర్వకమైన ఉత్తర్వులు పొంది చెరువులో చేపలను పెంచుకొనవలెను.
17.పంచాయితీకి బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు.
18.హెచ్చుపాటదారు ఇన్స్యూరెన్సు చేయించుకొనవలెను.
19. టెండరు షరతులు మిగతా వివరములు కార్యాలయము పనిచేయువేళలో వచ్చి తెలుసుకొనవచ్చును.

సం/ శ్రీమతి కొప్పోలు ఝాన్సీరాణి
పంచాయతి కార్యదర్శి,
కొత్తపల్లి గ్రామపంచాయతి, దర్శిమండలం.
ప్రకాశం జిల్లా సెల్: 7093529586

బట్టు రామారావు
సర్పంచ్, కొత్తపల్లి గ్రామపంచాయతి,
దర్శిమండలం, ప్రకాశం జిల్లా
సెల్: 8317683419

9-9Pg5 9_9-9Pg5.qxd 9/8/2025 10:17 PM Page 1



# అమెరికాకు మిత్రుడైనా భారత్‌కు శత్రువే!

## ప్రధానిమోడీపై ఎఐసిసి చీఫ్ ఖర్గే విసుర్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోడీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోడీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోడీ ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. మీరు మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలనురక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీస్నేహం ద్వితీయంఅని ఆయననొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు. సవరించిన జిఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జిఎస్టీ శ్లాబులను సవరించారని ఆయన పేర్కొన్నారు. చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోడీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోడీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోడీమద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్‌అధ్యక్షుడు. దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహంలేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడంద్వారా భారత్‌అంతర్జాతీయ ఖ్యాతిని మోడీదెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారని ఆరోపించారు. బీహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించారు. మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. ఓట్ల చోరీ అంశం కూడా మా ప్రధాన ఎజెండా అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనినిర్ణయించడం మంచిదేననితెలిపారు. మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది.



## రష్యాపై రెండోదశ ఆంక్షలు విధించేందుకు మేం రెడీ

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. క్రెమ్లిన్ నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై రెండో దశ ఆంక్షల ప్రభావం పడనున్నట్లు వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రష్యా నిన్న భీకర దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో కీవ్‌లోని కీలకమైన ప్రభుత్వ సముదాయాన్ని మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈ దాడి తర్వాత ట్రంప్ నుంచి రెండో దశ ఆంక్షల ప్రకటన వెలువడింది. రష్యా దాడి నేపథ్యంలో వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు ట్రంప్‌కు పలు పశ్నలు సంధించారు. రష్యా లేదా చమురు కొనుగోలు చేసే దేశాలపై చర్యలు తీసుకుంటారా అని అధ్యక్షుడిని ప్రశ్నించారు. దీనికి 'అవును, అందుకు సిద్ధంగా ఉన్నాం' అంటూ ట్రంప్ సమాధానమిచ్చారు. యుద్ధం ఆపి, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు వచ్చేలా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి తెచ్చే వ్యూహంలో భాగంగా, ఆ దేశం నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్న దేశాలపై మరోసారి సుంకాలతో పాటు ఆంక్షలను విధించాలని వాషింగ్టన్, దాని యూరోపియన్ మిత్ర దేశాలు యోచిస్తున్నట్టు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా, యూరోపియన్ యూనియన్లు జోక్యంచేసుకుని రష్యన్ చమురు కొనుగోలుచేసే దేశాలపై ఆంక్షలు, టారిఫ్‌లు విధించగలిగితే రష్యన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోవడమే కాక, అది రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలకు తీసుకువస్తుందని ఆయన అన్నారు.

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో అదానీ 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ విద్యుత్ రంగంలో ముఖ్యంగా పునరుత్పాదక శక్తి, ఉత్పత్తి, పంపిణీలో 2032 వరకు దాదాపు 60 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 14.2 గిగావాట్లనుంచి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 50 గిగా వాట్లకు పెంచడానికి 2030 నాటికి గ్రూప్ 21 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్లాన్ చేస్తోందని పెట్టుబడిదారుల ప్రజెంటేషన్‌లో అదానీ పవర్ తెలిపింది. అదానీ గ్రూప్‌లో భాగమైన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ యుటిలిటీస్కేల్ గ్రిడ్‌కనెక్ట్ చేయబడిన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తుంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ ద్వారా ట్రాన్స్‌మిషన్, పంపిణీ సామర్థ్యాలను నిర్మించడంలో ఈ గ్రూప్ 17 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. పవర్ డొమైన్‌లోని వివిధకోణాల్లో అంటే పవర్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, స్మార్ట్ మీటరింగ్, కూలింగ్ సొల్యూషన్స్‌లో ఉనికిని కలిగి ఉన్న ఒక బహుళ సంస్థ. ఈ ఏడాది మార్చి 31 నాటికి 19,200 కి.మీ.గా ఉన్న భారతదేశపు పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి, 2030 ఆర్థిక సంవత్సరం నాటికి 30,000 కి.మీ.ల ట్రాన్స్‌మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కంపెనీ చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో 17.6 బిజూగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 41.9 గిగా వాట్లకు పెంచుకునేందుకు, 2032 ఆర్థిక సంవత్సరంనాటికి అదానీ పవర్‌ద్వారా 22 బిలియన్ డాలర్లు



పెట్టుబడి పెట్టాలని గ్రూప్ చూస్తోంది. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు, ఇది గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, తమిళనాడులలో విస్తరించిఉన్న సామర్థ్యాలతో, గుజరాత్‌లో 40 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కలిగిఉంది. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్ మార్కెట్లలో ఒకటిఅని అదానీగ్రూప్ తెలిపింది. ఇక్కడ మొత్తం స్థాపిత సామర్థ్యం 11 శాతం వృది ఉంటుందని, 2025లో 475 గిగావాట్లనుండి 2032నాటికి 1,000గిగావాట్లకి చేరుకుంటుందని అంచనా.

## అమెరికా స్టోర్లలో దేశం పరువుతీస్తున్న భారత్ మహిళలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికాలోని ప్రముఖ 'టార్గెట్' సూపర్ మార్కెట్లలో భారతీయ మహిళలు షాప్‌లిఫ్టింగ్ చేస్తూ పట్టుబడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. పోలీసుల బాడీక్యామ్‌లలో రికార్డయిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ సందర్భంలో భారత్‌లో దొంగతనాలు చేయడానికి అనుమతి ఉందా అని ఓ పోలీస్ అధికారి అడిగిన ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఇల్లినాయిస్‌లోని ఓ టార్గెట్ స్టోర్‌లో సుమారు రూ. 1.1 లక్షల విలువైన సరుకులతో ఓ భారతీయ మహిళ పట్టుబడింది. ఆమె ఏడు గంటలకు పైగా స్టోర్‌లోనే గడిపి, చివరకు బిల్లుచెల్లించకుండా కార్ట్‌తో బయటకు వెళ్లేందుకు ప్రయత్నించింది. సిబ్బంది సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను ప్రశ్నించారు. ఆ సమయంలో ఆమె, నన్ను క్షమించండి. నేను ఈ దేశానికి చెందినదాన్ని కాదు. ఇక్కడ ఉండనని వేడుకుంది. దీనికి స్పందించిన ఓ అధికారి, అయితే భారత్‌లో దొంగతనాలు చేయొచ్చా నేనలా అనుకోవడం లేదు అని ఘాటుగా ప్రశ్నించారు. అనంతరం ఆమెకు బేడీలు వేసి స్టేషన్‌కు తరలించారు.

ఈ ఏడాది జనవరి 15న జరిగిన మరో ఘటనలో, గుజరాతీ మాట్లాడే మరో భారతీయ మహిళ ఇలాగే టార్గెట్ స్టోర్‌లో పట్టుబడింది. పోలీసుల విచారణ సమయంలో ఆమె తీవ్రంగా ఏడుస్తూ, ఉక్కిరిబిక్కిరైంది. దీంతో పోలీసులు ఆమెను శాంతపరిచే ప్రయత్నం చేశారు. తాను తీసుకున్న వస్తువులను తిరిగి అమ్ముకోవడానికి ఈ పని చేసినట్టు ఆమె అంగీకరించింది.

## బిజెపి ఎంపీ సోదరికీ తప్పని గృహహింస



### అత్తింటి వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

**లక్నో, సెప్టెంబరు 8:** ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు గృహహింస తప్పడం లేదు. అత్తింటి వారి అకృత్యాలను నిలదీసినందుకు చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఎలాగైనా వదిలించుకోవాలని ఆమెను బజార్లోకి గుంజి అందరూ చూస్తుండగా కర్రలు, లాఠీలతో కొడుతున్నారు. గత కొన్ని నెలలు ఇది జరుగుతున్నా చుట్టుపక్కల వారు చోద్యం చూస్తున్నారే తప్ప అడ్డుకోలేకోకపోవడం గమనార్హం. వేధింపులు ఆగకపోవడంతో బాధితురాలు కేసు పెట్టడంతో వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ బిజెపి ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్ సోదరి రీనా రాజ్‌పుత్‌కు 17 ఏండ్ల క్రితం ఇటా జిల్లా రాణి అవంతిబాయి నగర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఓ కూతురు ఉన్నది. అయితే గత కొంతకాలంగా రీనా రాజ్‌పుత్‌పై అత్తింటివారు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగా ఆమె స్నానం చేస్తుండగా మామ, బావ కలిసి రహస్యంగా వీడియో తీశారు. గుర్తించిన ఆమె వారిని ప్రశ్నించడంతో మామ ఆమెను తుపాకీతో కొట్టాడు. అతనినుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, తన బావమరిది వీధిలో ఇనుప రాడ్‌తో విచక్షణా రహితంగా కొట్టాడు. ఓపిక నశించిన ఆమె వారి అకృత్యాలను నిలదీయడంతో ఆగ్రహించిన మామ ఇంట్లో నుంచి బయటకు గుంజుకొచ్చి కర్రతో తీవ్రంగా కొట్టారు. దీంతో ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించారు. లాఠీలు, కర్రలతో తరచూ కొడుతున్నారని, తన కూతురిని కూడా హింసించారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి హానీ జరగకుండా చూడాలని అధికారులను కోరారు. కాగా, బాధితురాలు అధికార పార్టీకి చెందిన ఎంపీ కావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.

## తేజస్వి భార్య ఒక జెర్సీ ఆవులాంటిది!

### సొంతపార్టీ ఎమ్మెల్యే రాజ్ వల్లభ్ యాదవ్ విమర్శలు

**పాట్నా, సెప్టెంబరు 8:** బీహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) మాజీ ఎమ్మెల్యే రాజ్ బల్లభ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీని ఉద్దేశించి ఆయనచేసిన జెర్సీ ఆవు అని చేసిన వ్యాఖ్య రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. నార్దిగంజ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాజ్ బల్లభ్ మాట్లాడుతూ తేజస్వి యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. తేజస్వి యాదవ్ మన కులం అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటే బాగుండేది. సమాజంలోని ఓ బిడ్డకు మేలు జరిగేది. కానీ ఆయన హర్యానాపంజాబ్ నుంచి ఎవరో ఒకరిని తీసుకొచ్చారు, ఆమె ఓ జెర్సీ ఆవులా ఉందఅని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆర్జేడీ మహిళావిభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవాడాలో జిల్లా ఆర్జేడీ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుసింగ్ నేతృత్వంలో నిరసన చేపట్టారు. సద్భావనా చౌక్ వద్ద రాజ్ బల్లభ్ యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రేణు సింగ్ మాట్లాడుతూ.. తేజస్వి భార్య రాజశ్రీని జెర్సీ ఆవు అని పిలవడం ద్వారా రాజ్ బల్లభ్ యాదవ్ కేవలం ఆమెను మాత్రమే కాదు, యావత్ మహిళా లోకాన్నే అవమానించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం అని హెచ్చరించారు. మహిళల పట్ల అవమానాలను భారతదేశం సహించదంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. గతంలో ఆర్జేడీలో ఉన్న రాజ్ బల్లభ్ యాదవ్‌కు వివాదాస్పద చరిత్ర ఉంది. 2016లో బాలికపై అత్యాచారం కేసులో ఆయన జైలుకు వెళ్లారు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించారు. అయితే, ఇటీవలే పట్నా హైకోర్టు ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది.

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు అవసరమే



### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, సెప్టెంబరు 8:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. మాస్కో-కీవ్ మధ్య సంధి కుదిర్చేందుకు భారత్ దౌత్య యత్నాలు చేస్తున్నా ఆయన నుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'రష్యాతో వ్యాపార లావాదేవీలు చేస్తున్న దేశాలపై టారిఫ్‌లు విధించడం సరైన చర్యే' అని పేర్కొన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ తియాంజెన్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అలాస్కాలో ట్రంప్-పుతిన్ చర్చలు విఫలమైన నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రకటన వెలువడటం గమనార్హం. నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హస్సెట్ మాస్కోపై మరిన్ని సరికొత్త ఆంక్షలు విధిస్తారని వెల్లడించారు. 'ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో సహకరించే వారిపై ఆంక్షలు అమలయ్యేలా చూసే బాధ్యత మాదే. ఉదాహరణకు భారత్ ఇంకా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఆంక్షల స్థాయి.. వాటిని విధించిన సమయంపై ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా మాట్లాడుకొంటారు' అని పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని భారత్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోడీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెల రెండో వారంలో పుతిన్‌తో భేటీకి ముందు ఉక్రెయిన్ అధినేతతో మాట్లాడారు. 'ఉక్రెయిన్‌కు సంబంధించి ఇటీవలి పరిణామాలపై జెలెన్‌స్కీతో మాట్లాడి, ఆయన అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించడంపై భారత్ స్థిరమైన వైఖరి గురించి తెలియజేశారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉంది' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. తామిద్దరం కీలక అంశాలపై వివరంగా చర్చించినట్లు జెలెన్‌స్కీ సైతం పేర్కొన్నారు. అయినా ఆయన నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.



## సోషల్ మీడియా నిషేధంపై నేపాల్‌లో తీవ్ర ఆందోళనలు

### ఇరవై మంది మృతి

**కఠ్మాండూ, సెప్టెంబరు 8:** నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధం హింసకు దారి తీసింది. సోమవారం కెపి శర్మఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 20మంది ప్రాణాలుకోల్పోగా.. 300 మందికి పైగా గాయపడ్డారు. ఆందోళనకారులు నేపాల్ పార్లమెంట్ వద్ద దూసుకొస్తున్న క్రమంలో భద్రతా దళాలతో ఘర్షణ జరిగింది. దీంతో కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేలమంది యువతతో కఠ్మాండూ జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్కచేయలేదు. గడువులోపల కమ్యూనికేషన్లు, సమాచార సాంకేతిక శాఖ వద్ద రిజిస్టర్ కానందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్, ఎక్స్, రెడిట్, లింక్డిన్ వంటి సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం గత గురువారం నిషేధం విధించింది. ఈ మాధ్యమాలు ఆగస్టు 28 నుంచి ఏడురోజుల్లోగా రిజిస్టర్ కావాల్సి ఉంది. ఈ గడువు బుధవారం రాత్రి తీరిపోయినా అవి రిజిస్టర్ కాలేదు. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపో లైవ్ మాత్రం రిజిస్టర్ అయ్యాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేశాయి. వాటికి ఆమోదం తెలిపే ప్రక్రియ నడుస్తోంది. ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధం వల్ల చదువు కోసమో, సంపాదన కోసమో విదేశాల్లో ఉంటున్న 70 లక్షల మంది నేపాలీ యువత స్వదేశంలో కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో సంభాషించే అవకాశం కోల్పోతారు. ప్రభుత్వ నిషేధం భావప్రకటన, పత్రికా స్వేచ్ఛకు భంగకరమనీ, రాజ్యాంగ భరోసా ఇచ్చిన సమాచార హక్కునూ కాలరాస్తోందని నేపాల్ పాత్రికేయుల సమాఖ్య విమర్శించింది.

## స్థానికుల భుజాలపై ఎక్కి ఎంపి వరద ప్రాంతాల పర్యటన!

**కతిహార్(బీహార్), సెప్టెంబరు 8:** కుండపోత వర్షాలతో బీహార్‌లోని కతిహార్‌జిల్లా అతలా కుతలమైంది. ఎడతెగని వర్షాలవల్ల అక్కడి లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ తారీఖ్ అన్వర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం వివాదాస్పదమైంది. ఎంపీ వరద నీటిలో దిగకపోవడంతో గ్రామస్థులు వీపులపై మోసుకెళ్లిన విడియోలు వైరల్ అయి రాజకీయ పార్టీలకువిమర్శనాస్త్రాలు లభించాయి. అయితే ఆ విమర్శలను కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. ఎంపీకి అస్వస్థతగా ఉండటంతో గ్రామస్థులు మోసుకెళ్లారని వ్యాఖ్యానించింది. తారీఖ్ అన్వర్ కతిహార్ ఎంపీగా వ్యవహరిస్తున్నారు. వరదలు రావడంతో పరిస్థితిని పరిశీలించేందుకు రెండ్రోజులపాటు ఆయన తన నియోజకవర్గంలో పర్యటించారు. అందుకోసం పలు రకాల రవాణా సౌకర్యాలను వినియోగించారు. ట్రాక్టర్, పడవలో వెళ్లి వరద బాధితులను కలిశారు. ఈ సందర్భంగా ఓ చోట బురదగా ఉండటంతో గ్రామస్థులు ఆయనను వీపులపై మోసుకెళ్లారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. ఈ వీడియోపై కతిహార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ యాదవ్ స్పందించారు. ఎంపీ అన్వర్‌కు ఆరోగ్యం బాగాలేదు కాబట్టే గ్రామస్థులు మోసుకెళ్లారనిచెప్పారు. తాము ట్రాక్టర్, బోటు, బైకులపై గ్రామాల్లో పర్యటించామని తెలిపారు. ఒకచోట బురద కారణంగా తాము ప్రయాణిస్తున్న ట్రక్ నిలిచిపోయిందని, అక్కడి నుంచి

## సంక్షిప్తంగా..

### ముంబయి బీచ్‌లో అక్షయ్, సిఎం భార్య క్లీన్ అండ్‌గ్రీన్



**ముంబయి, సెప్టెంబరు 8:** గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని సముద్ర తీరాలు చెత్తతో నిండిపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవీస్ స్వయంగా చెత్తను తొలగించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఈ క్లీన్ అండ్‌గ్రీన్ వీడియో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మహారాష్ట్రలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ ఉత్సవాల అనంతరం, ముఖ్యంగా అనంత చతుర్దశి రోజున, జుహు, గిర్గావ్ వంటి ప్రధాన బీచ్‌లలో నిమజ్జనం పెద్ద ఎత్తున జరుగుతుంది. దీనివల్ల విగ్రహాల అవశేషాలు, పూలు, ఇతర పూజా సామగ్రితో తీర ప్రాంతాలు కలుషితమవుతాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు దివ్య ఫౌండేషన్, బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కలిసి జుహు బీచ్‌లో ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ క్లీనింగ్ డ్రైవ్‌లో అక్షయ్ కుమార్, అమృత ఫడ్నవీస్‌తో పాటు బిఎంసీ కమిషనర్ డాక్టర్ భూషణ్ గగ్రాని కూడా పాల్గొన్నారు.

### భారత్‌లో పర్యటిస్తున్న ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు బెజలెల్ స్మోట్రిచ్ భారత్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. రెండు దేశాల మధ్య కొంత కాలం నుంచి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి భారత పర్యటన సందర్భంగా భారత్‌ఇజ్రాయెల్ 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై సంతకం చేసే అవకాశం ఉంది. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు పడనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పర్యటనలో భాగంగా స్మోట్రిచ్ గాంధీనగర్‌లోని భారతదేశ ప్రపంచ ఆర్థికసేవల కేంద్రాన్ని సైతం సందర్శించనున్నారు. బెజలెల్ స్మోట్రిచ్,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో భేటీ కానున్నట్లు అధికారులు చెప్పారు.

### ట్రంప్ ఆనాటి తీరును ఎన్నటికీ మరువలేం: శశిథరూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో సంబంధాలపై సానుకూలంగా మాట్లాడటం, ప్రధాని నరేంద్రమోడీ వెంటనే స్పందించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ త్వరగానే స్పందించినప్పటికీ రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయని అన్నారు. భారత్ విషయంలో ట్రంప్ తన స్వరాన్ని తగ్గించడాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని థరూర్ చెప్పారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే ట్రంప్‌వల్ల కలిగిన బాధను, అవమానాన్ని త్వరగా మర్చి పోలేమని అన్నారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయని తెలిపారు. ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తని థరూర్ అభివర్ణించారు. 'ప్రధాని నరేంద్రమోడీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు.

### సల్మాన్‌ఖాన్ ఒక గూండా : అభినవ్ కశ్యప్

**ముంబయి, సెప్టెంబరు 8:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌పై దబాంగ్ చిత్ర దర్శకుడు అభినవ్ కశ్యప్ సంచలన ఆరోపణలు చేశారు. సల్మాన్ ఖాన్ ఒక గూండా అని, అతడో చెడ్డ వ్యక్తి అని తీవ్ర వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభినవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సల్మాన్‌కు నటనపై ఏమాత్రం ఆసక్తి లేదు. గత 25 ఏళ్లుగా అదే పరిస్థితి. షూటింగ్‌కు వచ్చి మనకు ఏదో మేలు చేస్తున్నట్టు ప్రవర్తిస్తాడు. నటన కంటే ఒక సెలబ్రిటీగా వచ్చే పవర్‌ను ఎంజాయ్ చేయడానికే ఎక్కువ ఇష్టపడతాడు. అతడు ఒక గూండా. దబాంగ్ సినిమాకు ముందు ఈ విషయం నాకు తెలియదు. సల్మాన్ ఒక మర్యాద లేని, చెడ్డ మనిషి అని తీవ్రంగా విమర్శించారు. సల్మాన్ కుటుంబంపైనా ఆయన ఆరోపణలు చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆదివారం సాయంత్రం వరకు చంద్రగ్రహణం అంటూ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు రాత్రి దివ్యక్షేత్రంలోనే నిద్రచేసారు. సోమవారం వేకువ జాము నుంచి భోళాశంకరుని దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. దాంతో ముందు జాగ్రత్తగా అధికారులు ఏర్పాట్లు చేసారు. వచ్చిన ప్రతిభక్తుడు సుదర్శనం చేసుకునే రీతిలో ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి సిబ్బందికి ఆదేశించారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు



అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.

## నందిగామలో 10 తులాల బంగారు గొలుసు స్నాచింగ్

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా లోని నందిగామలో చైన్ స్నాచింగ్ ఘటన చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై మాస్కులు వేసుకుని వచ్చిన ఇద్దరు దుండగులు ఈ చోరీకి పాల్పడ్డారు. గుర్రం మనోహరి అనే మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలోని 100 గ్రాముల బంగారు గొలుసు లాక్కొని వెళ్ళారు. ఈ ఘటనపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు పోస్టరును ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

## నవంబరు 22,23 తేదీల్లో సాహిత్య సాంస్కృతిక వేడుకలు

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సారధ్యంలో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటకశాఖ సౌజన్యంతో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో సాంస్క ృతిక రాజధాని విజయవాడలో జాతీయ సాంస్క ృతిక ఉత్స వాలు2025 పేరుతో రెండు రోజుల పాటు సాహిత్య సాంస్కృతిక వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సమకాలీన సమస్యలపై కథ, కవితల పోటీ, పర్యావరణం, సోషల్ మీడియా, ధూమపానం, డ్రగ్స్ వంటి అంశాలపై కార్టూన్లపోటీలు వుంటాయి. పోటీలో గెలుపొందిన రచయితలకు, కవులకు, కార్టూనిస్టులకు నగదు బహుమతులు వుంటాయి. పోటీకి వచ్చిన రచనలు, కార్టూన్లతో ఒక ప్రత్యేక సంచిక కూడా వెలువడుతుంది. కవి సమ్మేళనంలో పాల్గొనేవారు 30 లైన్లకు మించని కవితలుగానీ లేదా గేయం, పద్యం, గజల్ చదవొచ్చు. నాలుగు నిమిషాలకు మించని సందేశాత్మకమైన ఏకపాత్రలు, స్కిట్స్ కూడా చేయవచ్చు. ఇవి మహిళల్ని కించపరిచేవిగా వుండ కూడదు. పాల్గొనాలన్న ఆసక్తి వున్న వారు తమ రచనల్ని, ఏకపాత్రల్ని, స్కిట్స్ ను ముందుగా ఈమెయిలు కు పంపాలి. ఆమోదం పొందిన రచనల్ని, స్కిట్స్ ను మాత్రమే ప్రదర్శనకు అంగీకరిస్తారు. మీ రచనలు, స్కిట్స్, ఏకపాత్రల్ని పంపాల్సిన చివరి తేదీ అక్టోబరు 25. పూర్తి వివరాలకు 92464 15150, 83329 03156 నెంబర్లలో సంప్రదించవచ్చు.



ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎస్. ఇలక్కియ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో డిమాండ్ కూడిన వినతి పత్రం అందజేస్తున్న ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ తదితరులు

## ఉచిత బస్సుతో నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగం. వాటిలో ఆటోల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరంలేదని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి లేక నిరు ద్యోగ యువకులు ఉన్నత చదువులు చదివి ఆటో డ్రైవర్లుగా మారుతున్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎస్. ఇలక్కియ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో డిమాండ్ కూడిన వినతి పత్రం అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ఉ చిత బస్సు పథకం ప్రవేశపెట్టి టాటా మ్యాజిక్ వంటి డ్రైవర్ల కుటుంబాలను పూర్తిగా దెబ్బతీశారు. ఆటో, క్యాబ్, టాటాఏసీ డ్రైవర్ల కార్మిక కుటుంబాలు నష్టపోకుండా ప్రతి డ్రైవర్కు సంవత్స రానికి రూ.30 వేలు చొప్పున ఇవ్వాలని, సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, జీఓ నెం. 21. వంటి ఎన్నికల హామీలతో పాటు అవినీతికి నిలయంగా మారిన ఎ.టి.సి. సెంటర్లను రద్దు చేయాలని, డ్రైవర్లను జైలుపాలు చేసే ప్రమాదకర హిట్ అండ్ రన్ చట్టంలోని సెక్షన్ 1061,1062 రద్దు చేయాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం సిటీ ఉపాధ్యక్షులు టి శ్రీను, నాని, రమేష్, కొండలు, అరుణోదయ శ్రీను, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్, నారాయణ, అనగాని ప్రసాద్ తదితరులు

## కడప మహానాడు కంటే అనంతపురంలో భారీ సభ

### మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అనంతపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త బ్యూరో** కడప మహానాడు కుమించి అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, కడప సభ కంటే అనంతపురం సభ గ్రౌండ్ రెట్టింపు స్థాయిలో ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం అమలు చేసినందుకు , నూరు రోజుల్లోనే హంద్రీ నీవా కాలవ వెడల్పు , లైనింగ్ చేసినందుకు జిల్లా ప్రజలు సంతోషంగా ఉన్నారని, అందుకు కృతజ్ఞతగా ప్రజలు అనంతపురం సభను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలియజేశారు. అనంతపురంలో ఈ నెల 10న సూపర్ సిక్స్ విజయోత్స వ సభ సభకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం మధ్యాహ్నం పలువురు రాష్ట్ర మంత్రులు నారాయణ, అనగాని ప్రసాదు, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఇతర అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. సభాస్థలి తోపాటు ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి వద్ద మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరుగుతున్న ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందన్నారు.

## ప్రజా సమస్యలపై మాట్లాడితే తిడుతున్నారు: మాజీమంత్రి దాడిశెట్టి రాజా

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వంపై కాకినాడ వైసీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన నడుస్తోందని ఆరోపించారు.

ప్రజా సమస్యలపై గొంతెత్తి వారిని సిఎం చంద్రబాబు దుర్భాషలా డుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇక, వికలాంగులను దొంగలతో పోల్చడం, యూరియా కోసం మాట్లాడే రైతులను మా పార్టీవాళ్ళుగా ముద్ర వేయడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది.

రైతులు ఆందోళన చెందుతున్నారని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పేర్కొన్నారు. అయితే, సిఎం చంద్రబాబు అమలు చేస్తున్న రెడ్‌బుక్ పాలనకు, కేసులనకు ప్రతిపక్షాలు ఎప్పటికీ భయపడవని మాజీ స్పష్టం చేశారు.

# రైతులకు మేలు చేసే ప్రభుత్వం

### యూరియా పంపిణీపై సమగ్ర వివరాలు వెల్లడించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం,సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు తోపాటు యూరియా పంపిణీ పై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం వెల్లడించారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షం పడటంతో ఎప్పుడూ లేని విధంగా రైతులు వరి నాట్లు వేసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని చివరి రైతు వరకు నీరు అందేలా కాలవలు శుభ్రపరిచే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కొంతమంది రైతులను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవసాయం గురించి తెలియని వారు కూడా వ్యవసాయం గురించి మాట్లాడు తున్నారని విమర్శించారు. నర్సీపట్నం నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో 10,274 హెక్టార్లలో పంటలు సాగుతున్నాయని, వాటికి 25,685 ఎకరాల మేరకు యూరియా అవసరమని వివరించారు. ఒక ఎకరానికి సగటు 75 కిలోల



సోమవారం మీడియ సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

యూరియా అవసరం ఉంటుందని, నిర్ణీత స్థాయిలో మూడు విడతలుగా రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనం వేసిన 15 రోజులకు 25 కేజీలు, గడ్డి నివృత్తి చేసిన తర్వాత మరో 25 కేజీలు, పంట పండిన సమయంలో మూడో విడతగా 25 కేజీలు ఇవ్వబడతాయని తెలిపారు. మొత్తం 25,685 ఎకరాల కోసం 1,926 మెట్రిక్ టన్నుల యూరియా అవసర మవుతుందని చెప్పారు. ఇప్పటివరకు రైతు భరోసా కేంద్రాలు, పిఎసిఎస్‌లకు 1,055 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని, అందులో 902 మెట్రిక్ టన్నులను రైతులుకొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్‌గా 152 మెట్రిక్ టన్నులు ఉండగా, మరో 15 రోజుల్లో అదనంగా 270 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. యూరియా అందుబాటులో ఉన్న కేంద్రాల వివరాలను కూడా వెల్లడించారు. అలాగే, సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెబుతున్నారని, కానీ రాజ్యాం గబద్ధంగా ప్రజల సమస్యల కోసం అసెంబ్లీకి రావాలని సూచించారు. ఎమ్మెల్యే జీతం తీసుకుంటూ అసెంబ్లీకి రాకపోవడం నేరమని అన్నారు. 18న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ చైర్మన్ కరక సత్యనారాయణ, గొలుగొండ మండలం పార్టీ అధ్యక్షులు అడిగర్ల నాని బాబు పాల్గొన్నారు.

## యుటిఎఫ్-రణభేరి జాత విజయవంతానికి పిలుపు

### పోస్టర్లు ఆవిష్కరించిన రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ

**చిత్తూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** పాఠశాల విద్యారంగ సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలపై సెప్టెంబర్ 15 నుండి 19వ తేదీ వరకు జరిగే యుటిఎఫ్ రణభేరి జాతను విజయతంతం చేయాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ పిలుపునిచ్చారు. జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మణిగండన్‌లతో కలిసి యుటిఎఫ్ రణభేరి జాత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయినా ఇప్పటి వరకు ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఉపాధ్యాయులపై యాప్‌ల పనిభారం, పి4, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్షల మూల్యాంకనం, ఆన్‌లైన్ అప్‌లోడ్ తదితర బోధనేతర పనులను ఉపాధ్యాయులపై ఎక్కువ మోపుతున్నారని ఆరోపించారు. అలాగే



పిఆర్‌సి కమీషన్ సత్వరం ఏర్పాటు చేయాలని, డిఎలు విడుదల చేసి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుప్పంలో ఈ నెల 15న రణభేరి జాత ప్రారంభమవుతుందని, సెప్టెంబర్ 25వ తేదీ విజయవాడలో బహిరంగ సభ ద్వారా రణభేరి మోగిస్తున్నామన్నారు. జిల్లాలో ఐదు రోజుల పాటు జరిగే ఈ బైక్ రణభేరి జాతను విజయవంతం చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షురాలు రెహెనాబేగం, రాష్ట్ర కౌన్సెలర్ ఎస్‌పి భాషా, నాయకులు ఏకాంబరం, పార్ధసారధి, భానుప్రకాష్, రాజేష్‌కుమార్, సర్దార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పదో తేదీన జరిగే సూపర్ సిక్స్ సభకు పోలీసుల ఆంక్షలు

**అనంతపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త బ్యూరో** ఈనెల 10 వ తేదీన అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్స వ సభ నేపథ్యంలో ఆ ఒక్కరోజు వాహనదారులు ఈకింది ఆంక్షలు పాటించి పోలీసులతో సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. .రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున ప్రజలు అనంతపురం లో నిర్వహించే విజయోత్స వ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఈ కింది విధంగా ప్రకటన విడుదల చేశారు. ..హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ -నార్పల క్రాస్ - బత్తలపల్లి - ధర్మవరం - ఎన్ఎస్ గేట్ - విబీ44 మార్గంలో



ప్రయా ణించాలి. కర్నూల్ నుంచి తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - కదిరి - మదనపల్లె మార్గంలో ప్రయాణించాలి. బళ్లారి నుంచి బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెల్లికేర - తుమ్కూరు - నెలమంగళ - బెంగళూరు మార్గంలో ప్రయాణిం చాలి బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్ఎస్ గేట్ - ధర్మవరం - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - ఎన్ హెచ్ 44 మార్గంలో ప్రయాణించాలి. తిరుపతి/చెన్నై నుంచి కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ తప్పించుకుని కదిరి - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - విబీ 44 మార్గంలో ప్రయాణిం చాలి. బెంగళూరు నుంచి బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురం తప్పించుకుని బెంగళూరు - నెలమంగళ - తుమ్కూరు-చెల్లికేర మార్గంలో ప్రయాణించాలి. జిల్లా ఎస్పీ జారీ చేసిన ప్రకటన ను బట్టి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రయాణికులు , వాహనదారులు అనంతపురం మీదుగా జాతీయ రహదారిపై వెళ్లే వాళ్లు, వెళ్లాలని ఆలోచన ఉన్నవారు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాల్సి న అవసరమైతే ఉంది.

# 42పసిడి పతకాలు సాధించిన కడియాల లోకేష్‌సాయి

### యూనివర్సిటీలో టాపర్‌గా చౌడేపల్లి యువకుడు

**చౌడేపల్లి(చిత్తూరు జిల్లా), సెప్టెంబరు 8 ప్రభాతవార్త** రాజ్యాంగం స్ఫూర్తిగా జీవిస్తున్న కుటుంబంలో విద్యాకుసుమం ఉద్భవించింది...చిన్నతనం నుంచి సమాజ పోకడలపై అవగాహన పుణికిపుచ్చుకున్న అతనిలో అందరి హితం కోసం న్యాయవాద మార్గాన్ని ఎంచుకొన్నాడు...ఊహ తెలిసినప్పటే న్యాయశాస్త్రం రాజ్యాంగం విధివిధానాలపై పట్టు సాధించాడు...తాతయ్య రాజకీయ చతురత తల్లిదండ్రుల సూచనల మేరకు న్యాయశాస్త్రంలో రాణించి 42పసిడి పతకాలను కొల్లగొట్టి రికార్డు సాధించి చౌడేపల్లికే గర్వకారణంగా నిలచాడు... చిత్తూరు జిల్లా చౌడేపల్లికి చెందిన కడియాల నగేష్ తిరుపతిలో రెడ్‌సాండిల్ కోర్టులో స్పెషల్ పిపిగా పనిచేస్తున్నాడు. తండ్రి నగేష్, తల్లి వనజమ్మల ముద్దల తనయుడు కడియాల లోకేష్ సాయి తొలి నుంచి రాజ్యాంగంతోపాటు సమాజంలో జరుగుతున్న పోకడలను తండ్రి కడియాల నగేష్ ద్వారా తెలుసుకొంటూ వుండేవాడు. ఈక్రమంలో సామాన్యులకు న్యాయం చేయాలన్న తపన అతనిలో కల్గింది. దీంతో న్యాయవాద వృత్తిపై గాలి మల్లింది. తల్లిదండ్రులు సైతం అతని ఇష్టాన్ని కాదనకుండా ప్రోత్స హించారు. ఉన్నత విద్యాభ్యాసం తిరుపతి విద్యానికేతన్‌లో పూర్తి చేసుకొన్నాడు. అనంతరం న్యాయవాద కోర్సును అనకాపల్లి జిల్లా సబ్బవరంలోని దామోధరం సంజీవయ్య జాతీయ విశ్వవిద్యాలయంలో బిఎ ఎల్ఎల్‌బిలో (2018-23)లో చేరి పూర్తి చేసాడు. ఇదే బ్యాచ్‌లో కడియాల లోకేష్‌సాయి అన్ని సబ్జెక్టుల్లోనూ ప్రతిభ చూపి బ్యాచ్ మొత్తానికి టాపర్‌గా నిలచాడు. మొత్తం మీద 42బంగారు పతకాలు సాధించి రికార్డు నెలకొలపాడు. విద్యార్థి నాయకుడా రాణిస్తూనే వాణిజ్య, క్రిమినల్ లాలో జస్టిస్ ఇ.వెంకటేషన్ పతకాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్నాడు. అదే విధంగా ఇండియన్ ఫీనల్‌కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ ఇలా అన్నింటిలోనూ 42 బంగారు పతకాలు సాధించి



యువతకే ఆదర్శంగా నిలచాడు. ప్రస్తుతం కడియాల లోకేష్‌సాయి తిరుపతిలోని న్యాయవాది విజయ్‌శేఖర్ వద్ద అడ్వకేట్ ప్రాక్టీసు చేస్తున్నాడు.

**తాత కెవిపతి నేపథ్యం :** కడియాల లోకేష్‌సాయి తాత కెవిపతి రాజకీయ దురంధుడుగా పేరుగడించారు. సర్పంచు నుంచి ఎమ్మెల్యే వరకు సేవలందించాడు. చౌడేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచుగా, చౌడేపల్లి సమితి ఇన్‌ఛార్జీ ఛేర్మన్‌గా వ్యవహరించాడు. అంతేకాకుండా 1978-83 మధ్య కాలంలో పుంగనూరు ఎమ్మెల్యేగా సమాజం కోసం పని చేశాడు. ఆయన కుమారుల్లో ఒకరు కడియాల నగేష్ ప్రస్తుతం తిరుపతిలోని రెడ్‌సాండిల్‌కోర్టులోస్పెషల్‌పిపిగా పనిచేస్తున్నాడు.

**సుప్రీం కోర్టు న్యాయమూర్తి అవుతా : కడియాల లోకేష్ సాయి:** దామోదరం సంజీవయ్య జాతీయ విశ్వవిద్యాలయంలో బిఎఎల్ఎల్‌బి పూర్తి చేశాను. అన్ని సబ్జెక్టుల్లోనూ రాణించి మొత్తం మీద 42బంగారు పతకాలు సాధించడం ఆనందంగా వుంది. తాత ఆశ్వీదం, అమ్మనాన్నలు కడియాల నగేష్,వనజమ్మల సూచనలతో ఇంతటి విజయానికి మూలకారణం. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కావాలన్నది నాకల. ప్రస్తుతం తిరుపతిలోలా ప్రాక్టీస్ అంకిత భావంతో పనిచేస్తున్నా. నాన్న స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలన్నది నా లక్ష్యం.

## రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగం కావాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### జ్యూరిచ్‌లోని తెలుగు కమ్యూనిటితో సమావేశమైన మంత్రి కొండపల్లి

**సచివాలయం,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులు కీలకపాత్ర పోషించాలని,సృజనాత్మక ఆలోచనలతో తమ స్వగ్రామాల్లో సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల రూపంలో అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



పిలుపునిచ్చారు. వారం రోజులపాటు స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి జ్యూరిచ్‌లోని తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్విట్జర్లాండ్ (టిఎఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవాసాం ధ్రులు పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగం కావాలని కోరారు. ప్రవాసాం ధ్రులు తమ మాతృభూమితో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సి న అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు తెలుగు సాంస్కృ తిక వారసత్వాన్ని పరిచయం చేయడం ద్వారా పిల్లలను సాంస్కృతిక మరియు విద్యా కార్యక్రమాల్లో భాగం చేయాలని మంత్రి సూచించారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు స్విట్జర్లాండ్ తెలుగు కమ్యూనిటీసభ్యులు ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థికాభివృద్ధిలో తాము భాగం అవుతామన్న ఆసక్తిని వ్యక్తంచేశారు. టిఎఎస్ నుండి తాటికొండ కిషోర్,సన్నీ మూడనూరు, ఏపిఎస్‌ఆర్టీ నుంచి శ్రీకృష్ణ వల్లూరి సమన్వయం తో ఏర్పాటైన ఈ సమావేశంలో స్విట్జర్లాండ్‌లో ఉంటున్న పలువురు తెలుగు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె నివాసానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



**అనంతపురం, సెప్టెంబరు 8 ప్రభాతవార్త బ్యూరో:** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జయనాగేశ్వర్ రెడ్డి, బండారు శ్రావణి, ఎమ్మెల్సీ లు బీద రవిచంద్ర, రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేష్, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి తదితరులు మాజీ మంత్రి నివాసంలో తేనీటి విందు స్వీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో పాటు కూటమి పార్టీకి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు ఈనెల 10న అనంతరం నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్స వ సభకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి భారీ సక్సెస్ చేసే విధం గా ఏర్పాట్లు చేసుకో వాలని స్థానిక ఎమ్మె ల్యేలకు, ఎమ్మెల్సీ లకు స్థానిక ప్రజాప్రతినిధులకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచించారు. అనంతలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామని, అందుకు తగిన విధంగా వాహనాల ఏర్పాటు సభ వేదిక సభా ప్రాంగణము వాహనాల పార్కింగ్ భోజనాలు, నీటి వసతి పెద్ద ఎత్తున చేపట్టాలని ఎమ్మెల్యేలకు తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా కూటమి పార్టీ కార్యకర్తలు పోలీసులతో సహకరించాలని కోరారు. అనంతరం పల్లె నివాసంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీబాలాజీ విద్యాసం స్థల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, కళ్యాణ దుర్గం డీఎస్ మూర్తి, పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, నల్లమడ మండలం చిన్నపరెడ్డి, కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు

### దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో దసరా ఉత్స వాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ అన్నారు. సోమవారం ఆయన దసరా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై ఇఓ వికె శీనా నాయక్, ఇంజనీరింగ్ అధికారులు ఆయనకు వివరించారు. కనకదుర్గానగర్ వద్ద నూతనంగా నిర్మించిన బిటిరోడ్డు నుండి కాలినడకన ప్రసాదంపోటు, అన్నదానం భవనాలు తదితర భవనాలను దేవదాయ శాఖ కమీషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 22నుండి ప్రారంభమయ్యే ఉత్స వాలకు దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తులకు సకల సదుపాయాలు చేపట్టామన్నారు. ఏర్పాట్లపై తాము ఎప్పటికప్పుడు కలెక్టర్, పోలీస్ కమీషనర్,దేవస్థానం ఇఒలతో సమీక్షల్లో పాల్గొని పర్యవేక్షిస్తున్నామన్నారు. రాబోయే పది రోజులు కీలకంగా భావించి పనులు వేగవంతం చేస్తున్నామని సామాన్య భక్తులకు సంతృప్తకర దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈనెల 15 కల్లా ఉత్స వాల ఏర్పాట్లు పూర్తవ్వాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.



నూతన ప్రసా దాల పోటులో అమ్మ వారి ప్రసాదాల తయారీ జరుగుతుందన్నారు. నూతన అన్నదాన భవనంలో రెండు అంతస్థుల్లో బఫేపద్దతిలో భక్తులకు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తామ న్నారు. ఈ సందర్భంగా ఇఓకు, దేవదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్ శేఖర్‌కు, దేవాలయ ఇఇలు కెవిఎస్ఆర్ కోటేశ్వరరావు, బి రాంబాబులకు పలు ఆదేశాలిచ్చారు.

9-9P g7exHMNWJQE 11_9-9P g7exHMNWJQE.qxd 9/8/2025 11:54 PM Page 1



# ఆదిలాబాద్ సిమెంటు ప్లాంటును పునరుద్ధరించాలి

## సిసిఐ ఉన్నతాధికారులతో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**గిహైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఖాయిలా పడిన సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆదిలాబాద్ ప్లాంటును పునరుద్దరించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిశ్రమను తిరిగి నడిపిం చాలని సిఎం రేవంత్‌రెడ్డి, తానూ పలు సందర్భాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్ డి కుమారస్వామిని కలిసి కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఐ సిఎండి సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులతో నిర్వహిం చిన ఉన్నత స్థాయి సమావేశంలో పునరుద్దరణ ప్రతిపాదనలపై శ్రీధర్ బాబు చర్చించారు. ప్లాంటును ఆధునిక యంత్రాలతో పునరు ద్ధరిం చడానికి రూ. 2 వేల కోట్లు అవసరమవు తాయని సిఎండి చెబుతున్నారని, అది జరిగితే మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందని శ్రీదర్ బాబు తెలిపారు. వెనకబడిన ఆదిలాబాద్ జిల్లాలోని ఈ భారీ పరిశ్రమను పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వమే రివైవ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో కోరారని తెలిపారు. కేంద్రం ప్రతిపాదిస్తున్నట్టుగా ప్లాంటు ప్రైవేటీకరణను (డిస్ ఇన్వెస్ట్ మెంటును) తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిసిఐ కోరుతోందని, త్వరలోనే దీనిపైన తమ అభిప్రాయాలను అందజేస్తామని వెల్లడించారు. రెండు వేల ఎకరాల్లో నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు ఉన్నందున ప్లాంటు నిర్వహణ అసాధ్యమేమీ కాదని శ్రీధర్ బాబు చెప్పారు. సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐసి ఎండి శశాంక తాండూరు సిసిఐ ప్లాంట్ జిఎం శరద్ కుమార్, సిసిఐ రీజినల్ మేనేజర్ ఉమేశ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిలు కూడా సమావేశానికి హాజరై తమ సూచనలను వెల్లడించారు.

# రాష్ట్రానికి మరో 50,000 మెట్రిక్ టన్నుల యూరియా: మంత్రి అచ్చెన్నాయుడు

## ఫలించిన చంద్రబాబు విశేష కృషి

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** గత నెల ఆగస్టు నెల నుంచి చేసిన కేటాయింపు 81000 మెట్రిక్ టన్నుల యూరియాకు అదనంగా ప్రస్తుతము 50000 కేంద్రం రాష్ట్రానికి ఇస్తుందని కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు మరో రెండురోజులలో కాకినాడ ,విశాఖ ,మంగళూరు ,జైగర్ నౌకాశ్రయంలకు ఓడలు చేరుకోనున్నాయి. నౌకాశ్రయంల నుండి సత్వరమే మన ప్రాంతానికి రైల్వే గూడ్స్ రేకుల ద్వారా ఎరువుల సరఫరాకు కొంకణ్ రైల్వే మరియు దక్షిణ రైల్వే వున్నతాదికారులకు దిశా నిర్దేశం చేసిన కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు తెలిపినట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం దేశ వ్యవసాయ రంగములో యూరియా సరఫరా సంక్షోభం ,ప్రతిష్టంభన ఏర్పడిన ఈ కీలక సమయములో రాష్ట్ర రైతాంగానికి ముఖ్యముగా సన్న ,చిన్న కారు రైతులు ,కౌలు రైతులకు యూరియా విషయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్వయంగా ప్రత్యక్ష కార్యాచరణ లోకి దిగి ,వరుసగా కేంద్ర ప్రభుత్వంతో కేంద్ర ఎరువుల రసాయనిక మంత్రి నడ్డా గారితో జరిపిన చర్చల జరిసారన్నారు. తద్వారా,రాష్ట్ర రైతుల అవసరాలను వారి దృష్టికి తీసుకెళ్లడం లో చేసిన విశేష కృషి పూర్తి స్థాయిలో సత్ఫలితాలను ఇచ్చినట్లు వివరించారుజప్రస్తుత ఈ కీలక సమయములో 50000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయింపు చేసినందుకు రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సి ఐ యల్) ద్వారా కాకినాడ పోర్ట్ నకు 17294 మెట్రిక్ టన్నులు, ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐ పి యల్)మంగళూరు కు 5400 మెట్రిక్ టన్నులు ,నర్మదా కంపెనీ నుండి జైగర్ పోర్ట్ నకు 10800 మెట్రిక్ టన్నులు, నేషనల్ ఫెర్టిలైజర్స్ నుండి విశాఖ కు 15874 మెట్రిక్ టన్నుల యూరియా రాబోవు రెండు రోజుల లోపు రాష్ట్రానికి చేరుతున్నాయని తెలిపారు .ఈ కేటాయించిన 50000 మెట్రిక్ టన్నుల యూరియా ఆగస్టు నెలకు కేటాయించిన 82151 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపుకు అదనం అని చెప్పారు .41183 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే రైతుసేవ కేంద్రాలకు సరఫరా చేయటం జరిగిందని ,మిగిలిన 40968 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు సిద్ధముగా ఉండి,రవాణా లో ఉందని తెలిపారు.రైతులు ధైర్యముగా ఉండాలని ,ఎటువంటి కొరత లేదని తెలిపారు.శాస్త్రీయంగా ,తక్షణ అవసరాలకు అనుగుణంగా మాత్రమే వ్యవసాయ అధికారుల నుంచి సిఫారసు మేరకు మాత్రమే యూరియా వాడాలని కోరారు . వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు ఐఎఎస్ కు సూచనలను చేస్తూ ఎరువుల వినియోగము పై గ్రామ స్థాయిలో క్షేత్ర సిబ్బంది ఔట్ రీచ్ కార్యక్రమము నిర్వహించాల్సిందిగా తెలియ చేశారు.రాష్ట్రానికి సమృద్ధిగా ఎరువులను కేటాయించడంలో చంద్రబాబు నాయుడుకి మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర సమాచార కమిషన్ విచారణల ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# పారదర్శకతే ప్రజల్లో విశ్వసనీయతను పెంచుతుంది

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, సెప్టెంబర్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార కమిషన్ రెండవ అప్పీళ్లు , ఫిర్యాదుల విచారణల ప్రత్యక్ష ప్రసారాన్ని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జస్టిస్ఎస్. అబ్దుల్ నజీర్ సోమవారం రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, రాష్ట్ర సమాచార కమిషన్ విచారణల ప్రత్యక్ష ప్రసారం కమిషన్ పనితీరులో మరింత పారదర్శకంగా నిర్వహించడానికి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ కృషిని అభినందించారు. కేంద్ర సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియా, న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ రాష్ట్ర సమన్వయకర్త మరియు శాస్త్రవేత్తజి డాక్టర్ ఆర్.కె. పాఠక్, గవర్నర్ ఇ.ఓ. కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్‌లాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాషా ఈ కార్యక్ర మంలో కమిషన్ కార్యాలయం నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొన్నారు.

# నేత్రదానానికి టిజిఎస్ఆర్‌టిసి తోడ్పాటు

## ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా కార్నియాల తరలింపు

## సరోజినిదేవి కంటి ఆస్పత్రితో ఎంఒయు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక బాధ్యతలో భాగంగా నేత్ర దానానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ఆర్‌టిసి) తోడ్పాటు అందిస్తోందని సంస్థ ఎండి విసి సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేకరిం చిన నేత్రాలను ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించినట్టు తెలిపారు. నెట్‌వర్క్ టు సైట్ పేరుతో సరోజిని దేవి కంటి ఆసుపత్రితో ఆర్‌టిసి అవగాహన ఒప్పందం(ఎంవోయు) చేసుకుంది. హైదరాబాద్ మెహిదిపట్నంలోని సరోజిని దేవి కంటి ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై ఆర్‌టిసి ఎండీ విసి సజ్జనార్.. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నేత్రదాతల నుంచి సేకరించిన కార్నియాలను ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా హైదరాబాద్‌కు పంపిస్తారని.. సేకరించిన కార్నియాలను ఐస్ బాక్స్‌లో భద్రపరిచి ఆర్‌టిసి లాజిస్టిక్స్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందజేస్తా రని.. వాటిని తమ బస్సుల్లో హైదరాబాద్‌కు ఆర్‌టిసి డ్రైవర్లు తీసుకువస్తారని విసి తెలిపారు. బస్సులు హైదరాబాద్ చేరుకోగానే సరోజిని కంటి ఆసుపత్రి సిబ్బంది వచ్చి వాటిని తీసుకుని.. ఐ బ్యాంక్‌లో భద్రపరుస్తారని తెలిపారు.

పవిత్రమైన ఈ దాతృ త్వ కార్యక్రమంలో తమ సంస్థ భాగస్వా మ్యం కావడం సంతోషంగా ఉందని సజ్జనార్ తెలిపారు. నెట్‌వర్క్ టు సైట్‌పై ఆర్‌టిసి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నా మన్నారు. మృతి చెందాక అత్యంత విలువైన అవయవాలను మట్టిపాలు చేసేకన్నా అంధత్వంతో లోకాన్ని చూడలేని వారికి చూపునీయడం గొప్ప కార్య మన్నారు. భారతదేశంలో ప్రతి ఏటా 3 లక్షలకుపైగా మంది నేత్రాల కోసం ఎదురుచూస్తుంటే.. కేవలం 18 వేల మార్పిడిలు మాత్రమే జరుగు తున్నాయని గుర్తుచేశారు. మరణాంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని మాట్లాడుతూ.. ఉచితంగా కార్నియాలను బస్సు ల్లో ఉచితంగా తరలించేందుకు ముందుకు వచ్చిన టిజిఎస్ఆర్‌టిసి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌టిసి బస్సుల్లో సురక్షి తంగా కార్నియాలను సరోజిని కంటి ఆసుపత్రికి తీసుకువచ్చి రోగులకు అమర్చుతామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి ఎండి సజ్జనార్‌సజ్జనర్ నేత్రదాన ప్రతిజ్ఞ చేసి.. నేత్రదాన ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసి సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదినికి అందజేశారు.

# నేను బిఆర్ఎస్‌లోనే ఉన్నా.. అభివృద్ధి కోసం అన్ని పార్టీలతో ఉంటా

## పార్టీ సభ్యత్వానికి నేను రాజీనామా చెయ్యలేదు!

## సంచలన వ్యాఖ్యలు చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సంచలనమైన వ్యాఖ్య లు చేశారు. నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, అభివృద్ధి కోసం అన్ని పార్టీలతో ఉంటానని ఆ పార్టీ సభ్యత్వానికి నేను రాజీ నామా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందలేదని ముఖ్య మంత్రిని కలవడానికి కారణం కేవలం వరదల వలన దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరేందుకేనని వ్యాఖ్యలు చేశారు. దాంతో ఈ వ్యాఖ్యలు ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మొదట ఆయనతోనే వైఎస్సార్‌సీపీ, ఆ తరువాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనూహ్య రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా ఆయనతోనే ఖమ్మంలో జరిగిన ప్రత్యేక వేదికపై రాహుల్‌గాంధీ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో ఉంటే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఉండదని తెల్లం వెంకట్రావు వెంటనే బిఆర్ఎస్ పార్టీవైపు జంప్ చేశారు. తెల్లం వెంకట్రావును తమ పార్టీలోకి ఆహ్వానించి అభ్యర్థిగా తెల్లం పేరు ను ప్రకటిస్తే బిఆర్ఎస్ పార్టీని భద్రాచలం నియోజకవర్గంలో గెలిపిం చుకున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన సమక్షంలో మరలా డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ కండువాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కప్పుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం తెల్లం వెంకట్రావుతోపాటు బీఆర్ఎస్ పార్టీ బీ -ఫామ్‌పై గెలిచి పార్టీ ఫిరాయించిన మరో 9 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ మొదట హైకోర్టును ఆశ్రయించారు. హై కోర్టును నుంచి బీఆర్ఎస్ పార్టీకు అంత సానుకూలత లభించకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**తెల్లంది నరంలేని నాలుకంటూ పలువురు మండిపాటు**

నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వెల్లడించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు .. నరం లేని నాలుక వలె నేడు ఈ విధంగా మాట్లాడడ మేమి టని పలువురు రాజకీయ విశ్లేషకులు, ప్రజలు మండిపడుతున్నారు.

# ప్రయాణికుల లగేజీపై రైల్వే మరింత కఠిన నిబంధనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దేశంలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తారు.సుదూర ప్రయాణాలంటే అందరూ రైళ్లనే ఎంచుకుంటారు. తమతో పాటు భారీగా లగేజ్‌ను కూడా తీసుకెళ్తుం టారు.అయితే ఇకపై లగేజ్ విషయంలో భారతీయ రైల్వే నిబంధనలను కఠినతరం చేసింది.ప్రయాణికుల భద్రత దృష్ట్యా లగేజీపై పలు ఆంక్షలను విధించింది.విమానాల్లో మాదిరిగానే రైల్వే స్టేషన్లలోనూ ఇకపై బ్యాగేజీ తనిఖీలు తప్పనిసరిగా జరుగుతాయని వెల్లడించింది. అలాగే ప్రయాణించే తరగతులను బట్టే లగేజీలను అనుమతిస్తారు. క్లాసుల వారీగా లగేజీలను కేటాయించారు.ఫస్ట్ క్లాస్ ఏసీ భోగీలో ప్రయాణించే ఒక్కో వ్యక్తి తమతో పాటు 70 కిలోల వరకు ఉచితంగా తీసుకెళ్లవచ్చు.అలాగే సెకెండ్ ఏసీలో ప్రయాణించే వ్యక్తి 50 కిలోలు, థర్డ్ ఏసీలో ప్రయాణించే వ్యక్తి తనతో పాటు 40 కిలోలు తీసుకెళ్లవచ్చు. ఇక, స్లీపర్‌క్లాస్‌లో ప్రయాణించే వ్యక్తి 40 కిలోలకు మించి లగేజీని తీసుకెళ్లకూడదు. ఇక జనరల్ భోగీలో ప్రయాణించే వ్యక్తులు కేవలం 35 కిలోల లగేజీని మాత్రమే తనతో తీసుకెళ్లాలి. పరిమి తులు దాటితే అదనంగా చెల్లించాలని రైల్వే అధికారులు ప్రకటించారు.

# బిసి రిజర్వేషన్లు అమలుచేయలేక బిజెపిపై నెపం ఎందుకు?

## కాంగ్రెస్‌ను నిలదీసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్లు అమ లు చేయలేక బిజె పిపై, కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టడం ఏమిటని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు ప్రశ్నించారు. బిజెపిపై నెపం నెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొ న్నారు. బిసిలకు ఏమీ చేయని కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. వాస్తవానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్లు నిజంగా ఇవ్వాలంటే, అది న్యాయపరమైన ప్రక్రియను పాటిస్తూ, చిత్తశుద్ధితో మాత్రమే సాధ్యమయ్యేదని అన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయాలంటే 2018 పంచాయతీ రాజ్ చట్టం (సెక్షన్ 285) సవరణ చేయాల్సి ఉందని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీనిని అర్థం చేసుకోలేకపోయారని అన్నారు. బిజెపి బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం అంటూ విమర్శించారు. సెక్షన్ 285 సవరణ లేకుండా రిజర్వేషన్లు అమలు చేయలేమని, ఈ సందర్భంలో, గతంలో సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం 50శాతం క్యాప్ మించరాదు అని కూడా స్పష్టంగా తీర్పునిచ్చిందన్నారు. 22 నెలల ఆలస్యం తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేసిన తప్పును గ్రహించి, చివరికి బిజెపి ఇచ్చిన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని, ఇటీవల అసెంబ్లీ సమావేశంలో సెక్షన్ 285 సవరణ చేసి మళ్లీ రెండోసారి బిల్లు తీసుకొచ్చింది.

# కాళోజీ కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన పద్మభూషణ్ కాళోజి నారాయణరావు రచించిన కథల పుస్తకాన్ని సోమవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాల యంలో సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తెలంగాణలో కాళోజి సాహిత్యానికి చేసిన కృషిని ఆయన కొనియాడారు.నా గొడవ అనే పుస్తకంలో ఆయన రాసిన కవిత్వమే కాకుండా సాహిత్యం లోని అనేక అంశాలను ఆయన స్పృశించారని, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషి కూడా గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో శుభ సూచకమని, ఇంతటి గొప్ప సాహిత్యవేత 111వ జన్మదిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కథల పుస్తకాన్ని తీసుకురావడాన్ని అభినం దించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి, కవి యాకుబ్ , ఈమని శివనాగిరెడ్డి, ముచ్చర్ల దినకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# డోన్ బిసి హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**డోన్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని బిసి కళాశాల,బిసి బాలుర వసతిగృహంలో ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపిసి )చదువుతున్న విద్యార్థి శ్యాంసుందర్(16) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన దురదృష్టకర సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది.పట్టణంలోని శ్రీరామనగర్‌లో ఉన్న వసతిగృహంలో ఉదయం బాత్రుంలో ఉన్న కొక్కానికి ఆ విద్యార్థి టెలిఫోన్ వైరుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.బాత్రుంకు వెళ్లిన విద్యార్థులు భయపడి హస్టల్‌వార్డెన్‌కు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారాన్ని అందుకున్న పోలీసులు హుటాహుటీన ఘటనస్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.విషయం తెలుసుకున్న ఆర్డీఓ నరసింహులు హస్టల్‌కు చేరుకొని వార్డెన్,తోటి విద్యార్థులతో విచారించారు.శ్యాంసుందర్ అనంతపురం జిల్లా యాడికి పట్టణంకు చెందినవాడిగా తెలిసింది.సమాచారం అందుకున్న తల్లితండ్రులు అక్కడికి చేరుకొని తమ కుమారుడు గత వారం ఊరికి వచ్చి నిన్న మధ్యాహ్నం(ఆదివారం) హాస్టల్‌కి వెళ్తున్నాడనుకున్న తమకు ఇలా హస్టల్‌లోనే ఆత హత్యకు పాల్పడి విగతజీవిగా పడి ఉండడం తట్టుకోలేక పోతున్నామని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.తమ కుమారుని ఉజ్వల భవిష్యత్తుకై కలలు కన్న తల్లితండ్రులు తమ కుమారుడు ఇలా అర్ధాంతరంగా చనిపోవడంతో వారి రోదనలు మిన్నంటాయి.వారిని ఓదార్చడం కష్టతరమైంది.ఈ ఘటనపై డోన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.తదుపరి డోన్ మండల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శవపంచనామా నిర్వహించారు.కేసు ప్రాథమిక దర్యాప్తు అనంతరం,టీం ఆఫ్ డాక్టర్ల పోస్టుమార్టం నివేదిక ప్రకారం ఇది స్పష్టమైన సొంతంగా ఉరివేసుకొని చనిపోయిన కేసుగా తెలిసింది. విచారణలో విద్యార్థి శ్యాంసుందర్ ఒంటరి స్వభావం కలవాడని తెలిసింది.అతనితో చనువుగా ఉండే అతని అన్నయ్య వేరే కళాశాలకు వెళ్లిన తర్వాత అతను మరింతగా ఒంటరితనంను అనుభవించినట్లు తెలుస్తుంది.అతను హాస్టల్‌లో ఉండడానికి ఇష్టపడకపోగా ,తన పెద్దనాన్నకు సైతం హాస్టల్‌లో ఉండాలనిపించడం లేదని చెప్పాడు.రెండు నెలల క్రితం హాస్టల్‌లో చేరినా,తన భావాలను ఎప్పుడు స్నేహితులతో పంచుకోలేదు.

# నేటి నుంచి అఖిలభారత జైళ్ల విభాగాల డ్యూటీమీట్

## టిఎస్‌పిఎలో ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అఖిల భారత జైళ్ల విభాగాల ఏడవ డ్యూటీ మీట్ మంగళవారం ప్రారంభం కానుంది. శివార్లలోని హిమా యత్ సాగర్‌లో గల రాష్ట్ర పోలీసు అకాడమిలో మూడు రోజులపాటు జరగనున్న ఈ డ్యూటీ మీట్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించ నున్నారు.


ఈ డ్యూటీ మీట్‌లో 20కి పైగా అంశాలలో దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది పోటీ పడుతున్నారు.

రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా, డిజిపి జితేందర్, జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా సహా ఆయా రాష్ట్రాల జైళ్ల శాఖ ముఖ్యఅధికారులు పాల్గొనున్నారు.

ఈ డ్యూటీ మీట్‌లో మొత్తం 1300 మంది పాల్గొంటున్నారు. డ్యూటీ మీట్ పురస్కరించుకుని రూపొందించిన లోగోను రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా సోమవారం పో లీసు అకాడమిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా పెరేడ్ నిర్వహించారు.

# మూడు భాషలు నేర్చుకున్నా

## నూతన జాతీయ విద్యావిధానానికి లోకేష్ మద్దతు



**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమర్థించారు. 'ఇండియా టు డే సౌత్ కాన్‌క్లేవ్ 2025'లో మాట్లాడుతూ తన అభిప్రాయాలను పంచుకున్నారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదన్నారు. 'నేడే ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను.మాతృభాషలో బోధనపై దృష్టి పెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు.అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు.తన సొంత అనుభవాన్ని లోకేష్ వివరిస్తూ తాను కూడ మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకునన విద్యార్థిని.నా కుమారుడు కూడ అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్,జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పనిచేయడానికి వీలవుతుంది' అని వివరించారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా,ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా,తమిళ్,కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరుగకూడదు' అని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమితో తెలుగుదేశం పొత్తు 2029 తర్వాత కూడ కొనసాగుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని విశ్వసిస్తూ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతిస్తామని చెప్పారు. ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శనరెడ్డి తెలుగు వ్యక్తి కదా అని లోకేష్‌ను ప్రశ్నించగా...'భారత్ ఫస్ట్' అనే నినాదంతో తమ పార్టీ ముందుకు సాగుతోందని బదులిచ్చారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇచ్చేది లేదు

## హెచ్‌ఎండిఎ కార్యాలయం ముందు బాధితుల ధర్నా



మైత్రీ వనం చౌరస్తా దగ్గర రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అమీర్‌పేట మైత్రీవనంలో ఉన్న స్వర్ణ జయంతి కాంప్లెక్స్ లోని హెచ్‌ఎండీఏ ఆఫీస్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం రీజనల్ రింగ్ రోడ్డుకు తమ భూములు ఇవ్వబోమంటూ బాధితులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. తక్కువ ధరలకు తమ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. చౌటుప్పల వద్ద పాట అలైన్‌మెంట్ అమార్చారని, దానినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తమ భూముల జోలికి రావద్దంటూ నినాదాలు చేస్తూ హెచ్‌ఎండీఏ ఆఫీస్ వద్ద బారీగా గుమిగూడి ఆందోళన చేపట్టిన రీజినల్ రింగ్‌రోడ్డు బాధితులు,ఇటీవలే రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌కు సంబంధించిన ప్రైమరి నోటిఫికేషన్ రిలీజ్ చేసిన హెచ్‌ఎండీఏ అలైన్ మెంట్ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 15 లోపు తెలపాలని కోరిన అధికారులు దీంతో హెచ్‌ఎండీఏ అఫీస్ వద్దకు చేరుకొని రైతులు మా భూములు ఇవ్వ బోమంటూ అందోళనకు దిగారు. ఇటీవల రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్ మెంట్ కోసం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ అలైన్ మెంట్ 8 జిల్లాలు, 33 మండలాలు, 163 రెవెన్యూ, పంచా యతీలకు విస్తరించగా, డిజిటల్ మ్యాప్‌లు, సర్వే నెంబర్లను హెచ్ ఎండీఏ అఫీషియల్ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ప్రజలు,సంస్థలు 15 సెప్టెంబర్‌లోపు ఏమైనా అభ్యంత రాలు, సూచనలు ఉంటే హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరారు. దీని తర్వాత హెచ్‌ఎండీఏ చివరి నోటిఫికేషన్‌ను విడుదల చేస్తుంది. రైతులు ప్రాణం పోయినా రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇవ్వబోమంతూ ప్లా కార్డులో మైత్రీ వనంలోని హెచ్‌ఎండీఏ అఫీస్ వద్ద రైతుల ధర్నా నిర్వహించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు పచ్చని పంటపొలాలను లాక్కుంటున్నారని, పంట పోలాల నుంచి కాకుండా ఇంతకు ముందు సర్వే జరిపిన విధంగానే భూములను రింగ్ రోడ్డుకు కెటాయించాలని, దక్షిణ తెలంగాణలోని 7 జిల్లాలోని గ్రామాలరైతుల బారీగా ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఎస్.అర్.నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు నచ్చజెప్పి రోడ్డుపై నుండి పంపించే ప్రయత్నం చేశారు. అనిల్‌కుమారుకు పోక్సో చట్టం కింద మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన విధించిన కోర్టు సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: సనత్ నగర్ శ్రీనివాస్‌లు తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోరబండా వివేకానందనగర్ కాలనీలో నివాసం ఉండే లింగంపల్లి అనీల్ కుమార్ తండ్రి ఎల్.నర్సింహ్మా (42)కు కూకట్‌పల్లి కోర్టులో పోక్సోచట్టం కింద 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10వేల రూపాయలు జరిమానా విధించినట్లు సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

09-09pg 12 ONG_09-09pg10.qxd 9/8/2025 10:32 PM Page 1



# యూఎస్ ఓపెన్ విజేత అల్కరాజ్

## ఫైనల్లో సినర్ సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** స్పానిష్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ 2025 యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ సాధించాడు. ఫైనల్లో ఇటలీకి చెందిన జానిక్ సినర్‌ను 6-2, 3-6, 6-1, 6-4 తేడాతో ఓడించి, రెండో యూఎస్ ఓపెన్‌ను (2022, 2025), ఓవరాల్‌గా ఆరో గ్రాండ్‌స్లామ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ గెలుపుతో అల్కరాజ్ నంబర్ వన్ స్థానానికి కూడా తిరిగి దక్కించుకున్నాడు. ఆర్థర్ ఆష్ స్టేడియంలో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో అల్కరాజ్ తన అద్భుతమైన ఫుట్‌వర్క్, శక్తివంతమైన ఫోర్ హ్యాండ్స్‌తో సినర్‌ను కట్టడి చేశాడు. ఆట ప్రారంభం నుండి దూకుడు ప్రదర్శించిన అల్కరాజ్ తొలి సెట్ గెలిచి, రెండో సెట్ కోల్పోయినప్పటికీ తిరిగి పుంజుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ కీలక పాయింట్లలో ఒత్తిడిని ఎదుర్కొని, క్లచ్ షాట్లతో మ్యాచ్‌ను తనవైపు తిప్పుకున్నాడు. సినర్ విషయానికి వస్తే తొలి సెట్ కోల్పోయినప్పటికీ రెండో సెట్‌లో అద్భుతంగా పుంజుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సినర్ బేస్ లైన్ కంట్రోల్ బాగా ఉండి ర్యాలీల్లో స్థిరత్వాన్ని ప్రదర్శించాడు. అయితే సర్వీస్‌లో లోపాలు అతన్ని ఓటమిపాల్జేశాయి. సినర్ ఫస్ట్ సర్వ్ విజయ శాతం కేవలం 48గా ఉంది. అలాగే సినర్ అల్కరాజ్‌కు బ్రేక్ అవకాశాలు చాలా ఇచ్చాడు. మూడో సెట్ కోల్పోవడం సినర్ ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో సినర్ అల్కరాజ్‌తో పోటీలో వెనుకబడ్డాడు.

ఆట

### మహిళల హాకీ ఆసియా కప్..

# సూపర్ 4కు భారత్

## సింగపూర్ ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025లో సింగపూర్‌ను ఓడించి భారత్ సూపర్ 4 కు అర్హత సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సింగపూర్‌పై 12-0 తేడాతో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత భారత మహిళల హాకీ జట్టు ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలి రెండు నిమిషాల్లోనే భారత్ ముంతాజ్ దూసుకెళ్లి రివర్స్ స్టిక్ షాట్‌తో స్కోరింగ్‌ను ప్రారంభించింది. సింగపూర్‌ను 8వ నిమిషంలో భారత్ యొక్క మొదటి పెనాల్టీ కార్నర్‌ను తప్పించుకోగలిగినప్పటికీ, నేహా (11) రీబౌండ్‌లోకి దూసుకెళ్లి, వ్యూహాత్మక టచ్‌తో దాన్ని గోల్ చేయడం ద్వారా స్కోరు 2-0 చేసింది. 2 నిమిషాల తర్వాత, లాల్రెమ్సియామి మరో గోల్ చేసి ఆధిక్యాన్ని 3-0కి పెంచింది. మొదటి క్వార్టర్ ముగిసేలోపు, నవనీత్ 14వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి స్కోరును 4-0కి చేరేటట్లు చేసింది. 2వ క్వార్టర్‌లో సింగపూర్ ప్రతిఘటించినా నవనీత్ (20) స్కోరును 5-0కి తీసుకొచ్చింది. మూడవది నవనీత్ గోల్ కీపర్‌ను దాటి తన హ్యాట్రిక్‌ను పూర్తి చేసి (28) ఆధిక్యాన్ని 6-0కు పెంచింది. ఆ తర్వాత ఉదిత పెనాల్టీ కార్నర్ నుండి మరో గోల్ చేసింది, ఇది హాఫ్ టైం ముగిసే సమయానికి భారత్‌కు 7-0 ఆధిక్యాన్ని అందించింది. ఇక (32) లాల్రెమ్సియామి ముంతాజ్‌కు గోల్ అందించి 8-0 స్కోరు అందించింది. భారత్ తరపున వరుసగా 2 పెనాల్టీ కార్నర్లు లభించగా, (38) నేహా మళ్లీ గోల్ చేసింది. క్వార్టర్ చివరిలో, నేహా చేసిన స్ట్రైక్‌ను అడ్డుకున్నా షర్మిల రీబౌండ్‌పై దూసుకెళ్లి ఆధిక్యాన్ని 11-0కి పెంచింది. చివరి క్వార్టర్‌లో భారత్ ఒత్తిడిని కొనసాగించి (53) రుతుజా పిసల్ గోల్‌తో స్కోర్‌షీట్‌లో తన పేరును లిఖించింది.



# నేటి నుండి ఆసియా కప్

## అఫ్ఘానిస్థాన్, హాంగ్‌కాంగ్ మధ్య తొలి మ్యాచ్

## హాట్‌ఫేవరేట్‌గా టీమిండియా

**న్యూఢిల్లీ:** ఆతృతగా ఎదురు చూస్తున్న ధనాధన్ బ్యాటింగ్, సిక్సర్లు, బౌండరీల మోతతో దద్దరిల్లనున్న ఆసియా కప్ 2025 టోర్నీ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానుంది. యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య అబుదాబి వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు యూఏఈకి చేరుకున్నాయి. ఆసియాలో భారత్ తర్వాత తామే అత్యంత పటిష్టమైన జట్టుగా నిరూపించుకునేందుకు ఈ టోర్నీని ఉపయోగించుకోవాలని అఫ్గాన్ భావిస్తోంది. హాంగ్ కాంగ్‌తో పోరులో అఫ్గాన్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ సునాయస విజయాన్నందుకుంటుంది. మరోవైపు హాంగ్ కాంగ్ మూడో సారి ఆసియా కప్ బరిలోకి దిగుతోంది. కానీ అఫ్గాన్‌కు పోటీనిచ్చే సామర్థ్యం అయితే హాంగ్ కాంగ్‌కు లేదు. ఇక ఈ ఆసియా కప్ కోసం ఇప్పటికే యూఏఈ చేరుకున్న సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ నేతృత్వంలోని భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. ఈ టోర్నీలో టీమిండియానే హాట్‌ఫేవరేట్‌గా కనిపిస్తున్నా పొట్టి ఫార్మాట్‌లో ఎవర్నీ తక్కువ అంచనా వేయలేం. దాయాదీ పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌ల నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురవ్వనుంది. గతేడాదిగా టీ20 ఫార్మాట్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అంతేకాకుండా ఈ ఫార్మాట్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. యూఏఈలో పిచ్‌లు కఠినంగా ఉన్నా బ్యాటింగ్‌కు ప్రతికూలమైనా, భారీ స్కోర్లు నమోదు చేసే సత్తా టీమిండియాకు ఉంది. శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో బ్యాటింగ్ లైన్ మరింత బలోపేతమైంది. ఐపీఎల్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. దుబాయ్ వంటి స్లో వికెట్‌లపై కూడా గిల్ రాణించగలడు. బౌలింగ్ విభాగం కూడా పటిష్ఠంగా ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో పేస్ విభాగం మరింత బలోపేతమైంది. అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా ఉండనున్నాడు. వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌తో స్పిన్ విభాగం కూడా పటిష్ఠంగా ఉంది. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ రూపంలో పార్ట్ టైమ్ బౌలర్లు కూడా జట్టుకు అందుబాటులో ఉన్నారు.

### ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్


# వ్యక్తిగత విభాగాల్లో రిషబ్, అమన్, ప్రధమేష్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ముగ్గురు భారతీయ పురుషుల కాంపౌండ్ ఆర్చర్లు క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమిపాలయ్యారు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో సోమవారం జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల కాంపౌండ్ ఆర్చర్లు రిషబ్ యాదవ్, అమన్ సైని, ప్రథమేష్ ఫుగే ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నా కానీ తదుపరి మరింత ముందుకు సాగలేకపోయారు, వ్యక్తిగత విభాగంలో వారి పతక ఆశలకు ముగింపు పలికారు. అయితే ఆదివారం పురుషుల కాంపౌండ్ టీమ్‌గా ఈ ముగ్గురూ కలిసి భారత్‌కు తొలి స్వర్ణం సాధించారు. క్వార్టర్ ఫైనల్స్‌లో, రిషబ్ యాదవ్ ప్రపంచ నంబర్ 3, టాప్ సీడ్ ఫ్రెంచ్ ఆర్చర్ నికోలస్ గిరార్డ్‌తో హోరాహోరీగా తలపడ్డాడు. ప్రారంభ చివరల్లో 10 పరుగులు వరకూ చేసినా గిరార్డ్ చివరలో రిషబ్‌ను 146 -145 తేడాతో ఓడించాడు. దీంతో వ్యక్తిగత పతకం కోసం చేసిన అతని ప్రయత్నం ముగిసింది. అలాగే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ప్రథమేష్ ఫుగే, డెన్మార్క్‌కు చెందిన ప్రపంచ నంబర్ 2 మథియాస్ ఫుల్లెర్టన్‌తో తలపడ్డాడు. ఇద్దరు ఆర్చర్లు 148 పాయింట్లతో ముగించి మ్యాచ్‌ను షూట్‌ఆఫ్‌లోకి నెట్టారు. ఫుల్లెర్టన్ చేసిన 10లో 9 పాయింట్లను తృటిలో అధిగమించి ప్రథమేష్ చారిత్రాత్మక పరుగుకు ముగింపు పలికింది. ఇక అమన్ సైనీ తన క్వార్టర్ ఫైనల్‌లో యుఎస్‌ఎకి చెందిన కర్టిస్ బ్రాడ్‌నాక్స్ నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. చివరల్లో అమన్ నిలకడను కొనసాగించలేకపోవడంతో బ్రాడ్‌నాక్స్ 147-144 తేడాతో విజయం సాధించాడు.

# ఎటిపి ర్యాంకింగ్స్‌లో టాప్ 25లో భాంబ్రీకి చోటు

## దిగజారిన మాజీ వరల్డ్‌ఛాంపియన్ బోపన్న





**న్యూఢిల్లీ:** పురుషుల డబుల్స్ ఎటిపి ర్యాంకింగ్స్‌లో యుకీ భాంబ్రీ తొలిసారి టాప్ 25లో చోటు దక్కించుకున్నాడు. అదే సమయంలో మాజీ ప్రపంచ ఛాంపియన్ రోహన్ బోపన్న 9 స్థానాలకు దిగజారిపోయాడు. ఎటిపి సోమవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత ఏస్ టెన్నిస్ ఆటగాడు భాంబ్రీ పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అత్యధికంగా 22వ స్థానానికి చేరుకున్నాడు. 33 ఏళ్ల అతను 10 స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లో తొలిసారిగా ప్రపంచ టాప్ 25లోకి ప్రవేశించాడు. ఇదే సమయంలో మాజీ ప్రపంచ నంబర్ 1 రోహన్ బోపన్న 9 స్థానాలు దిగజారి ప్రపంచ ర్యాంక్‌లో 63వ స్థానానికి పడిపోయాడు. అలాగే బొల్లిపల్లి రిత్విక్ రెండు స్థానాలు మెరుగుపడి 71వ స్థానానికి చేరుకున్నాడు. టాప్ 100లో చోటు దక్కించుకున్న ఇతర భారత డబుల్స్ ఆటగాళ్ళు ఎన్ శ్రీరామ్ బాలాజీ (75), విజయ్ సుందర్ ప్రశాంత్ (84), మరియు అనిరుధ్ చంద్రశేఖర్ (98) ఉన్నారు. గత వారం, భాంబ్రీ, న్యూజిలాండ్‌కు చెందిన తన డబుల్స్ భాగస్వామి మైఖేల్ వీనస్‌తో కలిసి యుఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అయితే, ఈ జంట బ్రిటన్‌కు చెందిన నీల్ స్కుప్స్కి-జో సాలిస్‌బరీ చేతిలో 7-6 (2) 6-7(5) 4-6 తేడాతో ఓడిపోయింది. యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్ ముగింపు గ్రాండ్‌స్లామ్‌లో భాంబ్రీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు.




# స్వల్పలాభాలకే సెన్సెక్స్, నిఫ్టీలు ముగింపు!

**ముంబయి, సెప్టెంబరు 8:** సెన్సెక్స్, నిఫ్టీలు సోమవారం స్వల్ప లాభాలకే పరిమితం అయ్యాయి. మార్కెట్లు ఉదయం నుంచి ముగింపు వరకు హెచ్చుతగ్గులను ఎదుర్కొన్నాయి. చివరలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గ చూపడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయి చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ముందురోజు సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,904.40 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,733.07 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ గరిష్ఠంగా 81,171.38 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 76.54 పాయింట్ల లాభంతో 80,787.30 వద్ద ముగిసింది. నిఫ్టీ 32.15 పాయింట్లు పెరిగి 24,773.15 వద్ద స్థిరపడింది. ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంకులు రాణించడంతో నిఫ్టీ 24,885.50 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. అయితే, చివరి గంటలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో.. స్వల్ప లాభాలతో బయటపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5శాతం పెరిగాయి. నిఫ్టీలో ప్రధానంగా టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐషర్ మోటార్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఆటో నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ 3.3శాతం, రియాలిటీ ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 0.5 శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. కార్లు, ఎస్‌యూవీల ధరల తగ్గింపుతో టాటా మోటార్స్ షేర్లు 3.6శాతం పెరిగాయి, ఐసీఈ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోలో ధరల తగ్గింపుతో మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. జుహై పివిన్ న్యూ ఎనర్జీతో వ్యూహాత్మక భాగస్వామ్యం తర్వాత సర్వోటెక్ షేర్లు 5.8శాతం పెరగ్గా.. భూటాన్‌లో 570 మెగా వాట్స్ జలవిద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడంతో అదానీ పవర్ షేర్ ధర 4.2శాతం పెరిగింది.

# చోక్సీని భద్రతగా చూసుకుంటాం..

## బెల్జియంకు భారత్ భరోసా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని భారత్‌కు రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. విచారణ నిమిత్తం ఆయనను అప్పగించాలని కోరుతూ దాఖలు చేసిన అభ్యర్థనలో కీలకమైన హామీలను పొందుపరిచింది. భారత్‌లోని జైలులో చోక్సీకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని బెల్జియంకు భరోసా ఇచ్చింది. రూ. 12,000 కోట్ల పీఎన్‌బీ మోసం కేసులో విచారణ ఎదుర్కొనేందుకు చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రక్రియలో భాగంగా, ఆయనకు జైలులో కల్పించబోయే సౌకర్యాలపై భారత ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇచ్చింది. చోక్సీకి సరిపడా నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, 24 గంటల పాటు నిరంతర వైద్య సంరక్షణ అందుబాటులో ఉంటుందని తన అభ్యర్థనలో పేర్కొంది. అంతేకాకుండా, ఆయన ఉండే గది, పరిసరాలు అత్యంత పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. విదేశాల్లో తలదాచుకుంటున్న ఆర్థిక నేరగాళ్లు, అక్కడి కోర్టులలో తమను అప్పగించవద్దని కోరేటప్పుడు తరచుగా భారత జైళ్లలోని దుర్భర పరిస్థితులను కారణంగా చూపుతుంటారు. ఈ వాదనలను తిప్పికొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఈ హామీలను తన అప్పగింతల అభ్యర్థనలో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ హామీల ద్వారా చోక్సీని వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించి, చట్ట ప్రకారం విచారణ పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# గణేశ్ నవరాత్రులు బిజినెస్ రూ.45వేల కోట్లు!

## కెయిట్ అంచనాలను మించిన వ్యాపారం



**ముంబయి, సెప్టెంబరు 8:** దేశవ్యాప్తంగా నిర్వహించిన గణేశ నవరాత్రులు భక్తి, సంస్కృతి పెంపొందించడం మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపు తెచ్చిందని చెప్పవచ్చు. గణేష్ చతుర్థికి ఈ ఏడాది దేశవ్యాప్తంగా దాదాపు రూ. 45,000 కోట్ల వ్యాపారాన్ని తెచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేసింది. గత ఏడాది రూ.25,000 కోట్ల వ్యాపారం జరిగినట్లు తెలిపింది. ఈసారి పూర్తిగా స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక వ్యాపార రంగాలకు మేలు జరిగిందని చెప్పింది. విగ్రహాలే రూ. కెయిట్‌జాతీయ అధ్యక్షుడు బీసీ భారతియా మాట్లాడుతూ ఒక్క గణపతి విగ్రహాల వ్యాపారమే రూ. 1000 కోట్లకు పైగా జరిగింది. పుష్పాలు, దండలు, కొబ్బరికాయలు వంటి అవసరమైన సామగ్రి కొనుగోళ్లు మరో రూ. 500 కోట్ల బిజినెస్ అయితే ఇక మోదకాలు, ఇతర స్వీట్ల డిమాండ్ ద్వారా రూ. 2,000 కోట్లను దాటేసింది. పండగ సమయంలో కేటరింగ్, స్నాక్స్ సర్వీసులు రూ. 3,000 కోట్ల వ్యాపారాన్ని సృష్టించాయి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షలగణేష్ పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్కమహారాష్ట్రలోనే 7లక్షలపందిళ్లు, కర్ణాటకలో 5 లక్షలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో ఒక్కో చోట 2 లక్షల చొప్పున పందిళ్లు వెలిశాయి. ఒక్కో పందిరికి కనీసం రూ.50,000 ఖర్చు చేసినా, అలంకరణలు, ఏర్పాట్లు, పూజల కోసం మొత్తం రూ. 10,000 కోట్లకు పైగా ఖర్చయిందని భారతియా వెల్లడించారు. గణేష్ చతుర్థి కేవలం పూజలు, పందిళ్లతోనే ఆగలేదు. స్థానిక టూరిజం, బస్సులు, క్యాబ్‌లు, రైళ్ల వ్యాపారాలకు రూ.2,000 కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. బట్టలు, ఆభరణాలు, హోమ్ డెకర్, గిఫ్ట్ ఐటెమ్‌ల రిటైల్ వ్యాపారం రూ. 3,000 కోట్లకు చేరింది. పెద్ద ఎత్తున ఈవెంట్‌లు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు రూ. 5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. గణేష్ చతుర్థి మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చిందని కెయిట్ సెక్రటరీ జనరల్ ఎమెరిటస్ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలిపారు. రక్షా బంధన్‌తో మొదలైన పండగల సీజన్ గణేష్ చతుర్థి, నవరాత్రులు, దసరా, కర్వా చౌత్, దీపావళి, ఛత్ పూజ ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్‌తో భారత ఆర్థిక వ్యవస్థ ఊపందుకోనుందని కెయిట్‌అంచనా వేసింది.




# కొత్తపరివర్తన జీఎస్టీ లబ్ధి అవాస్తవం

## జిఎస్టీపై వైరల్‌పోస్టుకు సిబిఐసి వివరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలు ఈనెల 22నుంచి అమలుకు రానున్న నేపథ్యంలోకేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ పేరుతో వైరల్ అవుతున్న పోస్టు ఆందోళన కలిగించింది. సిబిఐసి వరకూ వెళ్లిన ఈ పోస్టుపై సిబిఐసి ఛైర్మన్ పేరిట ఆ విభాగం క్లారిటీ ఇచ్చింది. ఈనెల 22వ తేదీ నుంచి అమలులోకి వస్తోన్న జీఎస్టీ కొత్త రూల్స్ కింద కొత్త ట్రాన్సిషన్ బెనిఫిట్స్ ఉంటాయన్న ప్రచారాన్ని ఖండించింది. అలాంటి బెనిఫిట్స్ ఏం లేవని తేల్చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్, కస్టమ్స్ విభాగం (సీబీఐసీ) ఛైర్మన్ అది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. అలాంటి ప్రచారాలు తప్పుడు, తప్పుదారి పట్టించేవి అని తెలిపింది. సీబీఐసీ ప్రకటన ప్రకారం జీఎస్టీ మార్పుల ద్వారా చాలా రకాల బెనిఫిట్స్ ఉంటాయంటూ సీబీఐసీ ఛైర్మన్ జారీ చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఓ పోస్టు మా దృష్టికి వచ్చింది. అన్‌యుటిలైజ్డ్ సెస్ క్రెడిట్, ఎగ్జెంప్టెడ్ సప్లాయిస్ ఐటీసీ, కొత్త ధరల సవరణ బెనిఫిట్స్ వంటివి అందులో క్లెయిమ్ చేశారు. అటువంటి వాదనలు వాస్తవంగా తప్పు, తప్పుదారి పట్టించేవని తెలియజేస్తున్నాం అని పేర్కొంది. దేశ ప్రజలు, ట్రేడ్ యూనియన్లు, ఇండస్ట్రీ కమ్యూనిటీల సభ్యులు, ఇతర భాగస్వామ్యులు ఇలాంటి వాటిని నమ్మవద్దని సూచించింది. ప్రభుత్వం అధికారికంగా జారీ చేసే నోటిఫికేషన్లు, సర్క్యులర్లు, ఎఫ్‌ఏక్యూలను మాత్రమే చూడాలని కోరింది. దాని ద్వారానే తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల గురించి తెలుసుకోవాలని స్పష్టం చేసింది. అయితే, సిన్‌న్ గూడ్స్, లగ్జరీ వస్తువులకు సంబంధించి 40 శాతం ట్యాక్స్ శ్లాబ్ తీసుకొస్తున్నారు. వాటి ధరలు అమాంతం పెరుగుతాయి. కానీ, చాలా వరకు నిత్యావసర వస్తువుల ధరలు దిగివస్తాయని చెప్పవచ్చు. 12, 28 శాతం శ్లాబులను పూర్తిగా తొలగించారు.

# బిఎస్‌ఇలో ట్రేడింగ్ గంట మోగించిన బాలకృష్ణ



**ముంబయి, సెప్టెంబరు 8:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ)లో ట్రేడింగ్ ప్రారంభానికి సూచికగా మోగించే గంటను ఆయన మోగించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా అందరితో పంచుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న మొట్టమొదటి దక్షిణ భారత నటుడిగా ఆయన ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో చిరస్మరణీయ, మరపురాని ఘట్టం. ఈ రోజు నేను మా బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధులతో ముంబై పర్యటనలో భాగంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారులు చూపిన ఆత్మీయత, ఇచ్చిన గౌరవం నా హృదయాన్ని తాకింది. ప్రత్యేక ఆహ్వానం ఇచ్చి, నాకు స్టాక్ ఎక్స్ఛేంజ్ బెల్ మోగించే అవకాశాన్ని ఇచ్చారు. దక్షిణ భారతీయ నటుడిగా, హీరోగా ఈ వేదికపై బెల్ మోగించిన మొదటి వ్యక్తిగా నిలవడం నాకు గర్వకారణం మాత్రమే కాదు ఇది నా తెలుగు ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాల ప్రతిఫలమని భావిస్తున్నాను. ఈ క్షణం నాకు మరపురానిది. ఇది వ్యక్తిగత ఘనత కాదని, మనందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని నమ్ముతున్నాను అంటూ బాలయ్య స్పందించారు.

# రూ.15వేల కోట్ల సమీకరణకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ




**ముంబయి, సెప్టెంబరు 8:** దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఎల్జీ అనుబంధ సంస్థఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.15వేల కోట్లు మార్కెట్‌నుంచి సమీకరించేందుకు వచ్చే అక్టోబరులో రానున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు చెపుతున్నాయి. అన్నీ అనుకున్నట్లు అయితే 2025 అతిపెద్ద ఐపిఒగా నిలుస్తుంది. టాటాక్యాపిటల్, అర్బన్ కంపెనీ, బోట్, జునిపెర్‌గ్రీన్ కంపెనీలుకూడాఐపిఒకు క్యూలో ఉన్నాయి. గత ఏడాదిడిసెంబరులో దరఖాస్తుచేసిన ఎల్జీకి ఈ ఏడాది మార్చిలో సెబీ ఆమోదం తెలిపింది. ఐపిఒలో భాగంగా 15శాతం లేదా 10.2 కోట్ల షేర్లను విక్రయించి రూ.15వేల కోట్లను మాతృసంస్థ సమీకరించనుది. వాస్తవానికి ఈ ఏడాది ఏప్రిల్ మేనెలల్లోనే ఐపిఒకు రావాలని ఎల్జీ సన్నాహాలుచేసినప్పటికీ మార్కెట్‌పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో వాయిదావేసింది. గత ఏడాది అక్టోబరులో దక్షిణకొరియా హుండైయి మోటార్ ఐపిఒతో రూ.25వేలకోట్లు సమీకరించింది. ఈఏడాది 30కిపైగా ఐపిఒలు మార్కెట్‌నుంచి రూ.60వేలకోట్లు సమీకరించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అనుబంధ హెచ్‌డిపి ఫైనాన్షియల్ రూ.12,500 కోట్లుసమీకరించి అతిపెద్ద ఐపిఒగా ఉంది. మరికొన్ని నెలల్లోనే ట్యాటాక్యాపిటల్, గ్రో, మీషో, ఫోన్‌పే, బోట్, లెన్స్‌కార్ట్, ఫిజిక్స్ వంటి మరికొన్ని కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. టెక్నాలజీతో పనిచేసే ఆన్‌లైన్‌మార్కెట్‌ప్లేస్ అర్బన్ కంపెనీ ఐపిఒ ఈనెల 10న ప్రారంభం అయి 12తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూతో రూ.1900 కోట్లు సమీకరిస్తుంది. షేర్లు రూ.98 నుంచి రూ.103గానిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ 145షేర్లు కొనుగోలుచేయాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps